17-5Pg1exHMNWJQE.qxd:17-5Pg1exHMNWJQE.qxd 1/1/02 6:57 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam Vijayawada, Hyderabad, , Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
17-5-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 107 పేజీలు: 12 వెల: 6.50

నాలుగు విడతల్లో ఓటరు భాగస్వామ్యం 67%

చార్‌ధామ్ యాత్రికులకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి

5లో

## అంత హింసను ఎలా సహించారు?

**ముగ్గురు ఉన్నతాధికారులపై ఇసి తీవ్రస్థాయిలో మండిపాటు**

**ఎవరి పక్షం వహించారంటూ ప్రశ్న**

**లిఖిత పూర్వకంగా వివరణ ఇచ్చిన అధికారులు**

**సిఇసితో భేటీ అయిన సిఎస్, డిజిపి, ఇంటిలిజెన్స్ డిజిపి**



**విజయవాడ,మే16,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిలో హింసాత్మక ఘటనలపై కేంద్ర ఎన్నికల సంఘం తీవ్రఅసహనం వ్యక్తంచేసింది. ఎన్నికల, పోలింగ్ అనంతరం రాష్ట్రంలో ఉద్రృత స్థాయిలో శాంతి భద్రతలకు ఇంత తీవ్ర విఘాతం కలగడం సహించరాని అంశంగా ఇసి మండిపడింది.ఈ ఘటనలపై ఎన్నికల సంఘం డిజిపి,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులను నేరుగా ఢిల్లీలోని ఇసి కార్యాలయానికి గురువారం మధ్యాహ్నం తరువాత నేరుగా వివరణ ఇవ్వాలని ఆదేశించింది. వీటిని అనుసరించి ఈరోజు నాలుగుగంటల ప్రాంతంలో ఎపి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, డిజిపి హరీష్‌కుమార్ గుప్తాలను ప్రత్యక్ష వివరణఇచ్చేందుకు ఢిల్లీలోని ఇసి కేంద్రానికి చేరుకున్నారు.
వీరితో పాటు ఇంటిలిజెన్ చీఫ్ కుమార్ విశ్వజిత్ వెళ్ళారు. సిఎస్,డిజిపికి ఇచ్చిన ఎన్నికల సంఘం ఇచ్చిన సమన్లలో మాచర్ల, నరసరావుపేట, చంద్రగిరి, తాడిపత్రిలలో హింస చోటు చేసుకోవడంపై ఇసి సిఎస్, డిజిపిలపై తీవ్రస్థాయిలో మండిపడింది.ఘటనపై అధికార, >>2



# తవ్వకాలా! అక్రమాలా?

**● ఎపిలో 'ఇసుక వ్యవహారం'పై సుప్రీం ఆగ్రహం ● వెంటనే ప్రత్యేక కమిటీ ఏర్పాటుకు ఆదేశం ● అక్రమాలపై ఫిర్యాదుకు ట్రోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు ● ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలి.. ● రాష్ట్ర ప్రభుత్వానికి నివేదికలు అక్కర్లేదు ● నిబంధనలు ఉల్లంఘిస్తే క్రిమినల్ కేసులు పెట్టండి: సుప్రీం**

**విజయవాడ, మే 16, ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో పర్యావరణ అనుమతులు లేకుండా జరుపుతున్న ఇసుక తవ్వకాల నియంత్రణకు భారత అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులతో కమిటీలను ఏర్పాటుచేయాలని ఆదేశించింది. టోల్‌ఫ్రీ నెంబరు, ఈ మెయిల్ ఏర్పాటుచేసి విస్తృతంగా ప్రచారం చేయాలని పేర్కొంది. నిబంధనలను ఉల్లంఘిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవవాలని, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించింది, ఫిర్యాదుల స్వీకరణకు, పరిష్కారానికి పకడ్బందీ వ్యవస్థను ఏర్పాటుచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని స్పష్టం చేసింది. కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో తనిఖీలు జరపాలని, అక్రమ ఇసుక తవ్వకాలు కొనసాగుతున్నాయా లేదా అన్న విషయంలో నివేదికలు తయారుచేయాలని పేర్కొంది.
కేంద్ర అధికారులు సందర్శించే వివరాలను, సమాచారాన్ని రాష్ట్ర అధికారులకు చెప్పాల్సిన అవసరం లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఈ మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించింది. గురువారం అక్రమ ఇసుక తవ్వకాలపై సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. సుప్రీంకోర్టు చెప్పిన తరువాత కూడా ఇసుక తవ్వకాలకు యంత్రాలు వాడారని కేంద్ర పర్యావరణశాఖ తరపు న్యాయవాది సుప్రీంకోర్టుకు తెలిపారు. దాంతో దేశ సర్వోన్నత న్యాయస్థానం తీవ్రంగా స్పందించింది. కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘిస్తే చర్యలకు వెనుకాడవద్దని ఆదేశించింది. ఎన్జీటీ తీర్పులోని ప్రతి అంశాన్ని తప్పక పాటించాలి. కేంద్ర అధికారులు గుర్తించిన మైనింగ్ వివరాలను రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలన్నారు. ఆయా ప్రదేశాలను జిల్లా కలెక్టర్లు తనిఖీ చేయాలి. ఉల్లంఘనలపై కేసులు నమోదు చేసి క్రిమినల్ చర్యలు చేపట్టాలన్నారు.
జూన్ 9లోపు ఆదేశాల అమలుపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అఫిడవిట్ సమర్పించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇసుక అక్రమ తవ్వకాలపై వచ్చిన ఫిర్యాదులపై చర్య తీసుకుంటామని వివరించిన రాష్ట్ర ప్రభుత్వ అవిడవిట్‌ను సుప్రీంకోర్టు పరిగణనలోకి తీసుకోలేదు. రెండు మూడు రోజుల్లో తనిఖీలకు సంబంధించిన వ్యవస్థను ఏర్పాటుచేసి ప్రధాన ప్రతివాదిగా ఉన్న దండా నాగేంద్ర కుమార్‌కు సమాచారం ఇవ్వాలని ఆదేశించింది. తమ అదేశాలను ఎవరైనా ఉల్లంఘిస్తే కోర్టు ధిక్కార చర్యలను తీసుకుంటామని హెచ్చరించింది. కమిటీలోని అధికారులు సుప్రీంకోర్టు ఇచ్చి మార్గదర్శకాలను గుర్తెరిగి విధులు నిర్వహించాలని జస్టిస్ అభయ్, ఎస్. ఓఖా, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌ల ధర్మాసనం స్పష్టమైన ఆదేశాలు జారీచేసింది. కాగా ఆంధ్రప్రదేశ్‌లో ఇష్టారాజ్యంగా ఇసుక తవ్వకాలు సాగిస్తున్నట్లు కేంద్ర అటవీ, పర్యావరణశాఖ సుప్రీంకోర్టుకు మధ్యంతర నివేదిక సమర్పించింది. పదివేల కోట్ల రూపాయలకు పైగా ఇసుక అక్రమ తవ్వకాలు, రవాణా జరిగిందని >>2



## శ్రీశైలం వన్‌టౌన్ పోలీసు ఆత్మహత్య

**శ్రీశైలంప్రాజెక్టు,మే16,ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా శ్రీశైలం మండలం శ్రీశైలక్షేత్రంలో గల శ్రీశైలం ఒకటవ పట్టణ పోలిస్ స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్న బి.శివ శంకర్‌రెడ్డి(46) పోలిస్ స్టేషన్‌లోనే విశ్రాంతి తీసుకోనే గదిలో తుపాకీతో కాల్చుకోని అత్మహత్యకు పాల్పపడ్డాడు.బుధవారం రాత్రి సెంట్రిడ్యూటి చేస్తునే తెల్లవారు జామున గంటలు 5.15 నిమిషములకు అత్మహత్యకు పాల్పడ్డాడు. ఉదయం సహచర సిబ్బంది వచ్చి చూస్తే శివశంకర్‌రెడ్డి కనబడకపోయేసరికి సిబ్బంది వెతకగా విశ్రాంతి గది మూసిఉండడం గమనించి కిటికి గుండా చూడగా పడిపోయి ఉండడం గమనించి అధికారులుకు సమాచారం అందజేసారు. ఈక్రమం >>2



గురువారం విజయవాడలో ఎన్నికల వ్యూహాకమిటీ ప్రతినిధులతో సెల్ఫీ తీసుకుంటున్న సిఎం జగన్

# మళ్లీ అఖండ విజయం తథ్యం

**జూన్ 4న ఎన్నికల ఫలితాలు రుజువు చేస్తాయి**

**అవి దేశం విస్మయం చెందే ఫలితాలు**

**ఎన్నికల వ్యూహాకమిటీ ప్రతినిధులతో భేటీ అయిన సిఎం జగన్**

**వారితో సెల్ఫీ తీసుకున్న సిఎం**

**చంద్రబాబులో ఓటమి భయం పట్టుకొన్నదని వ్యాఖ్య**

**విజయవాడ,మే16,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి అసెంబ్లీ,పార్లమెంటు ఎన్నికల్లో అఖండ విజయం మరో సారి నమోదు చేస్తున్నామని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ధీమా వ్యక్తం చేసారు. సంతృప్త స్థాయిలో సంక్షేమ పథకాలు అమలు కావాలంటే జగన్‌కు తోడుగా మనం ఉందామనే ఆకాంక్షతోనే ప్రజలు,ముఖ్యంగా వృద్దులు,మహిళలు,యువకులు,అన్ని వర్గాలు వారు భారీ సంఖ్యలో తరలి వచ్చి తనకు ఓట్లు వేసారన్నారు.ఈ విషయంలో మరో ఆలోచనకు తావులేదన్నారు.ఎవ్వరెన్ని ఇబ్బందులు పెట్టిన దేవుడు,ప్రజలు తనను అత్యంత విశ్వాసంతో వెన్నంటి ఉన్నారన్నారు.జూన్4న ఫలితాలు చూసి దేశం విస్మయానికి గురవుతుందన్నారు. ప్రశాంత్ కిశోర్ కాదు,మరెవ్వరు ఉహించలేనన్ని సీట్లు తాము సాధించబోతున్నామన్నారు. విజయవాడలోని ఒక ఎన్నికల కార్యచరణ కమిటీ కార్యాలయానికి సిఎం జగన్ స్వయంగా వెళ్లారు.అక్కడ ఆయనకు ఆ కమిటీ ప్రతినిధులు భారీగా స్వాగతం పలికారు.అయిదేళ్ల తమ పరిపాలన కాలంలో కార్యచరణ కమిటీ ఎప్పటికప్పుడు ఉన్నదున్నట్లుగా ఇచ్చిన నివేదికలు,సంక్షేమ కార్యక్రమాలు మెరుగుగా అందించడానికి,తాను ప్రజల మధ్యకు వెళ్లడానికి ఎంతగానో సహకరించాయన్నారు.వారి సహకారం వలనే ప్రతి ప్రభుత్వ పథకం అర్హత ఉన్న ప్రజలకు అందిందన్నారు.
ఎపిలో మరో సారి మన ప్రభంజనం ఖాయం అన్నారు. మేం మళ్లీ అధికారంలోకి వస్తున్నారు. 2019లో 151 అసెంబ్లీ సీట్లు,22 ఎంపీ సీట్లు గెలిచామన్నారు.ఈ సారి అంతకంటే ఎక్కువ సీట్లే గెలుస్తామన్నారు.ఫలితాల తరువాత దేశం మొత్తం మన వైపు చూస్తుందన్నారు. ఏ వ్యూహకర్త తమ ఊహాకు అందని సీట్లు మనకు వస్తున్నాయి.వచ్చే అయిదేళ్లలో మనం ఇంత కన్నా ప్రజలకు మేలు చేస్తామన్నారు.ఇండియన్ పొలిటికల్ యాక్షన్ కమిటీగా మీరు అందించిన సేవలు మరి పోలేనన్నారు. ఎన్నికల్లో తనకు అభ్యర్దుల ఎంపికకు ముందు, తరువాత మీరు అందించిన సేవలు మరువలేనన్నారు. కార్యచరణ కమిటీ కీలక నేత రుషిని ఆయన అభినందించారు. కార్యచరణ కమిటీ ప్రతినిధులతో సిఎం జగన్ కలవిడిగా తిరిగారు. వారితో సిఎం జగన్ స్వయంగా తన కెమెరాలో సెల్ఫీలు దిగారు.వారితో ఆయన విజయానందాన్ని పంచుకున్నారు. తాను గెలుపుపట్ల అత్యంత విశ్వాసంతో ఉన్నట్లు వెల్లడించారు.మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి, బొత్స సత్యనారాయణ, సిఎం జగన్ వ్యక్తిగత కార్యక్రమాల నిర్వాహకుడు తలశిల రఘురామ్‌లు ఈ కార్యక్రమంలో >>2



సస్పెన్షన్‌కు గురైన ఎస్పీ అమిత్ బర్దర్

## 'అనంత', పల్నాడు ఎస్పీలు తాడిపత్రి డిఎస్పీ, సిఐ సస్పెన్షన్

**కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు**

**అల్లర్ల నియంత్రణలో విఫలం**

**విజయవాడ/తాడిపత్రి, మే 16, ప్రభాతవార్త:** అనంతపురం జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్, పల్నాడు ఎస్పీ,తాడిపత్రి డిఎస్పీ గంగయ్య, సిఐ మురళీ కృష్ణ లను సస్పెన్షన్ చేస్తూ గురువారం జాతీయ ఎన్నికల సంఘం ఆదేశాలు జారీచేసింది. ఎన్నికల అనంతరం తాడిపత్రిలో చోటు చేసుకున్న అల్లర్లను నియంత్రించడంలో విఫలమయ్యారనే కారణంగా వీరి ముగ్గురిని సస్పెండ్ చేసినట్లు తెలుస్తోంది. తాడిపత్రిలో చోటు చేసుకున్న హింసాత్మక ఘటనలను సీరియస్‌గా పరిగణించిన ఇసి విచారణ చేపట్టాలనిఆదేశించింది. పోలీసు >>2

## చెరువులో పడి ముగ్గురు బాలికలు మృతి

**వడమాలపేట, మే 16 ప్రభాతవార్త:** దేవునికి పూజలు చేసి దీపాలు నీటిలో వదిలేందుకు దిగిన ముగ్గురు పిల్లలు చెరువులో మునిగి చనిపోయారు. వీరు ముగ్గురు ఒకే తల్లి బిడ్డలు. ఈ విషాదకర సంఘటన తిరుపతి జిల్లా వడమాలపేట మండలం బొమ్మరాజపురం గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. గ్రామస్థుల కథనం మేరకు... బొమ్మరాజపురం గ్రామంలో నివాసం ఉంటున్న బాబు ఆర్‌ఎంపీ డాక్టర్‌గా స్థానికులకు సేవలందిస్తున్నారు. ఆయనకు భార్య విజయ, ముగ్గురు కుమార్తెలు. పెద్ద కుమార్తె యుశిక ఇంటర్ పూర్తి చేసింది. రెండో కుమార్తె చరిత 9వ తరగతి, మూడో కుమార్తె రుషిక 5వ తరగతి చదువుతున్నారు. బాబు బుధవారం రాత్రి తమిళనాడులోని తిరుణామలై >>2

# రాజకీయ కక్షతో దాడులు

## ప్రేక్షక పాత్రలో పోలీసులు: సజ్జల



**విజయవాడ,మే16,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల తర్వాత జరుగుతున్న గొడవలకు ఎన్నికల సంఘం వైఫల్యమే కారణమని వైఎస్సాఆర్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు.ఆయన గురువారం మీడియాతో మాట్లాడుతూ రాజకీయ ప్రయోజనాల కోసం చేసిన ఫిర్యాదులపై ఎన్నికల సంఘం సమగ్ర విచారణ చేయకుండా నిర్ణయాలు తీసుకుందన్నారు.ఎన్నికలకు ఒక్కటి,రెండు రోజుల ముందు సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీసు అధికారులను బదిలీ చేశారన్నారు. ఇసి నియమించిన పోలీసు అధికారులు.. గొడవలను అరికట్టలేకపోతే.. బాధ్యత వారిది కాదా?అని సజ్జల ప్రశ్నించారు ఏపీలో ఏకపక్షంగా దాడులు జరుగుతున్నాయన్నారు. ఈ గొడవలకు ఎలక్షన్ కమిషనే బాధ్యత వహించాలన్నారాయన. గొడవలను అరికట్టే ప్రయత్నంకూడా చేయడంలేదని ఆరోపించారు. పరిస్థితి ఇలానే కొనసాగితే బాధ్యత ఎవరిది అంటూ సజ్జల.ప్రశ్నించారు రాజకీయ కక్షతో తెలుగుదేశం హింసను రెచ్చగొడుతుందన్నారు.ఈ విషయంలో. ఇసి ఉదాసీనంగా వ్యవహరించింది. ఘర్షణకు జరుగుతున్నా పోలీసులు పట్టించుకోలేదు. ఎన్నికల సంఘం ముసుగులో ఏకపక్షంగా ఎన్నికలు నిర్వహణ జరిగింది. ఎన్నికల సంఘం అధికార, ప్రతిపక్షాలను సమానంగా చూడాలి..కానీ అలా జరగలేదన్నారు.
టిడిపి, బిజెపి ఫిర్యాదు ఇవ్వడం..ఇష్టానుసారంగా అధికారులను బదిలీ చెయ్యడం పథక ప్రకారం జరిగిందని విమర్శించారు పోలీసు అబ్జర్వర్ పేరుతోవచ్చిన దీపక్ మిశ్రా అధికారులను బెదిరించాడు. ఎలక్షన్ కమిషన్ డైరక్షన్స్ అంతా తెలుగు దేశం ఆఫీస్ నుండి జరిగాయి. వాటికి కావాల్సిన ఆధారాలు మా దగ్గర ఉన్నాయన్నారు. ఎస్సీ, ఎస్టీ మైనారిటీ రెడ్డి సామాజిక వర్గాల అధికారులను మార్చేశారు. షెడ్యూల్ విడుదల అయినప్పటి నుండి ఇసి ఏకపక్షంగానే వ్యవహరించింది. ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా ఇక్కడ ఇసి తీరు ఉందని మండిపడ్డారు. పథకాలకకు కాకుండా కాంట్రాక్టులకు డబ్బులు వేస్తున్నారని తప్పుడు ప్రచారం చేస్తున్నారని విరుచుకుపడ్డారు సజ్జల..ప్రభుత్వంలో రొటీన్ గా జరగాల్సినవి జరుగుతూనే ఉంటాయి. ఎన్నికలు అయిపోయాక కూడా చంద్రబాబు అపార్థాలు మానలేదు. మళ్లీ అధికారంలోకి రావడానికి ప్రజలు సిఎం జగన్‌కు ఆశీస్సులు ఇచ్చారు. 15 రోజుల్లో అల్లకల్లోలం సృష్టించాలని టిడిపి చూస్తుంది..అలాంటి వాటిని ఈసీ అడ్డుకోవాలి. కౌంటింగ్ అయ్యే వరకు నిష్పక్షపాతంగా ఉండాలి. తప్పు చేసిది దాడులు చేసేది వాళ్ళు..మళ్ళీ గవర్నర్‌కి ఫిర్యాదు అంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు సజ్జల రామకృష్ణారెడ్డి.


## హింసాత్మక ఘటనలపై గవర్నర్‌కు వైఎస్సార్సీ ఫిర్యాదు

**విజయవాడ,మే16,ప్రభాతవార్తప్రతినిధి:** పోలీసు ఎన్నికల అబ్జర్వర్ దీపక్ మిశ్రా సహకారంతో ఎపిలో తెలుగుదేశం పార్టీ అరాచకాలకు పాల్పడుతుందని వైకాంగ్రెస్ పార్టీ ఆరోపించింది.ఆ మేరకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను కలిసి ఆ పార్టీ నేతలు,మంత్రులు బృందంగా వెళ్లి గవర్నర్‌కు ఫిర్యాదును అందజేసారు. ఈ సందర్భంగా రాజ్‌భవన్ సమీపంలో మీడియాతో ఆంధ్రప్రదేశ్‌లో మరోసారి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఖాయమని మంత్రి జోగి రమేష్‌అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, అగ్రవర్ణాల పేదలు..ఒక్కతాటిపైకి వచ్చే వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఓటువేశారని తెలిపారు. అయితే ఓటమి భయంతోనే టిడిపి-బిజెపి-జనసేన కూటమినేతలు మైండ్‌గేమ్ ఆడుతున్నారని విమర్శించారు. మరోసారి అధికారంలోని రాబోతున్నాం..వైఎస్సార్సీ శ్రేణులు విజయోత్సవ సంబరాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కేంద్రంతో పొత్తు పెట్టుకుని చంద్రబాబు వ్యవస్థలను మేనేజ్ చేస్తున్నాడని దుయ్యబట్టారు. కూటమి గెలుస్తుందంటూ మావాళ్లను భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్న ఆయన జూన్ 4వ తేదీన వైఎస్సార్సీ శ్రేణులు సంబరాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.
ఇక, పవన్ కల్యాణ్, చంద్రబాబు, పురందేశ్వరి మాపై దాడులకు పురికొల్పుతున్నారని మండిపడ్డారు. ఈసారి టిడిపి అధినేత చంద్రబాబు, లోకేష్, పవన్ కల్యాణ్, బాలకృష్ణ కూడా ఓడిపోతున్నారని జోగి రమేష్ అన్నారు ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా కలిసిన వైఎస్సార్సీ నేతలు. పోలింగ్ తర్వాత జరుగుతున్న హింసాత్మక ఘటనలపై ఫిర్యాదు చేశారు. ఎపి సిఇఒను కలిసిన వైఎస్సార్సీ నేతల బృందంలో అంబటి రాంబాబు, జోగి రమేష్, మేరుగ నాగార్జున, పేర్ని నాని, అప్పిరెడ్డి తదితరులున్నారు.

## లైంగిక వేధిపుల కేసు: డిఎంహెచ్ఓ అరెస్టు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే16:** లైంగిక వేధింపుల ఆరోపణలపై నమోదైన కేసుల్లో కామారెడ్డి జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి (డిఎంహెచ్‌వో) డి.లక్ష్మణ్ సింగ్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు.జిల్లా వైద్యాధికారి తమతో అసభ్యంగాప్రవరిస్తున్నారని,లైంగికంగా వేధిస్తున్నారని కలెక్టర్,ఎస్పీతో పాటు వైద్యశాఖ ఉన్నతాధికారులకు ఇటీవల 20 మంది మహిళా వైద్యాధికారులు వేర్వేరుగా ఇచ్చిన ఫిర్యాదులు ఏశారు. ఈ ఫిర్యాదులపై స్పందించిన వైద్యశాఖ విచారణ కూడా ఆదేశించింది. ఈక్రమంలో రాష్ట్ర వైద్యాధికారి అమర్ సింగ్ నాయక్ బుధవారంనాడు కామారెడ్డి డిఎంహెచ్‌వో కార్యాలయానికి వచ్చి వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా తమను డిఎంహెచ్‌వో ఏ విధంగా ఇబ్బంది పెట్టారన్న విషయాన్ని మహిళా ఉద్యోగులు ఆయనకు వివరించారు.దీంతో లక్ష్మణ్‌సింగ్‌పై >>2

## ఎంఎల్‌సి జంగా కృష్ణమూర్తిపై అనర్హత వేటు



జంగా కృష్ణమూర్తి

**విజయవాడ,మే16, ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీకి చెందిన శాసన మండలి సభ్యుడు జంగా కృష్ణ మూర్తి అనర్హత వేటు వడింది.ఆయనపై అనర్హత వేటు వేసినట్లు మండలి ఛైర్మన్ మోషేన్‌రాజు ప్రకటించారు.ఎన్నికలకు ముందు జంగా కృష్ణమూర్తి తన పదవికి రాజీనామా చేయకుండానే తెలుగుదేశం పార్టీలో చేరారు.
అధికార పార్టీకి వ్యతిరేకంగా పనిచేసారు.దీనిపై వైకాంగ్రెస్ పార్టీ ఎంఎల్‌సీ,మండలిలో ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి కౌన్సిల్ చైర్మన్‌కు ఫిర్యాదు చేసారు. దీనిపై విధానపరమైన అంశాలను అనుసరించి మండలి చైర్మన్ మోషన్‌రాజు స్పందించారు. జంగా కృష్ణ మూర్తిపై అనర్హతను విధిస్తూ చర్యలు తీసుకున్నారు. ఈ అంశంపై జంగా కృష్ణమూర్తి తీవ్రంగా స్పందిస్తూ తనకు ఎటువంటి నోటీసు ఇవ్వకుండా తనను పదవిపై అనర్హత విధించడం సరికాదన్నారు. ఇది యావత్తు బిసి ప్రపంచంపై కక్ష సాధింపు చర్యగా భావించాలన్నారు.
అధికార వైకాంగ్రెస్‌పార్టీ బిసిలపై కపట ప్రేమను చూపించిందని ఆరోపించారు.ఈ అంశంపై తాను న్యాయపోరాటం చేస్తానన్నారు.
ఇక జన్మలో జగన్మోహనరెడ్డి సిఎం కాలేదన్నారు.ప్రజలు కూటమికి పట్టం కడుతున్నారన్నారు.

## ఎసిబికి చిక్కిన ముగ్గురు అధికారులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మే16:** తెలంగాణ రాష్ట్రంలో అవినీతి అధికారుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతోంది. ప్రజలకు సేవ చేయాల్సిన అధికారులే... వారి రక్తాన్ని జలగల్లా పీలుస్తున్నారు. ఏ శాఖలో చూసినా అవినీతి మరకలు కనిపిస్తూనే ఉన్నాయి. గురువారం ఒక్కరోజే రాష్ట్రంలో ముగ్గురు అవినీతి అధికారులు ఎసిబికి రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబట్టారు. వ్యవసాయ శాఖ,విద్యుత్ శాఖకు చెందిన ముగ్గురు అధికారులను ఎసిబి అధికారులు పట్టుకున్నారు. మెదక్ జిల్లా నర్సాపూర్ మండలానికి చెందిన వ్యవసాయ శాఖ అధికారి అనిల్‌కుమార్ లంచం తీసుకుంటూ ఎసిబికి చిక్కాడు. అగ్రో ఏజెన్సీ షాపు అనుమతి కోసం రూ.30వేలు వ్యవసాయ శాఖ అధికారి డిమాండ్ చేశాడు. బాధితుడు ఎసిబికి ఫిర్యాదు చేయడంతో రూ.30వేలు లంచం తీసుకుంటుండగా ఎసిబి అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అతనిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు.
నల్లగొండ జిల్లా చింతపల్లి మండలం మల్లారెడ్డి పల్లికి చెందిన సూర్యనారాయణ అనే రైతు పొలంలో బోరుకు విద్యుత్ కనెక్షన్ ఇచ్చేందుకు విద్యుత్ శాఖ ఉద్యోగి వేణు రూ.50వేలు డిమాండ్ చేశారు. తొలి విడతగా రూ.20వేలు లంచం తీసుకుంటూ ఓ లైన్‌మెన్ వేణు ఎసిబికి చిక్కాడు. విద్యుత్ స్తంభాల ఏర్పాట్లు,వైర్లు >>2



గురువారం షిర్డీలో సాయినాథుని దర్శనం చేసుకున్న చంద్రబాబు దంపతులు

# విజయం తథ్యం

>> పాల్గొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం, ముందు సిఎం జగన్ అందుబాటులో ఉన్న పార్టీనేతలతో మాట్లాడుతూ చంద్రబాబులో ఓటమి భయం పట్టుకుందన్నారు, ఉద్దేశపూర్వకం హింసాత్మక ఘటనలను ప్రోత్సహిస్తున్నాడన్నారు. ఎన్నికల ప్రచార సమయంలోను ఆయన హింసను ప్రేరేపించారన్నారు. అధికారం కోసం ఎంతగా చంద్రబాబు, పవన్ ఆరాట పడుతున్నారో ప్రజలు గ్రహించారన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలు వర్తించకుండా చంద్రబాబు చేయాలనుకున్నాడన్నారు. న్యాయస్థానం ఆయన ప్రయత్నాలను అడ్డుకుందన్నారు. ఇప్పుడు కూడా సంక్షేమ పథకాలకు అడ్డంకులు సృష్టించాలని ప్రయత్నిస్తున్నాడన్నారు. గత అయిదేళ్లలో రాష్ట్రంలో విద్యా, ఉపాధి అవకాశాలు పెంచామన్నారు. భారీ పారిశ్రామిక పెట్టుబడులు. జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తెచ్చామన్నారు. అందుబాటులోకి పోర్టులు, షిపింగ్ హార్బర్లు వస్తున్నాయన్నారు. ఇప్పటికే దగ్గర మూడు లక్షలకుపైగా ఉద్యోగాలు కల్పించామన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థలోనే రెండు లక్షల ఉద్యోగాలు, వైద్య రంగంలో 53వేల ఉద్యోగాలు. అధ్యాపకరంగంలో, గ్రూప్ సర్వీస్సులో ఉద్యోగాలు ఇచ్చామన్నారు. ఏ విషయంలోనైనా మనం ఇచ్చిన వాగ్దానం తప్పలేదన్నారు. ఎన్నికల ప్రణాళికలో లేకుండా ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చామన్నారు. మనం రూపొందించిన నవరత్నాలు ప్లస్ ఎన్నికల ప్రణాళికలను ప్రజలు దగ్గరకు తీసుకుని వెళ్లాలమన్నారు. ప్రజలు మన ఎన్నికల ప్రణాళికను నమ్మారు కాబట్టే ఓట్లు వేసారన్నారు. మనపట్ల విశ్వసనీయతే. వారిని మనం అండగా నిలుపుతుంది. నవరత్నాలు ప్లస్‌లో మనం అమలులో ఉన్న సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, వాటి లబ్ధి మొత్తాన్ని పెంచుతామన్నారు. వీటితో పాటుగా స్పష్టంగా తొమ్మిది హామీలను ఇచ్చారన్నారు. దేవుని దయతోనే తాను అయిదేళ్ల ప్రభుత్వాన్ని అవినీతి రహితంగా పారదర్శకంగా ప్రభుత్వాన్ని ముందుకు నడిపించాను. ప్రజల చల్లని దీవేనలు నాకున్నాయన్నారు.

## తెలంగాణలో ఖరీఫ్ 1.26 కోట్ల ఎకరాల్లో సాగు

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** రానున్న ఖరీఫ్ సీజనులో తెలంగాణ వ్యాప్తంగా కోటి 26 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగవుతాయని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ఇందుకు 16.50 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అవసరం ఉంటుందని లెక్క కట్టింది. కాగా రాష్ట్రంలో ఖరీఫ్ సీజనులో అన్నిపంటల్లోకెల్లా ప్రధానంగా 80 శాతానికిపైగా వరి, పత్తిదే అగ్రస్థానం కానుంది. రాష్ట్రం మొత్తం మీద 65 లక్షల ఎకరాల్లో వరి నాట్లు, మరో 60 లక్షల ఎకరాల్లో పత్తి, 6 లక్షల ఎకరాల్లో మొక్క జొన్నను సాగుచేస్తారని అంచనాలు వేసింది. అలాగే కంది పంను 5.65 లక్షల ఎకరాలు, పెసర్లు 56వేల ఎకరాల్లో సాగు చేయాలని వ్యవసాయశాఖ నిర్ణయిం చింది.



గురువారం కొల్హాపూర్ శ్రీ మహాలక్ష్మీ అమ్మవారిని దర్శించి ప్రత్యేక పూజలు జరిపిన చంద్రబాబు దంపతులు



మహారుద్ర సహిత రాజశ్యామల సహస్ర చండీయాగం పూర్తి సందర్భంగా సిఎం జగన్‌కు తీర్థ ప్రసాదాలు అందిస్తున్న వేదపండితులు

## జగన్ విజయంకోసం రాజశ్యామల యాగం

**విజయవాడ, మే16, ప్రభాతవార్తప్రతినిధి:** జగన్ ప్రజాహిత పాలన కొనసాగాలని, ఆయనకు ఎన్నికల్లో అఖండ విజయం లభించాలనే ఆకాంక్షతో తాడేపల్లిలో ముఖ్యమంత్రి మజిలీ కార్యాలయానికి సమీపంలో గత 41 రోజులుగా నిర్వహిస్తున్న శ్రీ మహారుద్ర సహిత రాజ శ్యామల సహస్ర చండీయాగం పరిసమాప్తమైంది. 45మంది వేదపండితులతో శ్రీ మహారుద్ర సహిత రాజశ్యామల సహస్ర చండీ యాగం నిర్వహించారు. యాగం పరిసమాప్తం సందర్భంగా సిఎం జగన్‌కు ఆయన నివాస గృహంలోనే వేద పండితులు తీర్థప్రసాదాలు అందజేసి, వేద ఆశీర్వచనం ఇచ్చారు. బ్రహ్మశ్రీ నల్లపెద్ది శివరామ ప్రసాద్‌శర్మ ఆధ్వర్యంలో డాక్టర్ ఆరిమండ వర ప్రసాద్‌రెడ్డి, విజయ శారదారెడ్డి దంపతులు, రక్ష పౌండేషన్ వ్యవస్థాపకుడు పడమట సురేశ్‌బాబు సహకారంతో సహస్ర చండీయాగం నిర్వహించారు. నల్లపెద్ది శివరామ ప్రసాదశర్మ, గౌరావఝల నాగేంద్ర శర్మలు, తదితరులు ఈ రోజు ముఖ్యమంత్రి నివాసంలో పూర్ణాహుతికి ఉపయోగించే ద్రవ్యాలకు సిఎం జగన్‌తో షోడశోపచార పూజలు చేయించారు.

ఈ సందర్భంగా వేదపండితులు సిఎం జగన్‌కు దివ్యాశీస్సులు అందించారు. సమస్త జన సంక్షేమం కోసం నిర్వహించిన ఈ యాగం ముఖ్యమంత్రి జగన్‌కు స్థిర విజయవకాశాలను కల్పిస్తుందని ఆశీస్సులు చెప్పారు. డాక్టర్ ఆరిమండ వర ప్రసాద్‌రెడ్డి, విజయ శారదారెడ్డి దంపతులు, రక్ష పౌండేషన్ వ్యవస్థాపకుడు పడమట సురేశ్‌బాబులోక కల్యాణం కోసం సీఎం జగన్ నిరంతరం ఎంతో శ్రమిస్తున్నారన్నారు. ఆయనకు మరింత మంచి ఈ యాగం ద్వారా జరుగుతుందన్నారు.

# వర్షంతో ఉప్పల్ మ్యాచ్ రద్దు..

## ప్లేఆఫ్స్‌లోకి చేరిన సన్‌రైజర్స్ హైదరాబాద్

**హైదరాబాద్;మే 16:** ఐపిఎల్ 17వ సీజన్‌లో రికార్డులు బ్రేక్‌చేసినసన్‌రైజర్స్ జట్టు ప్లే ఆఫ్స్‌లోకి అడుగుపెట్టింది. గుజరాత్ టైటాన్స్‌తో జరగాల్సిన మ్యాచ్‌వర్షం కారణంగా రద్దు కావడంతో ప్లే ఆఫ్స్ బెర్త్ ఖరారు చేసుకుంది. సొంతగడ్డపై గుజరాత్‌టైటాన్స్‌తో జరగాల్సిన మ్యాచ్ టాస్ పడకుండానే రద్దుకావడంతో కమిన్స్ సేనమూడోస్థానంలో ప్లే ఆఫ్స్ బెర్త్ ఖరారుచేసుకుంది. వాన ఎంతకూ తగ్గకపోవడంతో అంపైర్లు ఇరుజట్లకు ఒక్కో పాయింట్ కేటాయించారు. దాంతో15 పాయింట్లతో కమిన్స్ సేన టైటిల్‌పోరులో నిలిచింది. ఉప్పల్ స్టేడియంలో ఆరెంజ్ ఆర్మీ బ్యాటర్ల విధ్వంసం కళ్లారాచూడాలనుకున్న ఫ్యాన్స్‌కు నిరాశ మిగిలింది. గురువారం మధ్యాహ్నం 3.45 గంటలనుంచి ఎడతెరిపిలేకుండా కురిసిన వాన వేలాది మంది ఉత్సాహంపైనీళ్లుచల్లింది. కనీసం ఐదు ఓవర్లమ్యాచ్ అయినా చూద్దామని ఆశగా చూసిన ఫ్యాన్స్ అసహనం వ్యక్తంచేసారు. కానీ 10.11 గంటలకు మ్యాచ్ రద్దుచేస్తున్నట్లు అంపైర్లుప్రకటించారు. ఇరుజట్ల కెప్టెన్లు, కోచ్‌లను పిలిచి మ్యాచ్‌నిర్వహణ సాధ్యం కాదని తేల్చిచెప్పి ఒక్కోటీమ్‌కు ఒక్కోపాయింట్ ఇచ్చారు. దాంతో ఆరెంజ్ ఆర్మీ 15 పాయింట్లతోనేరుగా ప్లేఆఫ్స్‌కు దూసుకువెళ్లింది. ఒక్కబంతికాదుకదా కనీసం టాస్‌కూడా పడకుండానే మ్యాచ్‌రద్దు కావడంతో ఫ్యాన్స్ ఉసూరుమంటూ వెనుదిరిగారు. సాయంత్రం 6.45 గంటలకు వర్షం కాస్త తెరిపి ఇవ్వడంతో రాత్రి ఎనిమిది గంటలకు టాస్ వేద్దామనుకున్నారు. తీరా ఆ సమయానికి మళ్లీ వర్షం ముంచుకువచ్చింది. దాంతో సిబ్బంది పరుగులుపెడుతూ వచ్చి పిచ్‌ను ప్లాస్టిక్ కవర్లతో కప్పేసారు. 8.30 గంటలకు కూడా మ్యాచ్ ప్రారంభం కాకపోవడంతో ఓవర్లకోత మొదలయింది. 10.30 గంటలకు మ్యాచ్ మొదలైతే కనీసం ఐదు ఓవర్ల ఆట ఆడిస్తారని ఫ్యాన్స్ ఊహించారు. దాంతోమ్యాచ్ రిఫరీకానీ, నిర్వాహకులుకానీ ఎలాంటిప్రకటన చేయకపోవడంతో మ్యాచ్ రద్దుకే మొగ్గుచూపుతారనే వార్తలు వినిపించాయి. అనుకున్నట్లుగానే అంపైర్లుగ్రౌండ్ క్యూరేటర్, అధికారులతోమాట్లాడి మ్యాచ్‌ను రద్దుచేసారు. కమిన్స్ నేతృత్వంలోని హైదరాబాద్ జట్టు ఈసీజన్‌లో చెలరేగింది. ఓపెనర్లుట్రావిస్ హెడ్, అభిషేక్‌శర్మలు అదిరే బోణీలుచేసారు. మిడిలార్డర్‌లో హెన్రిచ్‌క్లాసెన్, మార్క్‌రమ్ తెలుగు కుర్రాడు నితీశ్‌కుమార్‌రెడ్డిలు దంచికొట్టారు. ఆల్‌రౌండర్ షెహబాజ్ అహ్మద్‌సైతం మెరుపు బ్యాటింగ్‌తో అలరించాడు. బౌలర్లు భువనేశ్వర్, నటరాజన్, ఉనద్కత్‌లు ప్రత్యర్థులకు చుక్కలుచూపించారు. గత మ్యాచ్‌లో లక్నో సూపర్‌జెయింట్స్‌ను ఓడించిన సన్ రైజర్స్ ప్లే ఆఫ్స్ ఆశల్ని సజీవంగాఉంచుకుంది. గుజరాత్‌పై విజయంతో 16పాయింట్లు సాధించా లనుకున్న హైదరాబాద్‌కు వర్షం అంతరాయం కలిగించింది.

## ఆత్మహత్య

>> లోనే హుటాహుటిన స్టేషన్‌కు చేరుకున్న స్థానిక సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ప్రసాదరావు, టుటౌన్ ఎస్.ఐ గంగయ్య యాదవ్‌తో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. తదుపరి ఉన్నతాధికారులకు సమాచారం తెలిపారు. ఈక్రమంలోనే ఆత్మకూరు డిఎస్పి ఎ.శ్రీనివాసరావు శ్రీశైలం ఒకటవ పట్టణ పోలిస్‌స్టేషన్‌కు చేరుకోని సంఘటనకు గల ప్రాధమిక విచారణ జరిపారు. అనంతరం డిఎస్పి ఎ.శ్రీనివాసరావు విలేకర్లతో మాట్లాడుతూ శివశంకర్‌రెడ్డి అనే కానిస్టేబుల్ ఉదయం 5గంటల నుండి 6 గంటల లోపల స్టేషన్ తుపాకీతో కాల్చుకోని అత్మహత్యకు పాల్పడ్డాని పేర్కొన్నారు. ఈ విషయం చాల దురదృష్టకరం అని అన్నారు. ఈ విషయంను హోంగార్డు, కానిస్టేబుల్ చూసి పై అధికారులకు తెలియజేసారని తెలిపారు. ఈ కానిస్టేబుల్ అ వివాహితుడుగా ఉన్నాడని తెలిపారు. స్టేషన్‌లోని సిసి కేమేరాలను కూడా పరిశీలించడం జరిగిందని అన్నారు. అతనే స్వయనా రివాల్వర్ తీసుకోని పోయేది రికార్డు అయిందని చెప్పారు. దీనిమీదా ప్రాధమిక సమాచారం తీసుకోని కేసు దర్యాప్తు చేస్తామన్నారు.

# తవ్వకాలా! అక్రమాలా?

>> ప్రతివాది దండా నాగేంద్రకుమార్ తరపు న్యాయవాది సిద్దార్థ లూథ్రా సుప్రీంకోర్టు దృష్టికి తీసుకువచ్చారు. అక్రమ ఇసుక తవ్వకాలకు సంబంధించిన ఫోటోలు, ఇతర ఆధారాలను ధర్మాసనానికి సమర్పించారు.

జీపీఎస్ మ్యాపింగ్ కెమెరా ద్వారా సేకరించిన ఆధారాలతో పాటు మీడియాలో వచ్చిన కథనాలను కూడా పొందుపరిచారు. ఇసుక అక్రమాలకు పాల్పడే వారితో రాష్ట్ర ప్రభుత్వం చేతులు కలిపి అడ్డగోలు తవ్వకాలకు అవకాశం కల్పించిందని న్యాయవాది సిద్దార్థ లూథ్రా సుప్రీంకోర్టుకు తెలిపారు. అనంతరం తదుపరి విచారణ జూలై 15కి వాయిదా వేసింది.

రాష్ట్రంలో ఇప్పటికే పర్యావరణ అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు జరపకూడదని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. తమ ఆదేశాల అమలుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వివరణ కోరింది.

## బాలికలు మృతి

>> గుడికి వెళ్లాడు. గురువారం మధ్యాహ్నం బాబు భార్య విజయ తన ముగ్గురు కుమార్తెలను తీసుకుని గూళూరు చెరువు కట్టపై ఉన్న శివాలయంలో రాహుకాలంలో పూజలు చేసి దీపాలు వెలిగించేందుకు ముగ్గురు పిల్లలను తీసుకుని వెళ్లింది. పూజలు చేసి దీపాలు వెలిగించి ముగ్గురు పిల్లల చేత దీపాలు వెలిగించి ఆ దీపాలను చెరువు నీటిలో వదలమని చెప్పింది. దీపాలు తీసుకుని చెరువులోకి దిగిన పిల్లలు మెట్లపై పాచి ఉండడంతో జారీ చెరువులో పడిపోయారు. అది గమనించిన తల్లి కేకలు వేస్తూ చెరువులోకి దిగింది. అరుపులు విన్న చుట్టు పక్కల వారు వచ్చి తల్లిని రక్షించి, పిల్లలను బయటికి లాగారు. వెంటనే వారిని పుత్తూరు ఆస్పత్రికి తరలించినా అప్పటికే వారు మృతి చెందారు.

## అధికారులు

>> లాగడం కోసం రైతును వేణు లంచం డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట ఎలక్ట్రికల్ ఎఇ శరత్‌కుమార్ రైతుకు ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేసేందుకు రూ.లక్ష లంచం డిమాండ్ చేశారు. సరిహద్దు చెక్‌పోస్టు వద్ద ఆ మొత్తాన్ని తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

## సస్పెన్షన్

>> అధికారుల నిర్లక్ష్యం, పర్యవేక్షణ లోపంతోనే ఈ దాడులు శృతి మించాయని ఇసి, సిఎస్, డిజిపిలతో పేర్కొన్నట్లు తెలుస్తోంది. ప్రత్యేక దర్యాప్తు బృందంతో తాడిపత్రిలో జరిగిన అల్లర్లపై పూర్తిస్థాయిలో విచారించి నివేదికను సమర్పించ వలసిందిగా సిఎస్, డిజిపిలను ఇసి ఆదేశించింది.

## డిఎంహెచ్ఓ అరెస్టు

>> దేవునిపల్లి పోలీస్ స్టేషన్‌లో ఏడు కేసులు నమోదు చేశారు. విచారణ అనంతరం ఆయన్ను అరెస్ట్ చేశారు. లక్ష్మణ్‌సింగ్‌పై పలు సెక్షన్ల కింద పోలీసులు మంగళవారం ఐదు కేసులు, బుధవారం మరో రెండు కేసులు నమోదు చేశారు.

# ఎలా సహించారు?

>> విపక్షాలు ఇసికి ఫిర్యాదు చేస్తున్నాయి. మాధ్యమాల్లో ఘటనలు ప్రసారమవుతున్నాయి. మీరు ఎందుకు ఈ ఘటనలను నియంత్రించడంలో విఫలమవుతున్నారని ప్రశ్నించింవది. రాష్ట్రంలో విచ్చలవిడిగా దాడులు, వాహనాలు తగులబెడుతున్నారు. ఈ ఘటనలను ఎందుకు అదుపు చేయలేకపోయారు. కొన్ని రాజకీయ పక్షాలు ఆరోపిస్తున్నట్లు పోలీసు ఏకపక్షంగా వ్యవహరిస్తుందా? ఎవ్వరిని ఎందుకు గృహ నిర్భంధం చేసారు. పరస్పర దాడులకు ఒకవైపు వారే ఎందుకు బాధ్యులవుతారని ప్రశ్నించినట్లు సమాచారం. హింసాత్మక ఘటనలు జరిగాక ఏం చర్యలు తీసుకున్నారో తమ ఎదుట హాజరై వివరించాలని స్పష్టం చేసింది. దీంతో సిఎస్, డిజిపి, ఇంటిలిజెన్స్ చీఫ్‌లు నిన్న అత్యవసరంగా సమావేశమయ్యారు. వివిధ స్థాయిలో అధికారుల నుంచి వివరణ తీసుకున్నారు. వీటిని నివేదిక రూపొందించారు. దీంతో పాటుగా తమ, తమ పరిధిలో వివరణలు లిఖిత పూర్వకంగా ఈసీ అందజేసారు. ఈ సందర్భంలో ఇసి సిఎస్, డిజిపి, ఇంటిలిజెన్స్ చీఫ్‌లపై తీవ్ర స్థాయిలో మండిపడిందంటున్నారు. వారిని మౌఖికంగా పలు అంశాలపై వివరణ అడిగిందంటున్నారు. ఎన్నికల్లో అభ్యర్థులుగా ఉన్నవారిపై దాడులు జరుగుతుంటే ఏం చేస్తున్నారు. శ్రీకాకుళం నుంచి కర్నూలు వరకు దాడులు జరుగుతుంటే నిఘా విభాగం ఏం చేసిందని ఎన్నికల సంఘం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిందంటున్నారు. సున్నిత పోలింగ్ కేంద్రాల దగ్గర ఏం జరుగుతుందో అవగాహన లేదా?, ఉండి పట్టించుకోలేదా? అని ప్రశ్నించింది. ఎన్నికల పోలింగ్ రోజు, మరుసటి రోజు రాష్ట్రంలో జరిగిన హింసాత్మక ఘటనలపై ఇసి అధికారులు ఆరా తీసారు. ముందస్తుగా ఉన్న ఇంటిలిజెన్స్ అధికారులు సమాచారాన్ని ఏ విధంగా క్రోడికరించుకున్నారని ఇసి ఆగ్రహం వ్యక్తం చేసింది. వీటన్నింటి సిఎస్, డిజిపి, ఇంటిలిజెన్స్ వివరణ ఇచ్చారంటున్నారు. ఆయా అంశాలపై వారు ఇచ్చిన వివరణ విషయంలో ఇసి తప్పుపట్టిందంటున్నారు.

పోలింగ్ అనంతరం తిరుపతి, చంద్రగిరి పల్నాడు జిల్లా మాచర్ల, కారంపూడి, అనంతపురం జిల్లా తాడిపత్రి తదితర ప్రాంతాల్లో హింసాత్మక చర్యలు చోటు చేసుకున్నాయి. ఆయా ఘటనలకు సంబంధించి మాచర్ల ఎంఎల్ఎ పిన్నెల్లి రామ కృష్ణారెడ్డిని గృహ నిర్భందంలో ఉంచారు. మంత్రి అంబటి రాంబాబు, తెనాలి ఎంఎల్ఏ అన్నాబత్తుల తదితరలను పోలీసులు గృహనిర్భందంలో ఉంచారు. చంద్రగిరి టిడిపి అభ్యర్థి పులివర్తి నానిపై హత్యాయత్నం జరిగినట్లు టిడిపి ఆరోపణలు చేసింది. రాష్ట్రంలో పలు చోట్ల టిడిపి, వైకాంగ్రెస్ పార్టీ వర్గాల నడుమ కవ్వింపులు, ప్రతి కవ్వింపులు జరుగుతున్నాయి, ఘర్షణలు ముదురుతున్నాయి. టిడిపి, వైకాంగ్రెస్ పార్టీలు ఈ ఘటనలపై ఒకరిపై ఒకరు ప్రత్యారోపణలు చేసుకుంటూ పోలీసులకు ఫిర్యాదులు చేసారు. ఈ క్రమంలో కేంద్ర ఎన్నికల సంఘానికి తెలుగుదేశం, వైకాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేసారు. దీంతో కేంద్ర ఎన్నికల సంఘం స్పందించి, ఎపి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డిజిపికి సమన్లు జారీ చేసింది. ఇసి ఆదేశాలను అనుసరించి ప్రత్యక్షంగా ఎపి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డిజిపికి వివరణను ఇచ్చారు.

## వారం - వర్జ్యం

తేది : 17-05-2024, శుక్రవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
నవమి ఉ.8.49, పుబ్బ రా.9.17
వర్జ్యం తె.5.25-7.13
దు.ఉ.8.19-9.11,
2) మ.12.28-1.30
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమై ప్రశాంతత పొందుతారు. నూతన విద్యలపై ఆసక్తి కలిగి ఉంటారు.

**వృషభం :** కుటుంబ బాధ్యతలు పెరుగుతాయి. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప మార్పులు వుంటాయి.

**మిథునం:** బంధువులతో ఏర్పడిన తగాదాలు తీరుతాయి. ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడతారు.

**కర్కాటకం :** దూరప్రాంతాల నుండి కీలక సమాచారం అందుకుంటారు. పుణ్య క్షేత్ర సందర్శనం చేసుకుంటారు.

**సింహం :** సోదరులు, మిత్రుల నుండి కీలక సమాచారం అందుకుంటారు. ఊహించని అవకాశాలు లభిస్తాయి.

**కన్య :** చేపట్టిన పనులలో ఆటంకాలు తొలగుతాయి. వివాదాలకు, కోప తాపాలకు దూరంగా వుండండి.

**తుల :** సోదరులతో ఏర్పడిన వివాదాలు తీరి ప్రశాంతత పొందుతారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం.

**వృశ్చికం:** ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. మిత్రుల ద్వారా శుభవార్తలు వింటారు.

**ధనుస్సు:** వృత్తి వ్యాపారాలలో ప్రోత్సాహం లభిస్తుంది. నూతన విద్యలపై ఆసక్తి చూపుతారు.

**మకరం :** వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. కీలక నిర్ణయాలలో స్వంత ఆలోచనలు శ్రేయస్కరం.

**కుంభం :** పాత మిత్రులను కలిసి సంతోషంగా గడుపుతారు. ఉద్యోగాలలో మంచి మార్పులు వుంటాయి.

**మీనం :** ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడతారు. సన్నిహితుల సహాయ సహకారాలు అందుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

### SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:16/05/24

DAY - SINGAM SERIES Dr No:239
1st Prize Rs.100000/- 244606
2nd Prize Rs.7000/- 06636
3rd Prize Rs.3500/-
07334 12660 21613 45214 46077
61974 71990 78128 79902 88887
4th Prize Rs.200/-
0915 1546 3085 4292 5057 5747 6531
6570 8680 9074
5th Prize Rs.100/-
0865 1884 2242 3340 4997 5594 6398
8053 9109 9847
6th Prize Rs.50/-
0006 1310 2730 4276 5606 7016 8899
0092 1433 2809 4348 5618 7161 8966
0135 1510 2843 4357 5722 7188 9131
0337 1610 2896 4393 5870 7380 9197
0416 1656 3064 4564 6032 7450 9331
0436 1754 3344 4565 6113 7557 9504
0456 1769 3356 4587 6148 7622 9571
0810 1805 3411 4648 6277 7625 9691
0894 1825 3642 4693 6348 7749 9932
1042 1936 3666 4702 6400 7752 9956
1084 1940 3727 4770 6572 7960
1096 2002 3753 4796 6604 8000
1247 2036 3894 4899 6690 8005
1260 2081 4118 5452 6786 8080
1303 2366 4183 5538 6982 8572

DAY - KUIL SERIES Dr No:239
1st Prize Rs.100000/- 995418
2nd Prize Rs.7000/- 51836
3rd Prize Rs.3500/-
04848 26303 41071 45551 51792
53754 54023 75476 78287 94087
4th Prize Rs.200/-
0067 0303 0425 0594 1600 3360 6542
6928 8049 9441
5th Prize Rs.100/-
1122 1816 1999 2029 4322 4530 4947
3231 6273 9276
6th Prize Rs.50/-
0365 1627 3403 4489 6144 7519 9093
0574 1810 3408 4523 6410 7580 9105
0585 1957 3459 4570 6529 7620 9216
0676 2128 3605 4642 6695 7720 9442
0799 2335 3631 4706 6883 7823 9458
0875 2381 3682 5013 6953 7869 9482
0906 2467 3904 5037 6976 8076 9554
0924 2478 3909 5183 6985 8084 9578
1004 2640 4009 5566 7142 8334 9616
1064 2858 4076 5617 7228 8595 9687
1088 2937 4167 5655 7244 8610
1187 2955 4219 5741 7331 8636
1262 3155 4373 5833 7332 8801
1360 3218 4401 5958 7417 8868
1406 3325 4459 5968 7488 8877

### ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:16/05/24

DAY - ROSA SERIES Dr No:239
1st Prize Rs.100000/- 663784
2nd Prize Rs.7000/- 06720
3rd Prize Rs.3500/-
17272 51088 52137 63245 75690
76470 83163 86468 97461 99339
4th Prize Rs.200/-
0566 1202 5588 5669 5770 6458 6855
8288 8872 9812
5th Prize Rs.100/-
2461 2555 2970 3194 3386 3969 4198
5468 7017 7399
6th Prize Rs.50/-
0203 1062 2616 4282 5857 7167 8721
0257 1118 2697 4695 5945 7232 8735
0305 1335 2806 4764 5950 7235 8907
0308 1370 2890 4802 6417 7242 8989
0381 1509 2896 4834 6437 7252 9012
0474 1854 3049 4857 6715 7307 9138
0496 1901 3159 5031 6719 7425 9332
0496 1928 3291 5128 6786 7613 9351
0509 1940 3292 5143 6870 7615 9529
0633 2038 3295 5226 6941 7769 9984
0649 2218 3310 5267 7036 8156
0718 2291 3322 5320 7087 8284
0789 2292 3409 5365 7118 8448
0920 2355 3840 5383 7134 8457
0991 2584 4029 5826 7157 8598

DAY - DEAR SERIES Dr No:239
1st Prize Rs.100000/- 426420
2nd Prize Rs.7000/- 84708
3rd Prize Rs.3500/-
03251 05107 11352 32632 33460
34639 61143 88542 89963 96318
4th Prize Rs.200/-
0427 1119 2339 3338 3901 7087 7291
8197 8769 9639
5th Prize Rs.100/-
1891 4835 5693 5842 5984 6881 8146
9358 9440 9650
6th Prize Rs.50/-
0023 1963 3294 5312 6605 7790 8985
0073 2166 3933 5374 6613 7893 9118
0294 2289 4003 5667 6637 7987 9127
0339 2334 4022 5770 6796 8032 9258
0473 2360 4057 5783 6940 8074 9448
0637 2392 4259 5816 6978 8085 9573
0674 2471 4286 5821 7086 8180 9609
0928 2736 4301 6126 7185 8222 9800
1021 2848 4900 6253 7264 8289 9833
1194 2882 4927 6273 7320 8350 9979
1465 2970 4993 6306 7444 8433
1573 3029 5029 6308 7593 8631
1755 3143 5172 6325 7715 8785
1772 3146 5234 6440 7721 8799
1879 3276 5254 6583 7778 8844

### THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:16/05/24

DAY - THANGAM SERIES Dr No:98
1st Prize Rs.100000/- 378209
2nd Prize Rs.7000/- 43607
3rd Prize Rs.3500/-
04449 08577 23284 28727 44400
53782 63365 71622 82181 99130
4th Prize Rs.200/-
0160 0329 4944 5030 5277 5425 6548
8063 9364 9802
5th Prize Rs.100/-
0071 0534 2434 3456 3839 4274 5254
8014 9765 9771
6th Prize Rs.50/-
0000 1140 2825 4478 6408 7422 8645
0031 1146 2906 4551 6456 7447 8662
0104 1318 2960 4678 6527 7611 8742
0119 1352 3343 4919 6593 7678 8794
0278 1595 3440 5020 6600 7728 8812
0279 1773 3511 5198 6627 7757 9164
0465 1984 3520 5249 6702 7775 9208
0498 2025 3719 5554 6774 7785 9441
0607 2144 3754 5564 6929 8007 9467
0619 2317 4177 5598 6932 8196 9551
0673 2412 4262 5603 6990 8234
0886 2428 4296 5696 7109 8248
0891 2438 4394 5787 7119 8306
0983 2545 4442 5884 7122 8624
1049 2706 4464 6397 7282 8627

DAY - VAIRAM SERIES Dr No:98
1st Prize Rs.50000/- 513695
2nd Prize Rs.7000/- 19316
3rd Prize Rs.3500/-
08441 12444 29147 40616 43381
57654 57714 62761 66244 82866
4th Prize Rs.200/-
1127 1741 3890 6353 6593 7543 8523
9242 9691 9865
5th Prize Rs.100/-
0074 0630 0671 2136 2684 5601 9372
9663 9753 9770
6th Prize Rs.50/-
0046 1581 2708 4800 6408 7558 8790
0135 1623 2813 4821 6505 7588 8970
0191 1722 2916 4917 6511 7597 9055
0225 1754 2950 5022 6521 7728 9118
0464 1775 3143 5148 6694 7771 9354
0822 1783 3262 5173 6722 7864 9580
0823 1908 3300 5223 6779 7872 9742
0860 1978 3361 5229 7081 7973 9757
0864 2089 3425 5286 7269 8009 9987
1054 2179 3881 5373 7291 8111 9991
1057 2182 4147 5577 7320 8122
1060 2330 4151 5649 7375 8266
1112 2339 4258 5733 7407 8663
1168 2655 4391 6192 7477 8714
1226 2673 4793 6296 7538 8739

### NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:16/05/24

DAY - NALLANERAM SERIES Dr No:239
1st Prize Rs.50000/- 273200
2nd Prize Rs.7000/- 21055
3rd Prize Rs.3500/-
05043 15359 32126 42045 48824
49121 59874 73873 81000 84532
4th Prize Rs.200/-
1150 1159 4233 4986 6567 7158 7725
8573 9104 9174
5th Prize Rs.100/-
2103 2368 2546 2799 3591 5201 6142
7714 8164 9945
6th Prize Rs.50/-
0045 1387 2562 4129 5588 7121 8834
0138 1421 2632 4262 5698 7245 8844
0194 1441 2753 4301 5939 7281 8860
0393 1608 2830 4322 5956 7491 8941
0455 1684 2888 4713 5960 7626 8950
0456 1743 3048 4733 6170 7817 8970
0474 1775 3131 4798 6325 7843 9539
0696 1905 3274 5092 6392 8115 9581
0741 1906 3318 5197 6395 8214 9584
0760 1920 3354 5297 6580 8366 9597
0874 2333 3451 5326 6583 8412
0930 2335 3707 5401 6609 8460
0995 2347 3949 5479 6814 8492
1133 2367 3999 5492 6892 8534
1339 2524 4083 5522 7111 8568

DAY - MANI SERIES Dr No:98
1st Prize Rs.50000/- 454638
2nd Prize Rs.7000/- 36157
3rd Prize Rs.3500/-
14753 23168 30453 30712 63918
64278 68227 71012 89892 98555
4th Prize Rs.200/-
1037 3603 3867 4622 4727 4891 5503
7336 8970 9713
5th Prize Rs.100/-
3585 5140 6163 6562 6570 6754 8445
8667 9488 9512
6th Prize Rs.50/-
0025 1649 3639 5165 6089 7296 9155
0028 1651 3696 5188 6097 7413 9185
0084 1717 3704 5263 6118 7452 9239
0372 1730 3822 5359 6205 7479 9308
0681 1804 3831 5445 6243 7491 9324
0699 1925 3839 5610 6326 7644 9326
0926 2434 4051 5670 6497 8001 9714
0934 2560 4156 5682 6605 8010 9782
0980 2587 4346 5691 6642 8166 9819
0981 2935 4650 5693 6663 8168 9937
1074 2952 4669 5817 6796 8179
1310 3331 4780 5864 6845 8239
1498 3356 4808 5994 6893 8541
1536 3388 5110 6006 6991 8798
1625 3575 5142 6008 7143 9098

### KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:16/05/24

DAY - KUMARAN SERIES Dr No:239
1st Prize Rs.50000/- 658671
2nd Prize Rs.7000/- 42205
3rd Prize Rs.3500/-
05883 09519 28430 38702 40169
42579 52052 73784 74300 96186
4th Prize Rs.200/-
0222 0480 0672 1706 3095 3636 4885
6872 7770 9281
5th Prize Rs.100/-
0210 0625 1179 1816 3500 4231 4620
5244 5532 8049
6th Prize Rs.50/-
0074 2041 3194 4681 6294 7688 9331
0304 2044 3373 4770 6309 7989 9414
0383 2243 3529 4786 6474 7991 9473
0473 2299 3588 4831 6477 8044 9505
0572 2362 3639 4918 6645 8050 9595
1171 2454 3655 5289 6867 8125 9614
1217 2593 3756 5457 6904 8131 9778
1232 2604 3805 5499 7040 8171 9852
1406 2664 3872 5592 7142 8272 9887
1471 2734 3926 5735 7267 8475 9971
1489 2744 4055 5823 7309 8489
1613 2756 4230 5897 7335 8663
1687 2934 4353 5913 7414 8804
1713 2940 4479 6117 7623 8996
1842 3041 4529 6197 7641 9120

DAY - VISHNU SERIES Dr No:239
1st Prize Rs.50000/- 382835
2nd Prize Rs.7000/- 67116
3rd Prize Rs.3500/-
09892 16555 18223 49673 77661
88622 92269 92360 93216 99321
4th Prize Rs.200/-
1186 2953 3044 4651 5144 6216 6684
6706 7304 8073
5th Prize Rs.100/-
0105 1770 2301 3152 3512 4260 5291
5837 8890 9086
6th Prize Rs.50/-
0101 1645 2950 5544 6749 7605 8936
0203 1818 3349 5600 6792 7630 8971
0258 1849 3632 5858 6859 7733 9140
0261 1917 3844 5881 6862 7938 9223
0293 2090 4277 5919 6904 8030 9274
0494 2095 4399 5955 6952 8036 9348
0535 2348 4426 5957 6967 8159 9397
0573 2365 4483 6107 6969 8206 9878
0768 2424 4559 6170 7044 8316 9886
1061 2498 4800 6224 7127 8506 9937
1261 2625 4983 6278 7188 8516
1413 2685 5046 6299 7226 8644
1486 2696 5066 6383 7319 8661
1544 2750 5455 6398 7427 8694
1574 2922 5504 6676 7592 8862

### SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:16/05/24

SWARNALAXMI SERIES Dr No:239
1st Prize Rs.50000/- 258220
2nd Prize Rs.7000/- 71779
3rd Prize Rs.3500/-
14249 14858 25607 25860 36911
47304 47751 69395 82743 93247
4th Prize Rs.200/-
1116 1799 2459 2723 3433 4807 7329
9005 9102 9856
5th Prize Rs.100/-
0168 1247 4829 5323 6156 7979 8978
9382 9462 9651
6th Prize Rs.50/-
0031 0949 2385 4366 5718 7436 9165
0127 0995 2394 4389 5735 7494 9277
0146 1221 2449 4427 5794 7546 9297
0244 1248 2601 4549 5832 7711 9354
0269 1264 2826 4588 5840 7766 9365
0310 1597 2939 4622 5971 7809 9526
0317 1672 3167 4727 5988 7964 9640
0379 1780 3302 4784 6092 8017 9695
0551 1794 3380 5139 6629 8314 9834
0561 1883 3420 5232 6712 8337 9944
0773 1907 3430 5244 7012 8401
0779 2186 3680 5325 7040 8505
0805 2287 3748 5358 7239 8619
0913 2309 3953 5453 7349 8646
0935 2323 4205 5527 7360 9104

DAY - LION SERIES Dr No:98
1st Prize Rs.50000/- 946967
2nd Prize Rs.7000/- 46671
3rd Prize Rs.3500/-
13318 24359 35170 35741 46106
57615 68602 79595 81704 92176
4th Prize Rs.200/-
2102 2133 2220 4343 6326 6755 9010
9052 9100 9732
5th Prize Rs.100/-
1393 3814 5100 6223 6459 6879 8161
8777 9538 9566
6th Prize Rs.50/-
0080 1751 3344 4685 5716 7787 9012
0189 1984 3436 4702 5797 7803 9225
0272 2224 3475 4723 6130 7882 9325
0329 2341 3553 4784 6243 8007 9350
0337 2421 3647 4797 6246 8063 9384
0398 2639 3705 4801 6317 8137 9387
0466 2680 3822 4851 6463 8238 9419
0574 2858 4038 4955 6520 8257 9648
0639 2865 4113 5046 6588 8327 9663
1351 2984 4148 5181 6666 8622 9905
1493 3082 4169 5315 6974 8668
1500 3103 4172 5364 7248 8687
1643 3203 4266 5401 7441 8827
1722 3287 4553 5587 7513 8844
1727 3306 4586 5679 7642 8927

17-5pg3exHNWMJQE.qxd:17-5pg3exHNWMJQE.qxd 1/1/02 5:56 AM Page 1





# యానాంలో కౌంటింగ్‌కు ఏర్పాట్లు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 16, ప్రభాతవార్త :** యానం నియోజకవర్గం యానం కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరి ఏకైక పార్లమెంటరీ నియోజకవర్గ స్థానానికి గత నెల 19న జరిగిన ఎన్నికకు సంబంధించి యానాం రీజియన్ ఓట్ల లెక్కింపు ప్రక్రియను ఈనెల 4న జరుగునుండటంతో సంబంధిత ఏర్పాట్లును చేస్తున్నారు. స్థానిక సర్వేపల్లి రాధాకృష్ణన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్ట్రాంగ్ రూమ్ వద్ద కౌంటింగ్‌కు సంబంధించి గ్రిల్స్, టేబుల్స్ ఏర్పాటు తదితర ఏర్పాట్లును గురువారం పరిపాలనాధికారి, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి మునిస్వామి పరిశీలించారు. ఇప్పటికే చుట్టూ గ్రిల్స్ ఏర్పాటు ప్రక్రియను పూర్తి చేశారు. అదేవిధంగా మొత్తం 10 టేబుల్స్‌ను ఏర్పాటు చేయనున్నారు. వీటిలో ఇవిఎంలు ఓట్లు లెక్కింపు, వివిప్యాట్లో స్లిప్ల లెక్కింపు తదితరమైనవి చేపట్టనున్నారు. 4వ తేదీ ఉదయం 8 గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభమవుతుందని మొత్తం 4 రౌండ్ల లో అభ్యర్థుల ఓట్లు వివరాలు బహిర్గతమవుతాయన్నారు. అదేవిధంగా వివిప్యాట్ల లో మొత్తం బూత ల్లో పోలైన ఓట్లులో 5శాతం స్లిప్పను లెక్కించనున్నారు.

## టిడిపి నేత కొనకళ్ల నారాయణకు అస్వస్థత.. ఆస్పత్రికి తరలింపు

**విజయవాడ,మే16,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణా జిల్లా తెదేపా అధ్యక్షుడు, మాజీ ఎంపీ కొనకళ్ల నారాయణ అస్వస్థతకు గురయ్యారు. గురువారం ఛాతీలో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు ఆయన్ను ఆస్పత్రికి తరలించారు. మచిలీపట్నంలోని ఫేమ్ ఆస్ప త్రిలో ప్రాథమిక చికిత్స అందించారు. అనం తరం మెరుగైన వైద్యం కోసం విజయవాడలోని రమేశ్ ఆస్పత్రికి తరలించారు.

ప్రస్తుతం కొనకళ్ల నారాయణ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు.

# విష్ణు ఎస్ఆర్‌కెఆర్ కళాశాలల్లో కౌంటింగ్
## స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మూడంచెల భద్రత



కలెక్టర్ సుమిత్ కుమార్

**పభాతవార్త: ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా:** పశ్చిమ గోదావరి జిల్లాలోని 7 నియోజకవర్గాలు ఎంపి నియోజకవర్గానికి సంబంధించి ఓట్ల లెక్కింపు ప్రక్రియకు చర్యలు చేపట్టారు. జూన్ 4 మంగళవారం జరిగే సాధారణ ఎన్నికల ఓట్ల లెక్కింపు నిర్వహణకు అధికారులు అన్నీ ఏర్పాట్లు చెయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఆదేశించారు. ఆచంట, పాలకొల్లు, నరసాపురం, తణుకు నియోజకవర్గాలకు సంబంధించి భీమవరం విష్ణు కళాశాలల్లోను, ఉండి, తాడేపల్లిగుడెం, భీమవరం నియోజక వర్గాలకు సంబంధించి ఎస్ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కళశాలలోను కౌంటింగ్ జరుగుతుందని ఇందుకోసం అవసరమైన ఏర్పాట్లు చేసామని తెలిపారు. స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద మూడంచెల భద్రతను ఏర్పాటు చేసామన్నారు. లెక్కింపు కళాశాలలో అవసరమైన భారికేడ్లు ఏర్పాటు చేస్తున్నమన్నారు.

# ఎద్దుల పోట్లాటలో యువకుడు మృతి
## - మరో యువకుడికి గాయాలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 16, ప్రభాతవార్త :** రెండు ఎద్దులు పోట్లాట కారణంగా ఒక యువకుడు మృతిచెందడంతో పాటు మరో యువకుడికి తీవ్ర గాయాలైనట్లు గురువారం పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. తొండంగి మండలం అద్దరిపేటకు చెందిన ముత్తి దేవుడు (19), దానవాయిపేటకు చెందిన చింతకాయల నాగేంద్ర ద్విచక్ర వాహనంపై కాకినాడ వెళు_తున్నారు. కొత్తపల్లి మండలం పొన్నాడ శివారు మల్లిబోయిన వారి తోట గ్రామం వద్ద రెండు ఎద్దులు పోట్లాడకుంటూ ద్విచక్ర వాహనంపై వెళు_తున్న ఇరువురికి అడ్డంగా రావడంతో వాటిని ఢీకొట్టారు. ఊహించని ప్రమాదం కారణంగా తీవ్ర గాయాలైన ఇరువురిని చికిత్స నిమిత్తం 108 అంబులెన్సులో కాకినాడకు తరలించారు. దేవుడిని కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధృవీకరించారు. తీవ్రంగా గాయపడిన నాగేంద్ర ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు ఎస్సై స్వామినాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసు_న్నట్లు పోలీసులు తెలిపారు.

# ల్యాండ్ టైటలింగ్ యాక్టులో మార్పులు చేయాలి

### జై భారత్ పార్టీ అధ్యక్షుడు జె.డి.లక్ష్మీనారాయణ

**అనకాపల్లి, మే 16, ప్రభాతవార్త** ల్యాండ్ టైటలింగ్ యాక్టులో మార్పులు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని జై భారత్ నేషనల్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జె.డి.లక్ష్మీనారాయణ అన్నారు. అలాగే చట్టాలు ప్రజలకు మేలు చేసేలా దుర్మార్గులపై ఉక్కుపాదం మోపేలా ఉండాలని సూచించారు. అనకాపల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని ల్యాండ్ టైటలింగ్ యాక్టుపై అవగాహన కల్పించారు. ప్రస్తుతం ఏపిలో ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ అమలైతే సామాన్యులపై దుష్ప్రభావం చూపుతుందన్నారు. జ్యూడిషియరీ లేకుండా అధికారం అంతా ఎగ్జిక్యూటివ్ చేతుల్లో పెడితే రాజకీయ నాయకులు ఆడింది ఆట పాడింది పాటగా ఉంటుందన్నారు. ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ చట్టంలో మార్పులు చేయాల్సి ఉందన్నారు. దీనికి మేధావులైన న్యాయవాదులు పూనుకోవాలని సూచించారు. చట్టాన్ని వ్యతిరేకిస్తూ అనకాపల్లి బార్ ఆధ్వర్యంలో 100 రోజులు నిరసన చేపట్టడాన్ని అభినందించారు. అనంతరం ఇటీవల ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని అభినందించారు. అధ్యక్షులు ఎంజెవివిఎన్ కుమార్, సెక్రటరీ దుర్గారావు, ఉపాధ్యక్షులు రోజా, కోశాధికారి సందీప్, స్పోర్ట్స్ సెక్రటరీ మోహన్, లైబ్రేరియన్ జగపతి, ఎగ్జిక్యూటివ్ సభ్యులు మల్లేష్, రామచంద్రరావు, నరసింహం, తేజ, లీలాలను కందువాతో అభినందించారు.

# రైల్వే భద్రతా పనులతో రైళ్ల నిర్వహణకు బ్రేక్

**గుంతకల్లు రైల్వే, మే 16 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లోని దక్షిణ మధ్య రైల్వే జో న్ పరిధిలో విజయవాడ, గుంటూరు, హైదరాబాద్ డివిజన్ల పరిధిలో జరుగుతున్న రైల్వే భద్రతా, మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన పనుల కారణంగా ఆయా మార్గాలలో తిరిగే అనేక రైలు సర్వీసులను రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. విజయవాడ డివిజన్‌లో గుంటూరు- విశాఖపట్నం మధ్య తిరిగే నెంబర్ 17239/40 సింహాద్రి ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 27 వరకు రద్దు చేశామన్నారు. అలాగే విశాఖపట్నం నుంచి గుంటూరు మధ్య తిరిగే నెంబర్ 22701/02 ఉదయ్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లను, ఈ నెల 26 వరకు రాజమండ్రి-విశాఖపట్నం-రాజమండ్రి మధ్య తిరిగే నెంబర్07466/67 మెమో ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను రద్దు చేశామన్నారు. అలాగే గుంటూరు డివిజన్ పరిధిలో జరుగుతున్న రైల్వే రోలింగ్ కారిడార్ బ్లాక్ సాంకేతిక పనుల కారణంగా ఈ నెల 31 వరకు నర్సాపూర్ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17282 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల జూన్ 1 వరకు నర్సాపూర్ వెళ్లే నెంబర్ 17281 ఎక్ స్ప్రెస్‌ను, ఈ నెల 31 వరకు హుబ్లీ నుంచి విజయవాడ వెళ్లే నెంబర్ 17329 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 17 నుంచి జూన్ 01 వరకు విజయవాడ నుంచి హుబ్లీ వెళ్లే నెంబర్ 17330 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 31 వరకు గుంటూరు నుంచి కాచిగూడ వెళ్లే నెంబర్ 17251 ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 17 నుంచి జూన్ 1 వరకు కాచిగూడ నుంచి గుంటూరు వెళ్లే నెంబర్ 17252 ఎక్స్‌ప్రెస్‌ను, కాచిగూడ-మెదక్-కాచిగూడల మధ్య తిరిగే నెంబర్ 07577/78 ప్రత్యేక ప్యాసింజర్ రైలు సర్వీసులను రద్దు చేశామన్నారు. అలాగే హైదరాబాద్ డివిజన్, డోన్-ఉందానగర్ సెక్షన్‌లోని దేవరకద్ర-కౌకుంట్ల స్టేషన్ల మధ్య చేపట్టనున్న రైలు మార్గం పనుల కారణంగా ఈ నెల 28 వరకు ప్రతి గురు, శని, ఆది మంగళవారాల్లో చేపట్టనున్న రైలు మార్గం పనుల కారణంగా, ఈ మార్గంలో తిరిగే గుంతకల్లు-కర్నూలు-కాచిగూడల మీదుగా బోధన్ వెళ్లే నెంబర్ 07671 మెమో ప్రత్యేక పాసింజర్ రైలును ఈ నెల 28 వరకు రద్దు చేశారు. అలాగే ఈ నెల 17 నుంచి 29 వరకు బోధన్ నుంచి కాచిగూడ-కర్నూలు మీదుగా గుంతకల్లు వెళ్లే నెంబర్ 07275 /07670 ప్రత్యేక మెమో ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను రద్దు చేశామన్నారు.

# డయేరియా మరణంతో అధికారుల అప్రమత్తం



గిరిజన గ్రామాన్ని సందర్శించిన ప్రాజెక్ట్ ఆఫీసర్ సూర్యతేజ

**ప్రభాతవార్త: ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా:** డయోరియా సమస్యతో మరణించిన కుటుంబాన్ని ఐటిడిఏ కె.ఆర్.పురం ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.సూర్యతేజ గురువారం సందర్శించారు. కుక్కునూరు మండలం దామర్లచర్ల పంచాయితీలోని కుడుములతోవు గ్రామంలో డయోరియా రావడంతో వ్యక్తి మరణించాడు. ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.సూర్యతేజ అధికారులు,వైద్య బృందం గ్రామంలో తీసుకోవల్సిన చర్యలపై దృష్టి సారించారు. డయోరియో వ్యాప్తి చెందకుండా పారిశుద్యం పనులను చేపట్టారు. తాగునీరు ఏర్పాటుకు యుద్దప్రాతిపదికన చేతిపంపు ఏర్పాటు చేయమన్నారు. గ్రామంలో ఎవరికైన అనారోగ్య సమస్యలు తలెత్తితే గ్రామంలో ఏర్పాటుచేసిన మెడికల్ క్యాంప్‌కు వచ్చి వైద్యసేవలు పొందాలని సూర్యతేజ కోరారు.

# పులివర్తి నానికి ఎంపి రఘురామకృష్ణంరాజు పరామర్శ



**తిరుచానూరు, మే 16 ప్రభాతవార్త:** టీడీపీ నాయకుడు పులివర్తి నానిపై దాడి నీచమైన చర్య అని ఎంపీ రఘురామకృష్ణంరాజు తెలిపారు. గురువారం గాయాలైన పులివర్తి నానిని ఆయన పరామర్శించారు. ఆయన మాట్లాడుతూ ప్రశాంతమైన పుణ్యక్షేత్రం తిరుపతిలో ఇలాంటి ఘటన జరగడం దురదృష్టకరమన్నారు. ఈవీఎం ఉన్న ప్రాంతానికి మారణాయుధాలతో రాగలిగారంటే రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఉందా.. లేదా..? అనిపిస్తుందన్నారు. ఈ చర్య ద్వారా వైసీపీ ఓటమి పరోక్షంగా అంగీకరించినట్లు ప్రజలు భావిస్తున్నా రని తెలిపారు. ఈ ఘటనపై చీఫ్ సెక్రటరీ, డీజీపీలను ఎన్నికల కమిషన్ పిలిచి వివరణ కోరింది. ఐ ప్యాక్ టీమ్‌కు ఇన్ని సీట్లు గెలవబోతున్నామని వాళ్లు చెప్పాల్సింది వీళ్లే వారికి చెబుతున్నారని తెలిపారు. టీడీపీకి 125 నుంచి 150 స్థానాల్లో గెలవబోతుందని, సీఎం 150కిపైగా వస్తాయని ఆయనకు ఆయనే ప్రకటించుకుంటున్నారు. ఈవీఎంలను ధ్వంసం చేస్తారని అనుమానం వచ్చిందన్నారు. ఈవీఎంల దగ్గర భద్రత పెంచాలని ఎలెక్షన్ కమిషన్‌కు లేఖ ద్వారా తెలియజేశామని, ఈవీఎంలను ధ్వంసం చేసి రీ పోలింగ్‌కు వెళ్లే ఆలోచనలో ఈ ఉన్మాదులు ఉన్నారని, అయితే ఎలెక్షన్ కమిషన్ ఈ ఘటనలను చాలా సీరియస్‌గా తీసుకుంటుందన్నారు. కడపలో షర్మిల గెలిచే అవకాశం ఎక్కువగా ఉందని, స్ట్రాంగ్ రూంలవద్ద ఈవీఎంలను భద్రంగా కాపాడాల్సిన బాధ్యత పోలీసులదేనన్నారు. ఉండిలో గెలుపు నాదే, పిఠాపురంలో పవన్‌కల్యాణ్‌కు 55 వేల మెజారిటీ వస్తుందన్నారు.

# పులివర్తి నానిపై హత్యాయత్నం కేసులో 13 మంది నిందితులు అరెస్టు

## 24 గంటల వ్యవధిలోనే ఛేదించిన పోలీసులు

**తిరుపతి క్రైం, మే 16, ప్రభాతవార్త** చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి ఈ నెల 14న జరిగిన హత్యాయత్నం కేసులో నిందితులైన 13 మందిని దర్యాప్తు అధికారి అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పి కృష్ణ కాంత్ పటేల్ పేర్కొన్నారు. ఈనెల 14వ తేదిన మధ్యాహ్నం 3 గంటల సమయంలో చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీసమేతంగా స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలన చేయుటకు వెళుతుండగా శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం మెయిన్ గేట్ వద్ద భాను కుమార్ రెడ్డి, గణపతిరెడ్డి, వారి అనుచరులు పులివర్తి నానిని అడ్డగించి వారిపై సమ్మెట, రాడ్లు, క్రికెట్ బ్యాట్లు, రాళ్లు, బీర్ బాటిళ్లతో దాడి చేశారు. ఈ దాడులలో పులివర్తి నాని గన్‌మెన్ అయిన ధరణి అడ్డుకునే ప్రయత్నం చేశారు. అతనిపై కూడా సమ్మెటతో తీవ్రంగా దాడి చేశారు. రక్త గాయాలైన అతను తన ప్రాణ రక్షణ కోసం గాల్లోకి రెండు రౌండ్ల కల్పులు జరపడంతో ఏ1 భానుకుమార్ రెడ్డి, ఏ2 గణపతి రెడ్డి వారి అనుచరులు ముదిపల్లి జానకిరెడ్డి, జానయ్యగారి జయచంద్రారెడ్డి, పొదలకూరు కోదండమ్, బొక్కిసం చిరంజీవి, దండు పుష్పకాంత్ రెడ్డి, ఎద్దల భాస్కర్ రెడ్డి, కామసాని సాంబశివరెడ్డి, అప్పన్నగారి సుధాకర్ రెడ్డి, హరికృష్ణ, పసుపులేటి రాము, గోగుల కోటయ్య అలియాస్ కోటిలు ఘటనా స్థలం నుండి పారిపోయిన విషయం విధితమే.

# ఇంద్రకీలాద్రి హుండీ లెక్కింపుల్లో రూ.2కోట్లు



సినీనటుడు రాజేంద్రప్రసాద్‌కు దుర్గమ్మ జ్ఞాపిక అందజేస్తున్న దృశ్యం

**ఇంద్రకీలాద్రి, మే 16, ప్రభాత'వార్త' :** దుర్గమ్మను దర్శించుకున్న భక్తులు హుండీల ద్వారా దుర్గమ్మకు రు.2కోట్ల 9 లక్షల 49 వేల 116లు కానుకలుగా సమర్పించినట్లు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒ కెఎస్ రామారావు గురువారం తెలిపారు. ఈ లెక్కింపుల్లో 434 గ్రాముల బంగారం, 4కెజిల 145 గ్రాముల వెండి తో పాటు 171 యుఎస్ఎ డాలర్లు, 50 మలేషియన్ రింగెట్లు, 5 ఇంగ్లాండ్‌పౌండ్లు, 115 ఆస్ట్రేలియన్ డాలర్లు, 10 కెనడా డాలర్లు, 110 యుఎఇ దిర్హామ్స్, 1 కువైట్ దీనార్, 66 సౌదీ రియాల్స్, 3.5 బహ్రైన్ దినార్లు, ఆన్‌లైన్ ద్వారా రు.45,010 లు లభించాయన్నారు. ఈ హుండీ లెక్కింపుల కార్యక్రమంలో వన్‌టౌన్ పోలీస్ అధికారులు, సిబ్బంది, భవానీ సేవాదారులు, ఆలయ సిబ్బంది, ఎస్‌పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

**- శ్రీ దక్షిణామూర్తి స్వామివార్లకు పూజలు:** దుర్గమ్మ ఆలయంలోని శ్రీ మల్లేశ్వర స్వామివార్ల ఆలయంలో వేంచేసియున్న శ్రీ దక్షిణామూర్తి స్వామివార్లకు గురువారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ స్వామివారికి పూజలనంతరం ధూప, దీప నైవేద్యాలు సమరి ్పంచి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ గావించారు.

**- నిత్యాన్నదానానికి విరాళం:** దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్నదాన పథకానికి గుంటూరుకు చెందిన ఆర్ కోటి సుధాకర్ కుటుంబ సభుయలు రు.1,01,116ల విరాళాన్ని గురువారం ఆలయ అధికారులకు అందించారు. వారికి వారికి దుర్గమ్మ దర్శనం, ప్రసాదం,



హుండీ లెక్కింపులు పర్యవేక్షిస్తున్న ఇఓ

శేషవస్త్రం, మెమంటోలను అధికారులందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- దుర్గమ్మ సేవలో న్యాయమూర్తులు:** దుర్గమ్మను గురువారం హైకోర్టు న్యాయమూర్తు జస్టిస్ చీమలపాటి రవి, ఆయన కుటుంబసభ్యులు దర్శించుకున్నారు. అలాగే హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి శ్యాంసుందర్ దుర్గమ్మను గురువారం దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మ దర్శనం, ప్రసాదం, శేషవస్త్రం, మెమంటోలను అధికారులందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- దుర్గమ్మ సేవలో సినీనటుడు రాజేంద్రప్రసాద్:** దుర్గమ్మను గురువారం సినీనటుడు రాజేంద్ర ప్రసాద్ దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మ దర్శనం, ప్రసాదం, శేషవస్త్రం, మెమంటోలను అధికారులందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

**- దుర్గమ్మకు నృత్యనీరాజనం :** దుర్గమ్మను కీర్తిస్తూ కళావేదికపై గురువారం సాయంత్రం జరిగిన నృత్యనీరాజనంలో విజయవాడకు చెందిన శ్రీ వెంపటి పెద్ద సత్యరామ కూచిపూడి అకాడమికి చెందిన నాట్యాచారులు అన్నంబొట్ల శుభ నేతృత్వంలో శిష్యబృందం అందించిన నృత్య రీతులు భక్తులను అలరించాయి.

మూషిక వాహన, హిమగిరి తనయే, సరసిజలోచని, చక్కని తల్లికి చాంగుభళా, అన్నపూర్ణాదేవి, తక్కువేమి మనకు రాముండొక్కడుండు వరకు, కొండలలో నెలకొన్న, అదివో అల్లదివో, గరుడగమన అంటూ సాగిన కీర్తనలకనుగుణంగా కళాకారులు కూచిపూడి నృత్యరీతులను అందించారు.

# తిరుమల సమాచారం

# పద్మావతి పరిణయానికి కలియుగవైకుంఠం ముస్తాబు

### - కేరళ సంప్రదాయ అలంకరణ 'తెప్పకోలం'
### - నేటి నుండి మూడురోజుల వేడుక



**తిరుమల, మే 16ప్రభాతవార్తప్రతినిధి:** అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుడు...కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి కలియుగంలో అడుగుపెట్టిన తొలిరోజుల్లో పద్మావతిదేవిని పరిణయమాడిన వివాహ ఘట్టాన్ని తలపిస్తూ ఏటా జరిపించే పద్మావతి పరిణయోత్స వాలకు తిరుమల ముస్తాబైంది. తిరుమలలోని నారాయణగిరి ఉద్యానవనాల్లో పరిణయోత్స వ మండపాన్ని వివిధ రుచుల ఫలాలు, సువాసనలు వెదజల్లే రంగురంగుల పుష్పాలతో అలంకరించిన మండపంలో శోభాయమానంగా నేటి నుండి మూడురోజులు జరిపించనున్నారు. పద్మావతి పరిణయోత్స వ మండపం అలంకరణలకు పేరు. గతంలో పసుపుకుంకుమ మండపం, గాజులమండపం, రంగురాళ్ళమండపం, అష్టలక్ష్మీమండపం, దశావతారం మండపం వంటి నమూనాలతో భక్తులను విశేషంగా ఆకట్టుకునేలా టిటిడి ఉద్యానవన విభాగం అలంకరణ చేపట్టింది. ఈ ఏడాది మొదటి సారిగా కేరళ సాంప్రదాయంలో "తెప్పకోలం"అలంకరణతోబాటు పలపుష్పాలతో విద్యుద్దీపాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటాయి. 150మంది నిపుణులైన అలంకరణల సిబ్బంది, టిటిడి ఉద్యానవన విభాగంకు చెందిన 50మంది సిబ్బంది గత వారంరోజులుగా పద్మావతి పరిణయ మండపాన్ని రూపొందించారు.

**నేటి నుండి పద్మావతి పరిణయోత్సవాలు:** నారాయణవనంలోని ఆకాశరాజు కుమార్తె పద్మావతిని వివాహమాడిన శుభసందర్భంలో నేటికీ వైశాఖమాసంలో పద్మావతి పరిణయోత్స వాలు అంగరంగవైభవంగా నిర్వహిస్తు న్నారు. మూడురోజులపాటు జరిగే ఈ పరిణయోత్స వాల్లో శ్రీదేవిభూదేవిసమేత మలయప్పస్వామి రోజుకో వాహనంపై వేంచేపుచేసి నారాయణగిరి ఉద్యానవనాల్లోని పెళ్ళివేదికకు చేరుకుంటారు. ఇక్కడ మంగళవాయిద్యాల నడుమ, ఛత్రచామరలతో కల్యాణవేదికలో అమ్మవార్లు, స్వామివారిని కొలువుదీర్చి కల్యాణఘట్టాన్ని శాస్త్రోక్తంగా జరిపిస్తారు. నేటి సాయంత్రం ఆలయంనుండి ఉభయదేవేరులతో కలసి మలయప్పస్వామి గజవాహనంపై కల్యాణవేదికకు చేరుకుంటారు. అక్కడ ఆలయ అర్చకులు, అధికారులు ప్రత్యేకంగా ఫల, పుష్పాలతో తీర్చిదిద్దిన కల్యాణమండపం వేదికపై స్వామిఅమ్మవార్లను కొలువుదీర్చుతారు.

ఆగమోక్తంగా కల్యాణ ఘట్టాన్ని జరిపిస్తారు. కొలువు, ఎదురుకోలు, పూలబంతులాట, నూతన వస్త్రాలు ధరింప జేయడం వంటివి అర్చకులు జరిపిస్తారు. తొలిరోజు వేడుక ముగిసిన తరువాత స్వామిఅమ్మవార్లు తిరిగి మంగళవాయిద్యాల నడుమ ఆలయానికి చేరుకుంటారు.

## పరకామణికి కరెన్సీ లెక్కింపు యంత్రం విరాళం

**తిరుమల, మే 16ప్రభాతవార్తప్రతినిధి:** వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామికి ప్రతినిత్యం భక్తులు సమర్పించే హుండీ కానుకల కరెన్సీ నోట్లు లెక్కింపుకు అవసరమైన యంత్రాన్ని దాత విరాళంగా అందించారు. ప్రతిరోజూ తిరుమల హుండీలో 4కోట్ల రూపాయల వరకు కానుకలు రూపంలో నగదు, నగలు భక్తులు సమర్పిస్తున్నారు. ఇలా వచ్చిన నగదులో నోట్లను వేరుచేసి లెక్కిస్తారు. ఇప్పుడు మరింత సులభంగా నోట్లను లెక్కపెట్టడానికి తిరుమలలోని పరకామణికి అవసరమైన 9.33లక్షలు రూపాయలు విలువైన యంత్రాన్ని కాకులూరు వసంత్‌కుమార్ దంపతలు విరాళంగా ఇచ్చారు. టిటిడి పరకామణి డిప్యూటీ ఇఒ మల్లీఖార్జున్‌కు దాతలు అందజేశారు. ఈ సందర్భంగా దాతలకు ప్రత్యేక దర్శనం కల్పించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## తిరుపతి అలిపిరిలో మంటల్లో కారు దగ్ధం - తృటిలో తప్పిన ఘోర ప్రమాదం



**తిరుమల, మే 16ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు ఏడుకొండల వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు, చల్లనిచూపు ఉంటే ఎంతటి కష్టాలైనా, ప్రమాదాలైనా కొట్టుకుపోతాయనడానికి ఈ సంఘటన నిదర్శనం. నంద్యాల జిల్లాకు చెందిన ఓ కుటుంబం కులదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వచ్చారు. గురువారం ఉదయం స్వామివారిని దర్శించుకుని ఐదు మంది కుటుంబసభ్యులు తిరుగు ప్రయాణమయ్యారు. కారు తిరుమల ఘాట్ దిగి అలిపిరి వద్దకు చేరింది. టోల్‌గేట్ దాటుకున్న తరువాత తిరుపతికి వస్తుండగా గరుడ విగ్ర హం కూడలి వద్ద ఒక్కసారిగా కారు లో మంటలు లేచాయి. దీంతో కారు నడుపుతున్న డ్రైవర్ వెంటనే పక్కకు నిలిపివేశారు. లోపల ఉన్నవారిని దించేశాడు. అక్కడ నుండి పరు గులు తీశారు. పెద్ద ఎత్తున మంటలు లేవడంతో కారు పూర్తిగా దగ్ధమైంది. కారులోపల షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ మంటలు వ్యాప్తి చెందినట్లు తిరుపతి అగ్నిమాపకశాఖ అధికారి తెలిపారు. మంటలు అదుపులోకి తీసుకు రాగ లిగినా కారు దగ్గమైంది. ప్రాణనష్టం లేక పోవ డంతో ఆ స్వామివారి దయగానే పేర్కొన్నారు.

వార్త

ఈ ప్రపంచంలో మిమ్మల్ని మీరు సరిదిద్దుకోవడానికి ఒకే ఒక మార్గం ఉంది. అదే అంతరాత్మ.

-అల్డస్ హక్స్లీ

# పతనం అంచున ప్రజారోగ్యం!

జనారోగ్యమే జాతి మహాభాగ్యం అనే లక్ష్యంతో దేశ ప్రజలను పరిపూర్ణ ఆరోగ్యవంతులు చేసేందుకు స్వాతంత్య్రం వచ్చినప్పటి నుండి లక్షలాది కోట్ల రూపాయలు ఖర్చు చేశారు, చేస్తూనే ఉన్నారు. అటు కేంద్ర ప్రభుత్వం కానీ, ఇటు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కానీ లెక్కలేనన్ని పథకాలు ప్రవేశపెట్టాయి. మన రాజ్యాంగ నిర్మాతలు ప్రజారోగ్య విషయంలో పాలకులు తీసుకోవాల్సిన చర్యల గురించి రాజ్యాంగంలో స్పష్టంగా పొందుపరిచారు. స్వాతంత్య్రం వచ్చి ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా అందరికి కనీస ఆరోగ్యవసతులు కల్పించడంలో కూడా పాలకులు విఫలమవుతూనే ఉన్నారని చెప్పొచ్చు. ప్రజారోగ్యంపై రోగాల దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. మొన్న కరోనా రక్కసి విజృంభణ సమయంలో మన వైద్యఆరోగ్య రంగ డొల్లతనం బయటపడింది. ప్రాణవాయువు అందక ఎందరో అసువులు గాలిలో కలిసిపోయాయో తెలియంది కాదు. కనీస మౌలిక వసతులు లేక ఎందరు విలవిలలాడారో పాలకులకు కూడా తెలుసు. అయినా ఆ కోణంలో అడుగులు పడటం లేదనే చెప్పొచ్చు. ఇక వ్యాధుల వరదను నిలువరించలేకపోతున్నారు. కొన్ని వ్యాధులను కొందరు వ్యక్తులు తమకు తాము తెచ్చుకొని సమాజంపై వదలుతుంటే మరికొన్ని ప్రకృతి విసురుతున్నట్లుగా చెప్పొచ్చు. ఇవన్నీ కలిసి ప్రజారోగ్యంపై దాడులు కొనసాగిస్తున్నాయి. ఇందులో కొన్ని వ్యాధులను నియంత్రించడం డాక్టర్లకు కూడా సాధ్యం కావడం లేదు. ఎంతో ఆధునిక విజ్ఞానం సముపార్జించుకున్నామని విర్రవీగే మానవజాతిపై ప్రకృతి విసురుతున్న సవాళ్లకు వారూ వీరూ అని తేడా లేకుండా అందరూ బలైపోతున్నారు. ఆ శక్తి ముందు మానవుడు ఎప్పుడూ తలదించుకోవాలనే వాస్తవాన్ని చాటుతూ వ్యాధులు ప్రబలిపోతున్నాయి. కొత్త కొత్త మందులు చికిత్సలు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వైద్యం అందిస్తున్నా అంతకు రెట్టింపుస్థాయిలో కొత్త కొత్త వ్యాధులు వస్తున్నాయి. కోట్లాది మంది రోగపీడితులు అవుతున్నారు. లక్షలాది మంది ప్రాణాలు వదులుతున్నారు. ఇటీవల కాలంలో గుండె జబ్బులు పెరిగిపోయాయి. వయసుతో సంబంధం లేకుండా ఇరవై, ముప్పైయేళ్ల యువకులు కూడా గుండె వ్యాధులతో ఆకస్మికంగా కన్నుమూస్తున్నారు. ఇక కేన్సర్ గురించి చెప్పక్కర్లేదు. రకరకాల కేన్సర్లు ప్రజారోగ్యంపై దాడి చేస్తూ లక్షల సంఖ్యలో బలి తీసుకుంటున్నాయి. మరోపక్క దోమల ద్వారా వస్తున్న వ్యాధులు అన్నీఇన్నీ కావు. గతంలో వచ్చిన స్వైన్‌ఫ్లూ, ఎబోలా, డెంగ్యూ, చికెన్‌గున్యా, ఒకటేమిటి రకరకాల విషజ్వరాలు విస్తరిస్తూనే ఉన్నాయి. అయితే ఈ వ్యాధుల నుండి రోగనిరోధక శక్తి ఉన్నవారు బయటపడే అవకాశం ఉన్నట్లు డాక్టర్లు అభిప్రాయపడుతున్నారు. ఇప్పుడు ఈ విషయం కొత్తగా చెప్పడం లేదు. ఏనాటి నుండో చెబుతున్నారు. అయితే ప్రజలకు ఈ వాస్తవాలు తెలిసి కూడా రోగనిరోధక శక్తిని పెంపొందించుకోలేకపోతున్నారు. ఈ రోగాలకు కారణాలు ఏమిటి? కారకులు ఎవరు? తదితర అంశాలు పరిశీలించాల్సిన తరుణమిది. రోగనిరోధక శక్తి ఒక్కరోజులోనో, వారం రోజుల్లోనో, నెల రోజుల్లోనో పెరిగేదికాదు. బాల్యం నుంచి సమతుల్యమైన మంచి పోషక విలువలు కలిగిన పౌష్టికాహారం అందించగలగాలి. ఏ మేరకు అందిస్తున్నామో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. దేశంలో పౌష్టికాహార లోపంతో ప్రధానంగా నిరుపేదలు అల్లాడిపోతున్నారు. పౌష్టికాహారం సంగతి దేవుడెరుగు. అర్ధాకలితో అలమటిస్తున్నవారు భారత్‌లో కోట్ల సంఖ్యలో ఉన్నారు. వారిలో రోగనిరోధక శక్తి ఎలా వస్తుంది? ఎక్కడి నుంచి వస్తుంది? మరోపక్కన కాలుష్యం ప్రజారోగ్యాన్ని కాటువేస్తున్నది. కాలుష్య నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు దాదాపు కాగితాలకే పరిమితమవుతున్నాయి. వాయు, నీటి కాలుష్యం ద్వారా రకరకాల వ్యాధులు విస్తరిస్తున్నాయి. ఎందరో అనారోగ్యానికి గురై బలైపోతున్నారు. వాహనాలు వదులుతున్న పొగ దీనికి తోడవుతున్నది. కాలుష్యం తగ్గించేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నాలు సఫలీకృతం కావడం లేదు. ఇంకొకపక్క ధూమపానం ప్రజారోగ్యానికి తీవ్ర హాని కలిగిస్తున్నది. ప్రపంచవ్యాప్తంగా 130 కోట్ల మందికిపైగా ధూమపానంలో మునిగితేలుతుంటే భారత్‌లో ఇరవై కోట్ల మందికిపైగా పొగాకు ఉత్పత్తులకు అలవాటుపడుతున్నారు. ఇందులో బీడీలు తాగేవారే ఎక్కువ ఉన్నారు. బీడీలు, సిగరెట్లు తాగడం సరదాగా ఆరంభమై ఆ తర్వాత అలవాటుగా మారిపోతున్నది. పదిహేనేళ్ల మైనర్లు కూడా బీడీలకు అలవాటు పడటం ఆందోళన కలిగించే అంశం. భారత్‌లో రోజూ కొత్తగా దాదాపు నాలుగైదు వేలమంది ధూమపానానికి అలవాటు పడుతున్నారని అనేక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. బీడీ, చుట్ట, సిగరెట్, హుక్కా రూపురేఖలు, విలాసాల్లో తేడాలే కానీ వాటన్నింటికీ మూలం పొగాకే. ప్రపంచ వ్యాప్తంగా అనారోగ్య కారణాల్లో ధూమపానం ఇప్పుడు రెండోస్థానానికి చేరుకున్నది. మద్యపానం కూడా ఇంకొక పక్క ప్రజారోగ్యాన్ని కాటువేస్తున్న విషయం తెలియంది కాదు. ప్రజాసంక్షేమమే తమ ధ్యేయమని వల్లెవేసే చెప్పుకునే పాలక పెద్దలు ప్రజారోగ్యాన్ని పణంగా పెట్టి మద్యపానాన్ని ప్రోత్సహించడం ఎంతవరకు సమంజసమో విజ్ఞతతో ఆలోచించాలి. ఏదేమైనా కల్తీ కూడా ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. ఇలాంటివి ఎన్నో అనారోగ్యానికి కారణాలవుతున్నాయి. వీటిని నియంత్రించే విషయంలో పాలకులు మీనమేషాలు లెక్కపెట్టి కోట్ల ప్రజారోగ్యం పతనం అంచునకు చేరుకుంటున్నది.

ఇద్దరి మధ్య వైరం సంభవించిందంటే అందుకు వారిలో ఒక్కటే కారణం కావచ్చు. కాని అది దీర్ఘకాలం సాగిందంటే ఇద్దరూ బాధ్యులే.




థామస్ ఫుల్లర్

ఉద్వేగం, ఆవేశం ప్రబలమైనప్పుడు వివేకం, విజ్ఞత మరుగునపడతాయి.



జార్జ్ వాషింగ్టన్

# ప్రజావాక్కు



## ప్రజలపై పన్నుల భారం

**రాష్ట్రంలో** సంక్షేమ పథకాలతో ఎన్నికల్లో గెలుస్తామన్న భ్రమతో రాజకీయపార్టీలు పోటాపోటీగా జనాకర్షక పథకాలను ప్రకటిస్తున్నాయి. ఏ ప్రభుత్వ రాయితీలైనా ఆసరా లేని నిరుపేదలకే దక్కాలి అన్నది నీతి ఆయోగ్ మూల సిద్ధాంతం. అయితే ఈజనాకర్షక పథకాల భారం పన్నుల రూపంలో మధ్యతరగతి ప్రజానీకంపై భారం పెరుగుతూపోతోంది. అంతేకాక ఈ బడ్జెట్‌లోటును పూడ్చేందుకు విద్యుత్ ఇంధన ధరలు, ఇంటి పన్నులు, బస్సు చార్జీల వంటివి భారీగా పెంచుతూపోతున్నాయి. ఈ జనాకర్షక పథకాలను పొందని, ఆశించని సామాన్యులు ఈ అదనపు భారాలు మోయలేకపోతున్నారు. పిల్లల చదువుల కోసం పెట్టే ఖర్చు గతంతో పోలిస్తే చాలా వరకు పెరిగిందని సామాన్యులు ఆవేదన చెందుతున్నారు. యూజర్ ఛార్జీల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం వివిధ నగర పాలక సంస్థలకు పూర్తి స్వేచ్ఛనివ్వగా గత రెండేళ్లుగా నగర పాలక, మున్సిపాలిటీల పరిధిలో నివాసం ఉంటున్న ప్రజల నుంచి యూజర్ ఛార్జీల పేరుతో చెత్తపన్ను, ఇతర పన్నులు వసూలు చేస్తున్నారు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## రాజకీయం తీరు మారాలి

**నేటి** రాజకీయాలలో ఆశయాలు కాస్త ఆవిరైపోతున్నాయి. సిద్ధాంతాలనుపరిశీలిస్తే అడుగంటిపోతున్నాయి. పార్టీ మారైనా సరే ఏదో ఒక ఎన్నికల్లో పోటీ చేసి సీటు సాధించాలి. ఇకపోటీకి పార్టీ ఏదైతేనేమి పదవి రాబట్టుకోవాల్సిన తీరు, మారిన రాజకీయాలు ప్రజలలో విరక్తిని కలిగిస్తున్నాయి. ఈ పరిస్థితికి ఎవరినీ నిందించి ప్రయోజనం లేదు. ప్రజలే రాజకీయ చైతన్యంతో వ్యవహరించాలి. మళ్లీ రాజకీయాల్లో పూర్వపు నైతిక విలువలకు కొత్త పునాది ఏర్పడుతుంది.

-టి. మోహన్, గుంటూరుజిల్లా

## సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలి

**వ్యవసాయంలో** రసాయన ఎరువులు, పురుగు మందుల వినియోగం ఎక్కువైంది. వాటి ధరలురెక్కలు తొడిగి పెట్టుబడి అవుతోంది. భూమి నిస్సారం అవుతోంది. యేటేటా దిగుబడులు కూడా తగ్గిపోతున్నాయి. అంతేకాదు పంట ఉత్పత్తుల్లో క్రిమినాశిని అవశేషాలు వెలుగు చూస్తున్నాయి. ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి.

-గొనప అప్పన్న, విశాఖపట్నం

## థియేటర్ల బంద్ బాధాకరం

**సినిమాలు** చూసేందుకు ప్రేక్షకులు రాక థియేటర్లు మూతపడడం బాధాకరం. భారత చలనచిత్ర రంగంలోనే టాలీవుడ్ చిత్ర పరిశ్రమకు గొప్పపేరుంది. ఇటీవలకాలంలో తెలుగు సినీ హీరోలు పాన్ ఇండియా చిత్రాలు నిర్మించి తెలుగు చిత్ర పరిశ్రమకు మంచి గుర్తింపు తీసుకువచ్చారు. వేసవి సెలవుల్లో పెద్దహీరోల చిత్రాలు రిలీజ్ కాకపోవడం, చిన్న చిత్రాలకు ఆదరణ లేకపోవడం, ఓటిటి, ఐపిఎల్ క్రికెట్ పోటీలు, సార్వత్రిక ఎన్నికలతో ప్రేక్షకులు థియేటర్లకు రావడం మానేశారు. దీంతో పది రోజుల పాటు సింగిల్ స్క్రీన్ థియేటర్లు మూసివేయాలని తెలంగాణ ఎగ్జిబిటర్స్ అసోసియేషన్ నిర్ణయం తీసుకుంది. సినీ తారలు కూడా తమ అభిమాన జట్లను ప్రోత్సహించేందుకు ఐపిఎల్ పోటీలను ప్రత్యక్షంగా వీక్షించి వినోదం పంచుతున్నారు. జూన్‌లో ప్రారంభం కానున్న టి20 క్రికెట్ వరల్డ్ కప్ పోటీల ప్రభావం కూడా సినిమాల రిలీజ్‌పై పడనుంది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

## విద్యార్థులకు సహకరించాలి

**రెండు రాష్ట్రాలకు** చెందిన వివిధ ప్రాంతాల విద్యార్థులు తమ వార్షిక పది, 12వ తరగతి ఫలితాలలో అద్భుతమైన ఫలితాలు సాధించారని సదరు ఆయా కార్పొరేట్ కళాశాలలు వారి ప్రత్యేక కృషియే కారణమని ప్రకటించడం సహజమే. అటువంటి సంస్థలలోనే అది సాధ్యం అని పూర్తిగా సూత్రీకరించడం సరికాదు. వారు పాత తరగతులలో, వారి పునాది కృషి, ఆర్థిక వెసులుబాటు దానిలో ముఖ్యభాగం. అదే పరిస్థితి సాధారణ బడిలోనూ సాధ్యమే. ఉపాధ్యాయులు పట్టుపట్టి అటువంటి విద్యాకుసుమాలను కూడా తగిన అనుకూలత కలిగిస్తే, తల్లిదండ్రులుప్రోత్సహిస్తే కచ్చితంగాసాధ్యమే. ప్రభుత్వం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సహకరిస్తే విద్యాగంధం వికసిస్తుంది.

-బొల్లోజు మేఘనథామ్, విశాఖపట్నం

## గల్ఫ్ దేశాలతో ఒప్పందాలు

**భారత్** మరో చారిత్రక ఒప్పందం కుదుర్చుకుంది. ఇరాన్‌లోని చబహార్‌పోర్టులో మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధిని భారత్ చేపడుతోంది. ఇది కుదుర్చుకోవడానికి ముఖ్య కారణం అఫ్ఘనిస్థాన్. భారత్ ఏదైనా పంపాలి అంటే పాకిస్థాన్ గుండా పంపవలసి వచ్చేది. దీంతో సరుకు రవాణా చేయ డానికి వీలు అవుతుంది. ఇవన్నీ దాటుకునిఈడీల్ చేసుకోవడం వల్ల రష్యా, ఇరాన్ ఇండియా మధ్య సంబంధం బలోపేతం అవుతుంది.

-భారత అవినాష్, జనగామ

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# ఆటుపోట్లు ప్రజాస్వామ్యంలో సహజమే!

**మాటల్లో, చేతల్లో తెలివిని ప్రదర్శించటమే లక్ష్యంగా పెట్టుకున్న పాలకులూ, నాయకులే మనను పాలిస్తున్నారు, శాసిస్తున్నారు. చట్టసభలు పేరుకు మాత్రమే. చట్టాలు ఉల్లంఘించటానికే. పోలీసుల విధి నిర్వహణ నామమాత్రమే. అధికారులు పాలకుల అడుగుజాడల్లో విచక్షణారహితంగా నడవడానికే! న్యాయవ్యవస్థ ఎప్పుడో జరిగిన తప్పును కాలం తీరిన తర్వాత ఎత్తిచూపటానికే అన్నట్లుగా ఉన్నా ఈ పరిస్థితులలో ప్రజలే తమను తాము సరిదిద్దుకొని సక్రమంగా నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయినా సరే అమృతం కోసం హలాహలం చిలకక తప్పదు. ఆ పనిలో మనదేశం, ప్రజలు ఉన్నారనుకున్నప్పుడే కొంత సాంత్వన లభిస్తుంది. భవిష్యత్తు ఆశాజనకంగా కనపడుతుంది. పటిష్టమైన ప్రజాస్వామ్యానికి అది మొదటి మొట్టు! ఆటుపోట్లు సహజం అని అనుకోకతప్పదు.**



రావులపాటి సీతారాంరావు

ఎన్నికలైపోయాయి. తెలంగాణలో గొడవలు లేవు కానీ ఆంధ్రప్రదేశ్‌లో ఎందుకు జరుగుతున్నాయి? తీవ్రంగా ఆలోచించాల్సిన విషయం. స్వాతంత్య్రం వచ్చిన ఇన్ని సంవత్సరాల తర్వాత గూడా యంత్రాంగం పటిష్టంగా ఉండకపోవడం మన పాలకుల అసమర్థతను తెలియచేస్తుంది. శాంతిభద్రతలు వుంటేనే సమాజం అభివృద్ధి సాధిస్తుందన్న చిన్నపాటి ఎరుకను నాయకులు ఎందుకు విస్మరిస్తున్నారు? ప్రపంచ పటంలో మనం ఇన్నో స్థానంలో ఉన్నాం, ఇంత ప్రగతిని సాధించాం అని గొప్పలు చెప్పుకొనే అలవాటును మానేసి మౌలికమైన పద్ధతులను పాలనాపరంగా పునరుద్ధరించుకోవాల్సిన అగత్యం మీదశ్రద్ధ పెట్టే మంచిది. సంఘటనలు ఏ పార్టీ చేసినా, సమాజమే భరించాలి కదా? ఈ రాజకీయ పార్టీలకూ, నాయకులకూ ఎవరిమీద కక్ష? ఎవరి మీద కసి? ఆ కసిని ప్రజల మీద చూపిస్తే వారు ఎవరికి చెప్పుకోవాలి? నిన్నటి దాకా పాలన సాగించినవారికి ఈరోజు అన్నీ తప్పులకుప్పలాగానే కనిపిస్తున్నాయి. ఇ.సి, పోలీసులు పాలనా యంత్రాంగం ఒకటేమిటి అన్నీ అరాచకాలకు కారణం అని ఆడిపోసుకోవడం ఎంత వరకు సమంజసం? ఇ.సి, పోలీసులు రాజ్యాంగ పరంగా చేయాల్సిన విధులను పాలకులే కదా బలవంతంగా తప్పుదోవ పట్టేట్లు చేసింది. అసలు రాజ్యాంగం ఆల్ ఇండియా సర్వీసులకు భద్రత కల్పించటం ప్రస్తుత పరిస్థితులలో అనవసరమేమో అని అనిపిస్తున్నది. ఇష్టారాజ్యంగా పాలకులు ప్రవర్తిస్తున్నప్పుడు 'జీ హుకుం' అన్న ధోరణిలో అధికారులు ప్రజలకు కాకుండా, పాలకులకే విధేయులై, విధులు నిర్వర్తిస్తున్నప్పుడు రాజ్యాంగంలో పొందుపర్చిన 'సెక్యూరిటీ' వారికి అవసరమా? సమాజం నెత్తిమీద పెట్టుకొని, చట్టసభల ప్రతినిధులు, జ్యుడిషియరీ, మీడియాలలో సమానంగా వారిని ప్రత్యేకంగా చూడటం ఎంతవరకు సమంజసం? ఒక వి.ఆర్.ఓ, ఒక పోలీసు కానిస్టేబుల్, కలెక్టర్, యస్‌ఐల కంటే కొన్ని సంఘటనలలో క్షేత్రస్థాయిలో ఎక్కువ బాధ్యతాయుతంగా ప్రవర్తిస్తున్న మాటను మర్చిపోలేం! మీడియాను ప్రజాస్వామ్య పాలనలో ముఖ్యంగా గౌరవిస్తున్న సమాజానికి వారిలోని కొందరు ప్రస్తుత పరిస్థితులలో ఏ సంకేతాన్ని ఇస్తున్నారు? అది సమాజ శ్రేయస్సును ప్రతిబింబించేదేమో? ఆలోచించాల్సింది మీడియాలోని పెద్దలు మాత్రమే! ఇ.సి (ఎలక్షన్ కమిషన్) బాధ్యతలు ఎన్నికల ముందు, ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకే! కానీ వారి బాధ్యతలను, విధులను అన్ని పార్టీలూ, రాజకీయ నాయకులు, పాలకులూ ఇంతకు మునుపు గౌరవించటమేకాకుండా వారు గీసిన గీతను దాటకపోయేవారు. వారికి ప్రత్యేకంగా అధికార యంత్రాంగం లేకపోయినా, రాష్ట్రాలలోని కేంద్రంలోని యంత్రాంగాలే వారి కనుసన్నలలో మెలిగే విధంగా రాజ్యాంగంలో నిర్వచించింది. కాబట్టి తు.చ తప్పకుండా 'మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్'ను పాటించటమే కాకుండా ఎలక్షన్ల నిర్వహణలో అందరూ చేదోడు వాదోడుగా ఉండేవారు. అందుకనే భారతదేశం ప్రజాస్వామ్య పాలనకు నిర్వచనగా ప్రపంచంలో నిన్నటి వరకూ గౌరవించబడింది. అలాంటి అత్యున్నత స్థానంలో ఉన్న మనం, మన వ్యవస్థలను ఎందుకు కించపరుస్తున్నాం? ఇదివరకటి కాలంలో మార్గదర్శకులుగా మొదట్లో గాంధీజీ తర్వాత నెహ్రూ, పటేల్, రాజాజీ, పట్టాభి లాంటి గొప్ప నాయకులు ఉండటం చేత వ్యవస్థల్లో తప్పులు దొర్లని పాలన, సమాజ హితవు కోసం సాగేది! ఆ నాయకత్వం ఇప్పుడు కరవైందని చెబుతే ఈనాటి నాయకులు ఎద్దేవా చేస్తారు. ఇంకా పాత పద్ధతులతోనే పాలన సాగించాలంటే ఎలా? అని ఎదురు ప్రశ్న వేస్తారు! చాలా మంది నాయకులు ప్రస్తుతం వారి నాయకత్వాన్ని కాపాడుకొనే ప్రక్రియలో ప్రజలను జొజ్జర గొట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఏది మంచి ఏది చెడు అన్నది ఆలోచించనీయకుండా సంక్షేమం అని అభివృద్ధి అని సమాజంలో నుంచి వ్యక్తులను వేరు చేసి స్వలాభపరులుగా మార్చి, పబ్బం గడుపుకుంటున్నారు. అధికారపేక్షతో విచక్షణను ప్రదర్శించకుండా తాయిలాలు ప్రదర్శిస్తున్నారు. ఈ విపత్కర పరిస్థితులలో ప్రజలు స్వలాభాన్ని కొంత మానుకొని, సంఘటితంగా అలాంటి నాయకుల కపటత్వాన్ని నెట్టేసినప్పుడే మళ్లీ మనం కలలుగన్న సంక్షేమ రాజ్యం కానీ అభివృద్ధి సాధించిన దేశం, రాష్ట్రం మనకు దక్కుతాయి. స్వలాభం కాదు కావల్సింది సమాజ లాభం అన్న ఎరుకతో సంఘటితంగా ఆలోచించినప్పుడే ప్రజాస్వామ్య పరిధిలో మన లక్ష్యసాధన జరుగుతుంది. అధికార యంత్రాంగం గాడి తప్పుతున్నది. మళ్లీ గాడిలో పెట్టాల్సిన బాధ్యత, నిర్దిష్టంగా ఆలోచించే నాయకులు ఏ పార్టీ వారైనా ఏ కులంవారైనా ఏమతం వారైనా, వారిదే అని చెప్పకతప్పదు. కొందరు స్వలాభాపేక్ష పరమావధిగా పెట్టుకున్న వారు రాజకీయాల్లో చేరి ప్రముఖ స్థానాల్లో స్థానం సంపాదించుకొని నాయకత్వాన్ని హస్తగతం చేసుకొని, అధికార పీఠం దక్కించుకొని విచక్షణారహితంగా సమాజాన్ని శాసిస్తున్నారు. కొందరు మేధావులు, వారితో చేరి ప్రజలను ముఖ్యంగా ఎన్నికల సమయంలో తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ గాడిలోనే కులాలు, మతాలు, వర్గాలుగా ఏర్పడి వారికి ఏది లాభదాయంగా ఉంటుందో, అది అనుసరిస్తున్నారు. సమాజంలోని అన్ని వర్గాలకూ అన్ని ఫలాలు, విచక్షణ లేకుండా దక్కటమే ప్రజాస్వామ్య ముఖ్యోద్దేశ్యం అన్నప్రాథమిక సూత్రం క్రమేపీ కనుమరగవుతున్నది. ఇదివరకు కొందరు అనుభవజ్ఞులు, మాట వరుసకు ఎమర్జెన్సీ సరియైనది కాదని చెప్పిన జయ ప్రకాశ్ నారాయణ్ లాంటి వారు దారి తప్పిన పార్టీలకూ, ప్రజలకూ దారిచూపేవారు. వారు అధికారాన్ని కోరుకోకపోవటం వల్ల వారికి ఆ గౌరవం ఇచ్చి ప్రజలూ, నాయకులూ, వారి మాట విన్నారు. ఇప్పుడు కనుచూపు మేరలో దేశంలో అలాంటి వారు కనపడని దయనీయ పరిస్థితి. ఎక్కడనో మతకల్లోలాలు జరుగుతే ఎవరు చెప్పినా వినకుండా అక్కడకు వెళ్లి ప్రాణాన్ని, తృణప్రాయంగా భావించిన జాతిపితలు మనకు కరవయ్యారు. మాటల్లో, చేతల్లో తెలివిని ప్రదర్శించటమే లక్ష్యంగా పెట్టుకున్న పాలకులూ, నాయకులే మనను పాలిస్తున్నారు, శాసిస్తున్నారు. చట్టసభలు పేరుకు మాత్రమే. చట్టాలు ఉల్లంఘించటానికే. పోలీసుల విధి నిర్వహణ నామమాత్రమే. అధికారులు పాలకుల అడుగుజాడల్లో విచక్షణారహితంగా నడవడానికే! న్యాయవ్యవస్థ ఎప్పుడో జరిగిన తప్పును కాలం తీరిన తర్వాత ఎత్తిచూపటానికే అన్నట్లుగా ఉన్నా ఈ పరిస్థితులలో ప్రజలే తమను తాము సరిదిద్దుకొని సక్రమంగా నడవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అయినా సరే అమృతం కోసం హలాహలం చిలకకతప్పదు. ఆ పనిలో మనదేశం, ప్రజలు ఉన్నారనుకున్నప్పుడే కొంత సాంత్వన లభిస్తుంది. భవిష్యత్తు ఆశాజనకంగా కనపడుతుంది. పటిష్టమైన ప్రజాస్వామ్యానికి అది మొదటి మొట్టు! ఆటుపోట్లు సహజం అని అనుకోకతప్పదు. ●



# పోషకాహార లోపం వ్యాధులకు మూలం

**రామ కిష్టయ్య సంగన భట్ల**

ఈ రోజుల్లో అన్నం విలువ కొంత మందికే తెలుస్తుంది. ఎందుకంటే అన్నం తినేవాడి కన్నా దానిని పండించే వారికే దాని విలువ తెలుస్తుంది. ఆహారం పారేయడానికి ఒక నిమిషం చాలు. కాని ఆ ఆహారాన్ని పండించడానికి కనీసం మూడు నెలలు పడుతుంది. ఆ విషయం తెలియక చాలా మంది దానిని వృథా చేస్తారు. ఒకరు రోజంతా కష్టపడి కూలి పనులు చేసి డబ్బు సంపాదిస్తారు. ఇంకొకరు రోజంతా ఎసి గదుల్లో కంప్యూటర్ల ముందు కూర్చొని కుస్తీ పడతారు. ఎవరు ఎలా కష్టపడినా కడుపు నింపుకోవడానికే. కోటి విద్యలు కూటి కొరకే అని మన పెద్దలు ఎప్పుడో చెప్పారు. ముందు కడుపు నిండాకే మనిషి మరో దానిగురించి ఆలోచిస్తున్నాడు. ప్రస్తుతం కనీస అవసరాల కిందకి చాలా వచ్చాయి. ఎన్ని ఆ జాబితాలో చేరినా మొదటి స్థానంలో ఆహారమే ఉంటుంది. ఎందుకంటే ఆహారం లేకుండా సృష్టిలో ఏ ప్రాణి జీవించలేదు. కానీ ప్రస్తుత రోజుల్లో మనుషులు లక్షల రూపాయలు సంపాదిస్తున్నా కూడా కడుపు నిండా భోజనం చేయడం లేదు. బరువు పెరుగుతామనో, లావు అయి పోతామనో ఇలా కారణాలు చెబుతున్నారు. కొందరేమో తినడానికి తిండి లేక అవస్థలు పడుతున్నారు. ఈ రెండు కారణాల వల్ల పోషకాహార లోపాన్ని ఎదుర్కొంటున్న వారు చాలా మంది ఉన్నారు. ఎలాంటి ఆహారం తినాలనే విషయాలపై అవగాహన అవసరం. ప్రతి ఒక్కరికీ ఎలాంటి జబ్బుల బారిన పడకుండా ఉండేందుకు అవసరమైన ఆహారం తీసుకోవాలి. పండ్లు, కూరగాయలు, పప్పుధాన్యాల తోపాటు గింజలు, విత్తనాలు, పల్లీలు, శనగలు, ఉలవలు, బొబ్బర్లు, జీడిపప్పు, బాదంపప్పు, వాల్‌నట్స్ వంటివి ప్రతి రోజూ తీసుకోవాలి. భారతీయులు రోజూ కనీసం 400 గ్రాములు కూరగాయలు, పండ్లు తీసుకోవాలని భారత పోషకాహార సంస్థ చెబుతోంది. రాగులు, జొన్నలు, వరి, గోధుమ వంటి ధాన్యాన్ని కూడా ఎక్కువగా తీసుకోవాలి. మరీ ప్రత్యేకంగా కొవ్వులు, చెక్కర, ఉప్పు వాడకాన్ని చాలా తక్కువగా వాడటం ఉత్తమం. 50శాతం కేలరీలు అందిస్తున్న 8 రకాలు ఉన్నాయి. బార్లీ, బీన్స్, వేరుశెనగ, మొక్కజొన్న, వరి, జొన్న, గోధుమలు వీలైనంత ఎక్కువగా ఆహారంలో భాగం చేసుకోవాలి. బయట లభించే ఆహారాలకు ఎంత దూరంగా ఉంటే అంత మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఫాస్ట్‌ఫుడ్ అసలు తినకపోవడం చాలా మంచిది. చిన్నారులకు కనీసం 9నెలలవరకు తల్లిపాలు ఇవ్వాలి. పుట్టగానే డబ్బా పాలను అలవాటు చేస్తే అప్పటి నుంచే వారిలో పోషకాహారలోపం తలెత్తే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. పోషకాహారం తీసుకోవడంతోపాటు తగినంత వ్యాయామం చేయడం కూడా చాలా అవసరం. మన భూమి మీద మనిషి తినగలిగే మొక్కల జాతుల సంఖ్య దాదాపు 30వేలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా 852 మిలియన్ల మంది దీర్ఘకాలంగా అతి పేదరికం కారణం ఆకలితో అలమటిస్తున్నారు. ఈ సంఖ్య నిరంతరం పెరుగుతూనే ఉంది. అందుకు కారణాలు అనేకం. విపరీతమైన జనాభా పెరుగుదల, వాతావరణ మార్పు, ఆహార ధాన్యాలను జీవ ఇంధనాల కోసం ఉపయోగించడం, మౌలిక ఆహార ధాన్యాల ఉత్పత్తి తగ్గించి లాభదాయకమైన వాణిజ్య పంటలవైపు మొగ్గుచూపడం. ఇలా ఎన్నో కారణాలు. వీటి పర్యవసానంగా ఆహారధాన్యాల ధరలు అందుబాటులోకి లేనంతగా పెరగడం మరో సమస్య. ప్రపంచ జనాభాలో దాదాపు సగం పట్టణాలు, నగరాల్లో జీవిస్తున్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో 70శాతంకంటే ఎక్కువ మంది పల్లెల్లో నివసిస్తున్నారు. అయినా అనేక కారణాల వల్ల వ్యవసాయం కుంటుపడింది. ఆఫ్రికాలో కొన్నిదేశాలలో కరవు నిత్యం తాండవిస్తూనే ఉంది. ఆసియాలో దాదాపు 60శాతం జనాభా పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. అదే ఆఫ్రికాలో ఆ శాతం75 దాటింది. దాదాపు 22 దేశాలలో పోషకాహార లోపం 35 శాతం దాటిందని తేలింది. భారతావనిలో విస్తారమైన కోట్లాది ఎకరాల భూములుండి, లక్షలాది ఎకరాల పంట భూములలో పప్పుధాన్యాలు, తదితర ఆహార ధాన్యాలతో విలసిల్లింది. ప్రపంచ వేదికల్లో గొప్పలకుపోయే మన పాలకులు ఏలికలు వాస్తవ పునాదులపై నిలబడి, మాటల్లో కాకుండా ఆచరణతో కూడిన ఆహార భద్రత పరిష్కారానికి పూనుకోవాలి. ●

# దేశ సమస్యలపై చర్చ అవసరమంటున్న మేధావులు!



డాక్టర్ తిరునహరి శేషు

లోక్‌సభ లాంటి అత్యున్నత చట్టసభలకు జరిగే ఎన్నికలలో దేశంలోని ప్రధాన సమస్యలు, అంశాలు చర్చకి వచ్చినప్పుడే ఆ సమస్యలపట్ల పార్టీల వైఖరి వెల్లడవుతుంది. దాని ఆధారంగానే ప్రజలు ఓట్లువేస్తే అధికారంలోకి వచ్చిన పార్టీలు ఆసమస్యలకి పరిష్కారం చూపెట్టడానికి ప్రయత్నం చేస్తాయి. కానీ ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామిక దేశంలో 18వ లోక్‌సభకు ఎన్నికలు జరుగుతున్నా నాలుగవ దశ పోలింగ్ ముగిసినా ఎన్నికల ప్రచారంలో దేశంలో మెజార్టీ ప్రజలు ముఖ్యంగా కింది వర్గాల ప్రజలు, రైతులు, యువత ఎదుర్కొంటున్న సమస్యలు చర్చకు రాకపోవడంతో హిందూ దినపత్రిక మాజీ చీఫ్ ఎడిటర్ ఎన్ రామ్, జస్టిస్ మదన్ బి. లోకూర్, మాజీ ఢిల్లీ హైకోర్టు చీఫ్ జస్టిస్ అజిత్ పి.షాలు భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి కాంగ్రెస్ యువత నేత మాజీ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు రాహుల్ గాంధీకి ఒక సూచన చేస్తూ దేశంలోని ప్రధాన అంశాలపైన ఇద్దరి మధ్య వాణిజ్య ప్రయోజనాలకి అతీతంగా పక్షపాతరహిత చర్చ జరిగినప్పుడే ఆరోగ్యకరమైన శక్తివంతమైన ప్రజాస్వామ్య వాస్తవిక చరిత్ర ఆవిష్కృతం అవుతుంది. కాబట్టి దేశంలోని ప్రధాన అంశాలపై ఇద్దరి మధ్య చర్చ జరగాలనే ప్రతిపాదన తీసుకొచ్చారు. ఒకవేళ ఇద్దరి మధ్య చర్చకి అవకాశం లేనప్పుడు వారు పంపే ప్రతినిధుల మధ్య అయినా చర్చలు జరగాలి. అప్పుడే దేశంలోని ప్రధాన అంశాలపైన ఒక అవగాహనకి రాగలుగుతాం. అలాగే దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలకి పరిష్కారం దొరికే అవకాశం ఉంటుందనేది వారి ఆలోచనగా కనిపిస్తుంది. మోడీ రాహుల్ మధ్యనే ఎందుకు చర్చ జరగాలని మేధావులు భావిస్తున్నారంటే ఒకరేమో ఒక దశాబ్దకాలంగా ఏక చత్రాధిపత్యంగా దేశాన్ని పాలిస్తున్న నేత, మరొకరేమో జాతీయ కాంగ్రెస్‌కి మాజీ అధ్యక్షులు. ముగ్గురు ప్రధానులను దేశానికి అందించిన కుటుంబం నుండి వచ్చిన నాయకుడు మూడుసార్లు లోక్‌సభకు ఎన్నికైన నేత అన్నింటికీ మించి దేశంలో మోడీ తరువాత అత్యధికులు (28శాతం) ప్రధాని కావాలని కోరుకుంటున్న నాయకుడు కాబట్టి దేశంలోని ప్రధాన అంశాలపై ఇద్దరి మధ్య చర్చలు జరిగినప్పుడు శక్తివంతమైన ప్రజాస్వామ్య వ్యవస్థగా భారత్ ఆవిష్కరిస్తుందనేది వారి భావన అయి ఉండవచ్చు. ఇక్కడ మరొక విషయాన్ని గమనించాలి. దేశంలో లోక్‌సభ ఎన్నికల ప్రచారం ప్రారంభమైన తర్వాత అటు ఎన్డీయే కూటమి నేతలు ఇటు ఇండియా కూటమి నేతలు దేశంలోని ప్రజలలో విద్వేషపు బీజాలు నాటే విధంగా అనుమానాలు, అపనమ్మకాలు రేకెత్తే విధంగా అబద్ధాల ఆరోపణలతో ప్రచారం చేస్తున్నట్లుగా కనిపిస్తుంది. కానీ దేశం ప్రధానంగా ఎదుర్కొంటున్న నిరుద్యోగం, ఉపాధి కల్పన, నానాటికీ పెరుగుతున్న అసమానతలు, రైతు సమస్యలు, ధరల పెరుగుదల, నియంత్రణ, ప్రైవేటీకరణ, అంతర్జాతీయంగా ఎదురవుతున్న సవాళ్లు లాంటి అంశాలు ప్రచారంలో కానరాకపోవడం వాటికి చోటు దక్కకపోవడంతో ఆ సమస్యలకు పరిష్కారం దొరకదేమో అనే ఆందోళన, అనుమానం మేధావులలో కలుగుతుందని భావించాలి. 18వ లోక్‌సభ ఎన్నికల సందర్భంగా దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు చర్చక రాకపోవడం బాధాకరం. గత దశాబ్దకాలంలో దేశంలో నిరుద్యోగం ఎన్నడూ లేనంతగా పెరగడమే కాదు. వివిధ కేంద్ర ప్రభుత్వ రంగశాఖలలో, సంస్థలలో 9 లక్షలకుపైగా ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడంలో కూడా ప్రభుత్వం చొరవ చూపకపోవడం, ఎన్నికలకు ముందు రోజ్‌గార్ మేళాలు నిర్వహించడం సమస్య తీవ్రతను పెంచిందనే చెప్పాలి. గత 45 సంవత్సరాలలో ఎన్నడూ లేనంతగా దేశంలో నిరుద్యోగం పెరిగిందని నేషనల్ స్టాటిస్టికల్ ఆర్గనైజేషన్ చెపుతుందంటే దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రత ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. దేశ జనాభాలో అత్యధిక శాతం ఉన్న యువకులకి ఉపాధి ఉద్యోగాల కల్పనే ప్రధానంగా ఉంటే యువ భారత్‌కి న్యాయం జరుగుతుంది. మరొక ప్రధాన బాధిత వర్గమైన రైతులు, వారి సమస్యలు వారు పండించే పంటలకి కనీస మద్దతు ధరలు లాంటి అంశాలు కూడా ఎన్నికల సందర్భంగా ప్రస్తావనకు రాకపోవడం శోచనీయం. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన మూడుసాగు చట్టాలకి వ్యతిరేకంగా జరిగిన రైతు ఉద్యమం ఆ సందర్భంగా చనిపోయిన 700కుపైగా రైతులు భారత ప్రధాన మంత్రి క్షమాపణలు కనీస మద్దతు ధరకి ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రస్తావన లోక్‌సభ ఎన్నికలలో ప్రస్తావనకి వస్తే రైతు ప్రయోజనాలు కొంత మేరకైనా కాపాడబడతాయనే అభిప్రాయం కలుగుతుంది. ఈ దశాబ్ద కాలంలో రైతు ఆదాయం పెరగలేదు. వారు పండించే పంటలకు కనీస మద్దతు ధర కూడా లభించలేదు. అలాగే మరొక కీలక అంశం దేశంలో అసమానతలు పెద్దఎత్తున పెరగడం, దేశంలో ధనిక పేదల మధ్య అంతరాలు పెరుగుతున్నాయి. ఈ అంతరాలు ఇలానే కొనసాగితే అది ఆర్థిక హింసకి (ఎకనమిక్ వైలెన్స్) దారితీస్తుందని ఆక్స్‌ఫామ్ అనేసంస్థ తన నివేదికలో వెల్లడిచేసింది. 2020లో దేశంలో 102 మంది బిలియనీర్లు ఉంటే 2022నాటికి వారి సంఖ్య 166కి పెరగడమే కాదు ప్రపంచ కుబేరుల జాబితాలో భారత్‌కి చెందిన వారు మూడోస్థానానికి 11వ స్థానానికి ఎగబాకినారు. ఒకవైపు సంపన్నులు పెరగటం మరొకవైపు అసమానతలు పెరగటం ఆందోళన కలిగించే అంశం. కాబట్టి జాతి ఆధారిత కులగణన జరగాలనే అంశం చర్చకు రాకుండా అడ్డుకుంటున్న విధానం మంచిది కాదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. విపరీతంగా పెరిగిపోతున్న ధరలు ప్రైవేటీకరణ కార్పొరేట్ శక్తుల విజృంభణ బయట పల్లకీల మోత ఇంట్లో ఈగల మోతగా ఉన్న విదేశాంగ విధానం ఆందోళన కలిగించేవే. భారత్‌కి సరిహద్దుగా ఉన్న ఏ దేశంతో సఖ్యత కొనసాగించలేకపోవడం సొంత భూభాగాన్ని ఆక్రమిస్తున్నా కాపాడుకోలేకపోవడం, సరిహద్దు దేశాలతో పెరిగిపోతున్న వైషమ్యాలు భారత్ భద్రతపై ప్రభావం చూపిస్తున్న అంశాలు. ఎన్నికల అంశాలుగా మారకపోవడం చర్చ జరగకపోవడం దేశం ప్రయోజనాలను దెబ్బ తీస్తాయని మేధావులు భావిస్తున్నట్లుగా కనిపిస్తుంది. మోడీ అనుసరిస్తున్న ఆర్థిక విధానాలపైన ద్రవ్యోల్బణం నియంత్రణలో వైఫల్యంపైన రూపాయి విలువ పతనంపైన ప్రైవేటీకరణపైన కార్పొరేట్‌లకి ఎర్రతివాచీ పరుస్తున్న వైనం పైన అనేక సందర్భాలలో మాజీ ఆర్.బి.ఐ గవర్నర్ రఘురాం రాజన్, నోబుల్ బహుమతి గ్రహీత అమర్త్యసేన్ అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నప్పటికీ ప్రభుత్వం బేఖాతరు చేస్తుందనే చెప్పాలి. ఒక కీలకమైన ఎన్నికల ఘట్టం జరుగుతున్నప్పుడు దేశ సమస్యలపైన చర్చ జరగాలని, వాటికి పరిష్కారం నాయకులు చూపించాలని సామాన్యులు మేధావులు కోరుకుంటారు. కానీ ఆవిధంగా జరగడం లేదనే ఆవేదనను రాజకీయకోణంలో కాకుండా దేశహిత దృక్కోణంలో చూడాలి అదే ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తుందనేది ఒకనమ్మకం. మంచి వాళ్ల మౌనం మంచిదికాదు అంటారు. దేశం కోసం ప్రజల కోసం వారు గళం విప్పటాన్ని స్వాగతిద్దాం. ●

# కోవాగ్జిన్‌తోనూ దుష్ఫలితాలే!

## బిహెచ్‌యు రీసెర్చి టీమ్ అధ్యయనం




**న్యూఢిల్లీ, మే 16:** కరోనా నివారక ఔషధం కోవాగ్జిన్ తీసుకున్న వారిలోకూడా దుష్ఫలితాలు ఎక్కువ ఉన్నట్లు బెనారస్ హిందూ వర్సిటీ పరిశోధక బృందం వెల్లడించింది. మొత్తం 926 మందిపై నిర్వహించిన అధ్యయనంలో 50శాతం మందికి శ్వాస కోస వ్యాధుల ఇబ్బందులు ఎక్కువ కనిపించాయని తేలింది. తీవ్రస్థాయి దుష్ఫలితాల్లో ఎక్కువగా గుండెపోటు గుల్లియన్ బార్‌సింర్డోమ్: వంటివి కనిపించాయని ఒకశాతం మంది వ్యాక్సిన్‌తీసుకున్నవారిలో ఈ ఫలితాలు వెల్లడి అయ్యాయని రీసెర్చి బృందం ప్రకటించింది. బిబివి 152 వ్యాక్సిన్ దీర్ఘకాలంలో ప్రయోజనాలు భద్రతపరంగా వయోజనులపైనా, యువతపైనా ఈ అధ్యయనం జరిపినట్లు బిహెచ్‌యు రీసెర్చి బృందం ప్రకటించింది. స్ప్రింగర్ నేచర్‌జర్నల్‌లో పరిశోధక నివేదికను ప్రచురించారు.

ఇప్పటికే ఆస్ట్రాజెనెకా వినియోగం వల్ల రక్తం గడ్డకట్టడం, రక్తకణాలు పడిపోవడం వంటివాటిపై ఔషధ ఉత్పత్తి సంస్థ లండన్ కోర్టులో అంగీకరించిన దరిమిలా ఇపుడు కోవాగ్జిన్ వినియోగంపైనా దుష్ఫలితాలు ఉన్నట్లు తేలింది. వ్యాక్సిన్ తీసుకున్నవారిలో మూడో వంతుమందిలో ఈదుష్ఫలితాలున్నట్లు బృందం వెల్లడించింది. సాధారణ రుగ్మతలు, నరాల బలహీనతలు వంటివి ఎక్కువ వెల్లడి అయ్యాయని బిహెచ్‌యు బృందం వెల్లడించింది. అధ్యయనంలో 635 మంది వయోజనులు, 291 మంది యువ జనాభాపైనా నిర్వహించినట్లు నివేదికలోప్రస్తావించారు. టెలిఫోన్‌పైనే వీరందరితోను చర్చలుజరిపారు. అన్ని ప్రశ్నావళితోను వీరినుంచి మొత్తం అభిప్రాయాలను తీసుకున్నారు. ఏడాదిపాటుకొనసాగిన ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమంలో వెలుగులోకి వస్తున్న దుష్ఫలితాలపైనా ఈ సర్వే నిర్వహించినట్లు బిహెచ్‌యు బృందం తెలిపింది. 4.6శాతం మంది మహిళల్లో రుతుక్రమం సమస్యలు కూడా వెలుగుచూసాయి. హైపోథైరాయిడిజమ్ వంటివి 2.7శాతంమందిలోను, 0.6శాతం మంది మరణించడం జరిగింది. వీరిలో నలుగురు మృతి చెందితే ముగ్గురు మహిళలు, ఒక పురుషుడుగా ఉన్నట్లు నివేదిక ఉటంకించింది. మృతిచెందిన నలుగురికీ కూడా డయాబెటిస్ ఉందని, హైపర్ టెన్షన్ ముగ్గురిలో ఉందని వివరించారు. రెండు మరణాలు గుండెపోటు కారణంగాజరిగాయి. కొవిడ్ వ్యాక్సినేషన్ తర్వాత రినో సెరెబ్రల్ మ్యూకోర్మికోసిస్ కారణంగా ఈమరణాలు జరిగినట్లు వెల్లడించారు. నాలుగో మరణం పరంగా చూస్తే ఆ మహిళలో కొన్నిసార్లు అపస్మారకంలోకి వెళ్లినట్లు తేలింది. ఇప్పటివరకూ మరణానికి కారణం తెలియరాలేదు. ఒక్కడోసు తీసుకున్న వారికంటే మూడు డోసులు తీసుకున్నవారిలో ఈ దుష్ఫలితాలు ఎక్కువ వెలుగులోకి వచ్చాయని, రెండుడోసులు కోవాగ్జిన్ తీసుకున్నవారిలో కూడా ఈరిస్క్‌ను గుర్తించినట్లు వివరించింది.

# 'పోల్' పదనిసలు



కాశ్మీర్‌లోని పూంఛ్ జిల్లాలో గురువారం పిడిపి చీఫ్ మెహబూబాముఫ్తీ తరఫున ప్రచారం జరిపిన ఆమె కుమార్తె ఇతిజా ముఫ్తి

## నాలుగు విడతల్లో ఓటరు భాగస్వామ్యం 67%: సిఇసి

**న్యూఢిల్లీ, మే 16:** సార్వత్రిక ఎన్నికల్లో ఇప్పటివరకూ జరిగిననాలుగు విడతల ఎన్నికల్లో 66.95శాతంమంది ఓటుహక్కు వినియోగించుకున్నారని ఎన్నికల సంఘం ప్రకటించింది. ఇప్పటివరకూ 97 కోట్లమంది ఓటర్లలో 45.10 కోట్లమంది పోలింగ్‌లోపాల్గొన్నట్లు తెలిపింది. మిగిలిన మూడు విడతల పోలింగ్‌లోను ఓటర్లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ ఓటుహక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తిచేసింది. నాలుగోదశ ఎన్కిల్లో 69.16శాతం పోలింగ్ నమోదదయిందని, 2019 పార్లమెంటు ఎన్నికలతో పోలిస్తే 3.65శాతం ఎక్కువ ఓటింగ్‌జరిగిందని ఎన్నికల సంఘం స్పష్టంచేసింది. మూడోదశ పోలింగ్‌లో 65.68శాతం నమోదయిందని, అదే 2019 ఎన్నికలతోపోలిస్తే 68.4శాతంగా ఉందని వివరించింది. ఇక రెండోదశ ఎన్నికల్లో ఏప్రిల్ 26వ తేదీ జరిగిన పోలింగ్‌లో గత ఏడాది 69.64శాంతోపోలిస్తే తగ్గింది. 66.71శాతం మాత్రమే నమోదయింది. ఇకమొదటి విడతగా జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో గత ఏడాది కంటే తక్కువ నమోదయింది. గత ఏడాది 69.43శాతం నమోదయితే ఈ సారి 66.శాతం మాత్రమే నమోదయినట్లు ఎన్నికల సంఘంప్రకటించింది.

మిగిలిన మూడుదశల్లోను ఓటర్లలో ఎక్కువ చైతన్యం తెచ్చేందుకు కృషిచేస్తున్నామనిరాష్ట్రాల ముఖ్య ఎన్నికల అధికారులు ఓటర్లలో చైతన్యకార్యక్రమాన్ని మరింతగాపెంచాలని కోరారు. మొత్తం నాలుగుదశల్లో ఇప్పటివరకూ 23 రాష్ట్రాలు కేంద్రపాలితప్రాంతాల్లో 379 స్థానాలకు పోలింగ్ పూర్తయింది.ఇక ఎక్కువ మంది ఓటర్లు రావడంపై సిఇసి రాజీవ్‌కుమార్‌మాట్లాడుతూ భారతీయ ఓటర్లు ప్రపంచంలో ఎక్కడ ఉన్నా సరే వస్తుండటం శుభసూచకమన్నారు. ఇదే భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు పట్టుకొమ్మవంటిదన్నారు. భారీ సంఖ్యలో ఓటర్లు తరలివచ్చి తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తిచేసారు. బ్యాంకులు, పోస్టాఫీసులు, ప్రైవేటు సంస్థలు, టెలికాం ప్లాట్‌ఫారాలపైనా ఓటర్లలో చైతన్యం తెచ్చేందుకు విస్తృతప్రచారం జరుగుతున్నదనిచెప్పారు.

## సిఎం షిండే లగేజిని తనిఖీచేసిన ఎన్నికల అధికారులు

**ముంబయి, మే 16:** మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్‌షిండే లగేజిని ఎన్నికల సంఘం అధికారులుతనిఖీలుచేసారు. హెలికాప్టర్‌లో ఆయన వెంట తెచ్చిన సూట్‌కేసులు, బ్యాగ్‌లను తెరిచి చెక్‌చేసారు. మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాలో ఈసంఘటన జరిగింది. శివసేన అభ్యర్థి ప్రస్తుత ఎంపి హేమంత్ గాడ్సేకు మద్దతుగా ఎన్నికల ప్రచారంకోసం సీఎం ఏక్‌నాథ్‌షిండే గురువారం నాసిక్‌లోని పంచవటికి హెలికాప్టర్‌లోచేరుకున్నారు. ఈ సందర్భంగా ఇసి అధికారులు ఆయన లగేజిని తనిఖీచేసారు. కాగా సీఎం ఏక్‌నాథ్‌షిండే హెలికాప్టర్లలో బ్యాగులు తీసుకెళుతున్నారని శివసేన ఎంపి సంజయ్‌రౌత్ ఆరోపించారు. ప్రజలమద్దతు తమకే ఉందనిచెప్పుకుంటున్న ఆయనకు ఓటర్లనుప్రలోభ పెట్టడానికి డబ్బు ఎందుకు అవసరం అని ప్రశ్నించారు. తమ హెలికాప్టర్లను తనిఖీచేసే సమయం ఎన్నికల అధికారులకు ఉందికానీ ఈ వ్యక్తులపై ఎలాంటి చర్యలు తీసుకోరని సోషల్‌మీడియాలో పోసు పెట్టారు. అలాగే సిఎం షిండే సిబ్బంది హెలికాప్టర్లనుంచి సూట్‌కేసులు, బ్యాగులు తీసుకెళు తున్న విడియోక్లిప్‌ను కూడా షేర్‌చేసారు. దీనితో గురువారం ఇసిఅధికారులు షిండే లగేజిని తనిఖీచేసారు.

## బిజెపి హయాంలో సంపన్నులకే రుణమాఫీ: ప్రియాంక



**రాయ్‌బరేలి,మే 16:** ఛత్తీస్‌ఘడ్, రాజస్థాన్ సహా మేం అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో రైతు రుణాలను మాఫీ చేశామని కానీ కాషాయ పాలకులు ఏంచేశారో ప్రజలు గమనించాలని కాంగ్రెస్‌ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ అన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలోభాగంగా యుపిలో ప్రియాంక ఎన్నికల సభల్లోమాట్లాడారు. తాము రైతుల రుణాలు మాఫీచేస్తే కాషాయ పాలకులు సంపన్నుల రుణాలు మాఫీచేసారని చెప్పారు. ఆవుల గురించి బిజెపినేతలు మాట్లాడుతుంటారని, కానీ గోశాలల్లో గోవుల పరిస్థితి దయనీయంగా ఉందని ఆమె ఆందోళన వ్యక్తంచేసారు. మోడీ సర్కారు బడా పారిశ్రామికవేత్తల సంక్షేమంకోసమే పనిచేస్తున్నదని, మతపరమైన రిజర్వేషన్లు తెచ్చేందుకు తహతహలాడుతోందని రాజ్యాంగం రద్దు ఏకైక లక్ష్యంగా పనిచేస్తోందని అందుకే అబ్‌కీబార్ చార్‌సౌపార్ అంటూ నినాదాలు గుప్పిస్తోందని ప్రియాంక మండిపడ్డారు. యుపిలోని అమేథి, రాయ్‌బరేలి నియోజకవర్గాలపైనే ఇపుడు గాంధీ కుటుంబం ఎక్కువ దృష్టిసారించింది. అమేథిలో కాంగ్రెస్ విదేయుడు కిశోరిలాల్‌శర్మ విజయంకోసం ప్రియాంకగాంధీ అనేకర్యాలీల్లోఇప్పటికే పాల్గొనిమోడీ, యోగి పాలనపై ధ్వజమెత్తారు. అలాగే రాయ్‌బరేలిలోకూడా ఆమె తన సోదరుడు రాహుల్ విజయం కోసం అవిరళ కృషిచేస్తున్నారు.

## మోడీకి ఎంతో సాయం చేసా: శరద్‌పవార్



**ముంబయి, మే 16:** సంక్షోభం సమయంలో నరేంద్రమోడీకి తాను ఎంతో సాయం చేసానని అలాంటి తనపైనే ఇపుడుమోడీ విమర్శలు చేస్తున్నారని ఎన్సీపీ అధినేత శరద్‌పవార్ వ్యాఖ్యానించారు. ఎన్సీపీఎస్పీ అధినేత పవార్ మోడీ తనపై చేసినవ్యాఖ్యలను తిప్పికొట్టారు. ఇపుడు నరేంద్రమోడీ ఏం మాట్లాడినా తాను పట్టించుకోనని అన్నారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా శరద్‌పవార్‌ను ప్రధానిమోడీ పరోక్షంగా విమర్శించారు. కేంద్ర వ్యవసాయ మంత్రిగా ఉన్నపుడు రైతులకోసం ఆయన ఏమీచేయలేదన్నారు. అందుకే రైతులు కష్టాల్లో ఉన్నారన్నారు. ఈవ్యాఖ్యలపై పవార్‌స్పందిస్తూ తాను కేంద్ర వ్యవసాయ మంత్రిగా ఉన్నపుడు అప్పటి గుజరాత్ ముఖ్యమంత్రి నేటిప్రధాని అయిన మోడీకి చాలా సాయం చేసానని తెలిపాడు. ఆయన వ్యవసాయ రంగం సమస్యలతో నాదగ్గరకు వచ్చేవారని నన్ను గుజరాత్‌కు కూడా తీసుకెళ్లారని, ఒకసారి ఆయన ఇజ్రాయెల్‌ను సందర్శించాలనుకున్నారు. నేను ఆయననుఅక్కడికి కూడా తీసుకెళ్లానని, ఇపుడు నరేంద్రమోడీ ఏం మాట్లాడినా నేను పట్టించుకోనని పవార్ అన్నారు.

## ఇద్దరు టిఎంసి అభ్యర్థుల నామినేషన్లు రద్దుచేయాలి

**బెంగాల్‌లో బిజెపి నిరసనలు**

**కోల్‌కత్తా, మే 16:** పశ్చిమబెంగాల్‌లో ఒక సిట్టింగ్ ఎంపి సహా ఇద్దరు తృణమూల్ కాంగ్రెస్ అభ్యర్థుల నామినేషన్లను రద్దుచేయాల్సిందేనని భారతీయ జనతాపార్టీ డిమాండ్‌చేస్తోంది. వారినామినేషన్ పత్రాల్లో తీవ్రమైన లోపాలున్నాయని రాష్ట్ర బిజెపి ఎన్నికల కమిషన్‌ని ఆశ్రయించింది. బిజెపి పశ్చిమబెంగాల్‌ప్రధానకార్యదర్శి జగన్నాథ్‌ఛటోపాధ్యాయ మీడియాతో మాట్లాడుతూ కోల్‌కత్తా దక్షిణ్‌నుంచి టిఎంసి అభ్యర్థి సిట్టింగ్ ఎంపి మాలారాయ్ ఎంపిగానేకాకుండా కోల్‌కత్తామున్సిపల్ కార్పొరేషన్‌ఛైర్‌పర్సన్‌గా కూడా ఉన్నారని లాభదాయకమైనదిగాపరిగణించే ఆపదవికి రాజీనామా చేయకుండానే ఆమె ఈసారి నామినేషన్ వేసారని ఛటోపాధ్యాయ ఆరోపించారు. ఉత్తర 24 పరగణాల జిల్లాలోని బసిర్హట్ స్థానంనుంచి పోటీచేస్తున్న హాజీ నూరుల్ ఇస్లాం నామినేషన్‌కూడా రద్దుచేయాలని బిజెపి డిమాండ్‌చేస్తోంది. ఇదేనియోజకవర్గంనుంచి టిఎంసి ఎంపిగా 2009నుంచి 2014వరకూపనిచేసారు. నామినేషన్‌దాఖలుచేసే వారెవరైనా గతంలోప్రభుత్వ, శాసనసభ పార్లమెంటరీ హోదాలోఉన్నట్లయితే తమ నామినేషన్‌తోపాటుగత పదిసంవత్సరాలకుసంబంధించి ప్రభుత్వం నుంచి నోడ్యూ సర్టిఫికేట్‌అందించాలి. కాని నూరుల్ ఇస్లాం ఆ సరిఫ్టిఫికేట్ ఇవ్వలేదని బెంగాల్ బిజెపి కార్యదర్శి జగన్నాథ్‌ఛటోపాధ్యాయ అభ్యంతరాలు వ్యక్తంచేసారు. బీర్భూమ్ నియోజకవర్గానికి తమ మొదటి అభ్యర్థి మాజీ ఐపిఎస్ అధికారి దేబాసిస్‌ధర్‌నామినేషన్‌ను ఇదేకారణంతో రద్దుచేసారని ఛటోపాధ్యాయ గుర్తుచేసారు. దీనితో తాము అభ్యర్థిని మార్చాల్సి వచ్చిందన్నారు. రాయ్ ఇస్లాం నామినేషన్లలో ఈలోపాలను ఎత్తిచూపుతూ ఇప్పటికే ఈసీని ఆశ్రయించామని ఈ విషయంలో సుప్రీంకోర్టు సహా ఎంతవరకూ అయినా వెళతామని ఆయన స్పష్టంచేసారు.



## చార్‌ధామ్ యాత్రికులకు రిజిష్ట్రేషన్ తప్పనిసరి


### బోర్డు నిబంధనలు జారీ

**డెహ్రాడూన్, మే 16:** ఇతర ప్రాంతాలనుంచి వస్తున్న చార్‌ధామ్ యాత్రీకులు విధిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఉత్తరాఖండ్‌ప్రభుత్వం ప్రకటించింది. రిజిస్ట్రేషన్ లేకుండా ఏ ఒక్కరినీ అనుమతించబోమని ప్రభుత్వ యంత్రాంగం స్పష్టంచేసింది. గత ఏడాదికంటే ఈసారి మరింతగా చార్‌ధామ్ యాత్రీకులు వచ్చే అవకాశాలున్నాయని అందువల్ల కొత్తగా మరిన్ని ఏర్పాట్లు చేసామన్నారు. ఈసారి వచ్చే ప్రయాణికులు, యాత్రీకులు మొత్తం ముందుగా కౌంటర్లవద్ద రిజిస్ట్రేషన్‌చేయించుకోవాలని కోరారు. దేశవ్యాప్తంగా దినపత్రికల్లో కూడా ప్రకటనలు ఇస్తున్నామని, ఆన్‌లైన్‌లో కూడా విస్తృతప్రచారం చేస్తూయాత్రీకులకు మరింత అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఆన్‌లైన్ లేదా కౌంటర్ల వద్ద రిజిస్ట్రేషన్‌లవల్ల నాలుగు మందిరాలవద్ద రద్దీ పేరుకునిపోదని తొక్కిసలాటలు ఉండవని అందువల్ల భక్తులకు ఉత్తమరీతిలో దర్శనం కలుగుతుందని అన్నారు. బోర్డర్ రోడ్ ఆర్గనైజేషన్ కూడా జోషిమఠ్‌ప్రాంతంలో నిరంతరం బసచేసి పరిస్థితిని పర్యవేక్షిస్తుందని అన్నారు.

# మళ్లీ రాగానే ఉచిత విద్యుత్

## అధికార బిజెడి పార్టీ నిర్ణయం

### జగన్నాథుని ఆశీస్సులతో నవీన్ మళ్లీ అధికారంలోకి: పాండ్యన్



**భువనేశ్వర్, మే 16:** నవీన్‌పట్నాయక్ సారథ్యంలోని బిజెడి పార్టీ అధికారంలోకి రాగానే ఒడిశా ప్రజలకు ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేస్తామని ఆ పార్టీ ప్రకటించింది. నవీన్ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయగానే.. ఈ ఉచిత విద్యుత్‌పై తొలి ఉత్తర్వులు జారీ చేస్తారని పేర్కొంది. ఈ మేరకు నవీన్‌పట్నాయక్ సన్నిహితుడు వికె పాండ్యన్ వెల్లడించారు.

జూన్ 9న ఆ దేవదేవుడు జగన్నాథస్వామి, ప్రజల ఆశీర్వాదంతో నవీన్‌పట్నాయక్ ఆరోసారి ఒడిశా ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తారన్నారు. ఈ ఉచిత విద్యుత్ వల్ల ఒడిశాలోని 90 శాతం మంది ప్రజలకు లబ్ధి చేకూరుతుందని చెప్పారు. దేవగఢ్ జిల్లాలో సిఎం నవీన్ పట్నాయక్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం నవీన్, తనకు మధ్య జరిగిన సంభాషణకు సంబంధించిన విడియోను పాండ్యన్ సోషల్ మీడియాలో షేర్ చేశారు.

ఇక బిజెడి తనఎన్నికల మేనిఫెస్టోలో.. రాష్ట్రంలో అన్ని గృహాలకు 100 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని స్పష్టం చేసింది. అలాగే 100 నుంచి 150 యూనిట్ల విద్యుత్ వాడకం ఉంటే.. అందులో 50 యూనిట్లు ఉచితమని పేర్కొన్నది. వీటివల్ల గ్రామీణ ప్రాంత వాసులు లబ్ధి పొందుతారని పార్టీ మేనిఫెస్టోలో పేర్కొంది.

అలాగే పట్టణ ప్రాంతంలోని గృహ వినియోగదారులకు సైతం అందువల్ల ప్రయోజనం కలుగుతుందని పేర్కొంది. ఇక రైతులకు సైతం ఉచిత విద్యుత్ అందిస్తామంది. ముఖ్యంగా పశ్చిమ ఒడిశా వాసులకు ఈ ఉచిత విద్యుత్ మరింత ప్రయోజనం కలుగుతుందని బిజెడి తన మేనిఫెస్టోలో ప్రకటించిన సంగతి తెలిసిందే.

సార్వత్రిక ఎన్నికలతోపాటు ఒడిశా అసెంబ్లీకి సైతం ఎన్నికలు జరుగుతున్నాయి. ఆ రాష్ట్ర అసెంబ్లీకి మూడు విడతలుగా ఎన్నికలు జరుగుతున్నాయి. ఇప్పటికే ఈ నెల 13న తొలిదశ పోలింగ్ జరిగింది. మరోవైపు ఒడిశాలో అధికారాన్ని చేపట్టేందుకు బిజెపి వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. అయితే ఒడిశా ప్రజలు ఏ పార్టీకి పట్టం కట్టారనేది తెలియాలంటే జూన్ 4వ తేదీ వరకు ఆగాల్సిందే.

# స్లోవేకియా ప్రధానికి తప్పిన ప్రాణాపాయ ముప్పు!



**ప్రాగ్(స్లోవేకియా), మే 16:** స్లోవేకియా ప్రధాన మంత్రి రాబర్ట్ ఫికోపై ఓ దుండగుడు కాల్పులు జరిపిన విషయం తెలిసిందే.తీవ్రంగా గాయపడ్డ ఆయన ప్రస్తుతం కోలుకుంటున్నారు. దుండగుడి కాల్పుల్లో తీవ్రంగా గాయపడిన స్లోవేకియా ప్రధానమంత్రి రాబర్ట్ ఫికోకు ప్రాణాపాయ ముప్పు తప్పినట్లు ఉపప్రధాని టోమస్ తారాబా వెల్లడించారు. వైద్యుల నిరంతర పర్యవేక్షణ కొనసాగుతున్నట్లు తెలిపారు. హాండ్లోవా పట్టణంలో బుధవారం మధ్యాహ్నం ఆయనపై కాల్పులు జరిగిన విషయం తెలిసిందే. మొత్తం నాలుగు రౌండ్ల కాల్పులు చోటు చేసుకున్నాయి. దీంతో ఆయన కడుపలో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే ఆయన్ను బన్‌స్కా బైస్ట్రికాలోని ఓ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. దీన్ని పిరికిపందల చర్యగా అభివర్ణిస్తూ తీవ్రంగా ఖండించారు. పికో త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. స్లోవేకియా ప్రజలకు భారత్ మద్దతుగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఫికో 1964లో అప్పటి చెకోస్లోవేకియాలో జన్మిం చారు. డెమోక్రటిక్ లెఫ్ట్ పార్టీ తరఫున 1992లో తొలిసారి స్లోవేకియా పార్లమెంట్‌కు ఎన్నికయ్యారు. 1999లో స్లోవేక్ సోషల్ డెమోక్రసీ పార్టీకి ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరిం చారు. 2006లో స్మెర్ పార్టీ విజయంతో ఆయన ప్రధాని బాధ్యతలు చేపట్టారు. 2010లో అధికారం కోల్పోయి ప్రతిపక్ష నేతగా మారారు. 2012లో అప్పటి ప్రధాని ఇవేటా రాడి కోవాపై పెట్టిన అవిశ్వాస తీర్మానంనెగ్గడంతో రాజకీయాల్లో పికో ప్రాబల్యం నిరూపితమైంది. అనంతరం జరిగిన ఎన్నికల్లో ఆయన భారీ విజయం సాధించారు. 2014లో అధ్యక్ష పదవికి ఫికో పోటీ చేశారు. రాజకీయ ప్రత్యర్థి అండ్రెజ్ కిస్కా చేతిలో ఓడిపోయారు. 2018లో అర్థంతరంగా ప్రధాని పదవికి రాజీనామా చేయాల్సివచ్చింది. తీవ్ర ఆరోపణలు రావడంతో అప్పటి ఉప ప్రధాని పీటర్ పెల్లెగ్రినికి బాధ్యతలు అప్పగించారు. 2023లో జరిగిన ఎన్నికల్లో ఫికో తిరిగి ప్రధాని పదవి దక్కించుకున్నారు.

## కాంగ్రెస్ సీనియర్‌నేత కమలా బేనివాల్ కన్నుమూత



**జైపూర్, మే 16:** కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు గుజరాత్ మాజీ గవర్నర్ కమలా బేనీవాల్ కన్నుమూసారు. ఆమె వయసు 97 సంవత్సరాలు. కొంతకాలంగా వృద్ధాప్య సంబంధిత సమస్యలు అనారోగ్యంతో బాధపడుతున్న బేనీవాల్ జైపూర్‌లోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్సపొందుతూ బుధవారం తుదిశ్వాస విడిచారు. ఆమె అంత్యక్రియలు గురువారమే నిర్వహించారు.

బేనివాల్ ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. రాజస్థాన్ ఉపముఖ్యమంత్రిగా కూడా పనిచేసారు. కాంగ్రెస్‌లో పలు పదవుల్లో కొనసాగారు. గుజరాత్‌తోపాటు త్రిపుర, మిజోరమ్ గవర్నర్‌గా కూడా విధులు నిర్వర్తించారు.

# 72 గంటలు.. రూ.కోట్లల్లో నోట్లగుట్టలు

**ముంబయి,మే 16:** పన్ను ఎగవేత ఆరోపణ ఆదాయపన్ను విభాగం జరిపిన సోదాల్లో లెక్కలోకి రాని కోట్లాది రూపాయల సొత్తు బయటపడింది.సార్వత్రిక ఎన్నికల వేళ, మహారాష్ట్రలో నోట్ల కట్టల గుట్టలు వెలుగు చూశాయి. మూడు రోజులపాటు జరిపినసోదాల్లో రూ.170 కోట్ల విలువైన సొత్తును ఆదాయపన్ను విభాగం స్వాధీనం చేసుకుంది. అందులో 8కేజీల బంగారం,రూ.14కోట్ల నగదు ఉందని అధికారిక వర్గాలు వెల్లడించాయి. పన్ను ఎగవేతకు సంబంధించిన ఆరోపణలతో నాందేడ్‌లోని ఆర్థిక లావాదేవీలు జరిపే సంస్థలపై ఈ సోదాలు జరిగాయని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. పుణె,నాసిక్,నాగ్‌పుర్,పర్భని, ఛత్రపతి, శంభాజీనగర్, నాందేడ్‌కు చెందిన ఆదాయపన్ను విభాగం అధికారులు సంయుక్తంగా ఈతనిఖీలు చేపట్టారు. 25 వాహనాల్లో వచ్చినవారు మే 10 నుంచి మే 12 వరకు ఆయా సంస్థలకు చెందిన పలు కార్యాలయాలతో పాటు యాజమాన్యానికి చెందిన వ్యక్తిగత నివాసాల్లోనూ సోదాలు చేశారు. నాందేడ్‌లో ఈ స్థాయిలో రైడ్స్ జరగడం ఇదే తొలిసారి. ఈ క్రమంలో కోట్ల రూపాయిల సంపదను గుర్తించారు. దాంతో నిందితులపై అధకారులు తదుపరి చర్యలను ప్రారంభించారు. ఇదిలా ఉంటే.. దొరికిన సొమ్మును లెక్కించడానికి 14 గంటల సమయం పట్టినట్లు సమాచారం. బస్తాలోలన ఉన్న డబ్బును బయటకు తీస్తున్న దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి.

# యుద్ధంపై చర్చలకు సిద్ధమే..

## మా ప్రయోజనాలనూ పరిగణనలోకి తీసుకోవాలి:రష్యా అధ్యక్షుడు పుతిన్



**కీవ్, మే 16:** ఉక్రెయిన్‌తో యుద్ధంపై చర్చలు జరిపేందుకు తాము సిద్ధంగానే ఉన్నామని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అన్నారు. ఆ సంప్రదింపుల్లో తమ దేశ ప్రయోజనాలనూ తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలని పేర్కొన్నారు. పుతిన్ గురువారం నుంచి రెండు రోజులపాటు చైనాలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో చైనాకు చెందిన ఓ వార్తాసంస్థతో ఆయన ముఖాముఖి మాట్లాడారు. 'యుద్ధం గురించి చర్చలు జరిపేందుకు మేమెప్పుడూ నిరాకరించలేదు. ప్రస్తుత ఘర్షణకు శాంతియుత మార్గాల్లో సమగ్ర, సుస్థిర పరిష్కారాన్ని మేం కోరుకుంటున్నాం. ఉక్రెయిన్ విషయంపై సంప్రదింపులకు మేం సిద్ధం. కానీ ఆ చర్చల్లో–మాతో సహా అన్ని భాగస్వామ్య దేశాల ప్రయోజనాలను తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలి' అని పుతిన్ పేర్కొన్నారు. తమ దేశ ప్రదేశిక సమగ్రతను పునరుద్ధరించడం, రష్యా బలగాల ఉపసంహరణ, ఖైదీల విడుదల, ఘర్షణకు బాధ్యులెవరో తేల్చేందుకు ట్రైబ్యునల్ ఏర్పాటు వంటి అంశాలు రష్యాతో యుద్ధంపై చర్చల ఎజెండాలో ఉండాలని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ పట్టుపడుతున్న సంగతి గమనార్హం.

**జెలెన్‌స్కీ విదేశీ పర్యటనలన్నీ వాయిదా**

ఈశాన్య ఉక్రెయిన్‌లోని ఖర్కీవ్ ప్రాంతంలో రష్యా దూకుడు పెంచిన నేపథ్యంలో జెలెన్‌స్కీ కీలక నిర్ణయం తీసుకున్నారు. స్పెయిన్, పోర్చుగల్ సహా మరికొన్ని దేశాలకు రాబోయే కొన్ని రోజుల్లో తానుచేపట్టాల్సిన పర్యటనలను వాయిదావేసుకున్నారు. వారం రోజులుగా రష్యా దాడుల ఉద్ధృతి పెరగడంతో ఖర్కీవ్ నుంచి దాదాపు 8వేలమంది వలస బాట పట్టిన సంగతి గమనార్హం.

**ఉక్రెయిన్‌కు 200 కోట్ల డాలర్ల ఆయుధ ప్యాకేజీ ప్రకటించిన అమెరికా**

ఉక్రెయిన్‌కు అమెరికా 200 కోట్ల డాలర్ల ఆయుధ ప్యాకేజీ అందించనుంది. ఉక్రెయిన్ పర్యటనలో ఉన్న అగ్రరాజ్య విదేశాంగ మంత్రి అంటోనీ బ్లింకెన్ బుధవారం ఈ మేరకు ప్రకటన చేశారు. అయితే ఈ ప్యాకెజీలో దాదాపు 160 కోట్ల డాలర్ల వరకు.. అమెరికా ఇప్పటికే కేటాయించిన 6 వేలకోట్ల డాలర్ల ప్యాకేజీ నుంచి రానున్నాయి. ఉక్రెయిన్ పర్యటనలో ఉన్న బ్లింకెన్ తాజాగా కీవ్ సరిహద్దుల్లోని డ్రోన్ తయారీ కేంద్రాన్ని సందర్శించారు.

**16 మంది శ్రీలంక మాజీ సైనికుల మృతి**

రష్యా, ఉక్రెయిన్‌మధ్య జరుగుతున్న యుద్ధంలో ఇప్పటిరకు తమ దేశ మాజీ సైనికులు 16 మంది మరణించారని శ్రీలంక రక్షణ శాఖ బుధవారం వెల్లడించింది. ఇంకా 288 మంది లంక మాజీ సైనిక సిబ్బంది ప్రస్తుతం అక్కడి యుద్ధంలో (ఇరు దేశాల తరఫున) పోరాడుతున్నారని పేర్కొంది. వారిని సురక్షితంగా స్వదేశానికి రప్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపింది. విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ కొన్ని మోసపూరిత ఏజెన్సీలు వారిని యుద్ధరంగంలోకి పంపించాయని ఆరోపించింది. రమేశ్ అనే భారతీయ ఏజెంట్ సహా పలువురు శ్రీలంక ఏజెంట్ల పాత్ర ఇందులో ఉందని పేర్కొంది.

# స్వాతి మలివాల్ ఇంటికి ఢిల్లీ పోలీస్ బృందం

**న్యూఢిల్లీ, మే 16:** ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ సహాయకుడు తనపై దాడిచేసాడన్న ఎంపి స్వాతి మలివాల్ ఇంటికి విచారణ నిమిత్తం ఢిల్లీపోలీసుల బృందం వెల్లింది. అదనపు కమిషనర్ ర్యాంకు అధికారి రాజ్యసభ ఎంపి నివాసానికి వెళ్లిసంఘటనకు సంబంధించిన వివరాలను రాబట్టేందుకు యత్నించింది. మూడురోజులక్రితమే స్వాతి మలివాల్ సివిల్‌లైన్స్ పోలీస్ స్టేషన్‌కువెళ్లి కేజ్రీవాల్ వ్యక్తిగత సిబ్బంది తనపై దాడిచేసాడని, ముఖ్యమంత్రి అదికారిక నివాసంలోనే ఇలా జరిగిందని ఫిర్యాదుచేసారని పోలీస్ అధికారులు తెలిపారు. అయితే ముందస్తుగా ఎలాంటి లిఖిత పూర్వక ఫిర్యాదు ఇవ్వలేదని స్పష్టంచేసారు. జాతీయ



మహిళా హక్కుల కమిషన్ కేజ్రీవాల్ సిబ్బంది భిభవ్ కుమార్‌పై చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. స్వాతి మలివాల్ ఆరోపణల దృష్ట్యా బిభవ్‌కుమార్‌కు సమన్లు జారీచేసి శుక్రవారం ఉదయం 11 గంటలకల్లా హాజరు కావాలని ఆదేశించింది.

స్వాతి మలివాల్‌పై దాడిచేసిన మాట వాస్తవమేనని ఆప్‌నాయకుడు సంజయ్ సింగ్‌కూడా మలివాల్‌కు మద్దతుగా నిలిచారు. ఆమెపై దాడినిఆయన తీవ్రంగా ఖండించారు.

# 18 నుండి వేదాద్రి యోగానంద లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు




బ్రహ్మోత్సవాల గోడపత్రిక, ఆహ్వాన కరదీపికలను ఆవిష్కరిస్తున్న ఇఓ శివవరపు హేమలతదేవి, ఆలయ సిబ్బంది

**జగ్గయ్యపేట, మే 16, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం వేదాద్రి శ్రీయోగానంద లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో ఈనెల 18 నుండి 25వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించేందుకు సన్నద్ధం అయినట్లు ఇఓ శివవరపు హేమలతదేవి తెలిపారు. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ విఎల్ ఇందిరాదత్తు ఆధ్వర్యంలో నిర్వహించే ఈమహోత్సవాలకు సంబంధించిన గోడపత్రిక, ఆహ్వాన కరదీపికలను ట్రస్టీవారి తరపున రామ్‌ప్రసాద్ సమక్షంలో ఇఓ శివవరపు హేమలతదేవి ఆవిష్కరించారు. ఈనెల 22వ తేదీ రాత్రి గం.12లకు స్వామివారి కళ్యాణ మహోత్సవం జరుగుతుందని తెలిపారు. కొండపైన వేంచేసివున్న జ్వాలా నరసింహస్వామి వారి సన్నిధిని చేరుకునేందుకు ఇటీవల కొండపైకి ఘాట్‌రోడ్ నిర్మాణంచేసినట్లు వెల్లడించారు. హైదరాబాద్‌కు చెందిన నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ హెచ్‌బిసిఆర్ అండ్ పిబిసిఆర్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ మెడికల్ ఆంకాలజీ డాక్టర్ యు శ్రీహరి దంపతులు వితరణతో ఘాట్ రోడ్డు నిర్మాణం జరిగిందన్నారు.

**విశ్వవైద్యుడు శ్రీలక్ష్మీనారసింహుడు :** సుప్రసిద్ధ వేదాద్రి శ్రీలక్ష్మీ నరసింహస్వామి క్షేత్రం మహాపుణ్య క్షేత్రం. సర్వాంగ సుందరంగా అలంకరించిన కళ్యాణ మండపంలో శ్రీస్వామివారి తిరుకళ్యాణ మహోత్సవం నిర్వహించేందుకు ఆలయ కార్యనిర్వహణాధికారి అన్నిఏర్పాట్లు పూర్తి చేశారు. ఇక స్థలపురాణం ప్రకారం ప్రశాంతతకు మారుపేరుగా ప్రముఖ పాంచనారసింహక్షేత్రాలలో వేదాద్రి ఒకటి. విశ్వవైద్యునిగా భక్తుల ఆరాధనలు పొందుతున్న ఈక్షేత్రంలో నృసింహస్వామి ఐదురూపాల్లో అవతరించి యోగానంద లక్ష్మీనరసింహస్వామిగా పూజలు అందుకుంటున్నారు. పవిత్ర కృష్ణవేణి నదికి అభిముఖంగా వున్నఈక్షేత్రం ప్రశాంతతకు నిలయంగా భాసిల్లుతోంది. విజయవాడ హైదరాబాదు ప్రధాన రహదారిలో చిల్లకల్లు కూడలికి పదికిలో మీటర్లదూరంలోవుంది. ఈక్షేత్రమునకు పౌరాణిక ప్రాశశ్చతవుంది. ఈఆలయమునకు ప్రాకారాదులు దాదాపు 800-900 సంవత్సరములకు పూర్వం రెడ్డిరాజులు నిర్మించారు. ఉదారులైన దయాశీలురైన దైవచింతన కలిగినవారి పోషణలో ఆలయము సకల వైభవములతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దబడి సర్వతో ముఖాభివృద్ధి చెందుతున్నది. ఈక్షేత్రమును కవిత్రమములో ఒకరైన ఎర్రాప్రగడ, కవిసార్వభౌముడైనశ్రీనాధుడు మొదలైన మహాకవులు, నారాయణ తీర్థులువంటి ప్రముఖ వాగ్గేయకారులు దర్శించి కృతార్థులైనారు. ఈ దేవస్థానానికి ముక్త్యాల మాజీ సంస్థానాధీశులు వంశపారంపర్య ధర్మకర్తలు. ఈపుణ్యక్షేత్రానికి భక్తులు ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని అన్ని ప్రాంతాలనుండి వచ్చి దర్శించి కృతార్థులవుతున్నారు.

ఆలయంలో రోజుల తరబడి వేచివుండి ప్రదిక్షణములుచేసి శ్రీవారిని సేవించి, భజించి, శారీరక, మానసిక రుగ్మతల నుండి గ్రహ సంబంధ బాధల నుండి విముక్తులై భక్తులు ధన్యులవుతున్నారు.

స్వామివారి కృపతో సంతానంలేనివారు సంతతి పొందుతున్నారు. పావన కృష్ణవేణమ్మ, కొండగాలి, ఏటిగాలి ప్రశాంత వాతావరణంలో భక్తులు నిరంతర భజనతో ఎంతటి దీర్ఘకాల శారీరక , మానసిక, రుగ్మతలనైనా మటుమాయం కావటం ఈక్షేత్రంలోని మహత్తుగా భక్తులు విశ్వశిస్తారు. యాత్రికులు బసచేసేందుకు వీలుగా దేవాలయ ప్రాంగణంలో వసతి అవకాశంవుంది.

# వారణాసిలో మోడీపై వృద్ధ చిరువ్యాపారి పోటీ

**వారణాసి, మే 16:** ప్రధాని నరేంద్రమోడీపై వారణాసిలో ఓ వృద్ధుడు ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తున్నాడు. ఆయనపేరు రామ్‌కుమార్ వైద్య. మధ్యప్రదేశ్‌లోని దతియా జిల్లా ఉందర్‌ఘడ్ నివాసి అయిన వైద్య చిన్న కిరాణ దుకాణం నడుపుకుంటాడు. మోడీపై పోటీచేసేందుకు నామినేషన్ టైమ్‌లో 25 వేల రూపాయల నాణేలతో నామినేషన్ పత్రాలు కొనుగోలుచేసి అధికారులకు తలనొప్పి రప్పించాడు. చుట్టుపక్కలప్రాంతాల్లో చురాన్ బుదియా అమ్ముతూ వేలల్లో నాణేలను పోగేసి వాటినే ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు సమర్పించారు. వాటినిచూసి వాళ్ళ కంగుతిని తల్లకిందులయి నాణేలను లెక్కించారు. వారణాసిలో నా మినేషన్ కోసం 550 కిలో మీటర్లు ప్రయాణించి మరీ వారణాసి వచ్చాడు. ప్రతిపాద కులుగా వారణాసిలోని కొందరు ఆటోడ్రైవర్లు సంత కాలు చేసారు. ఎన్నికల బరిలో దిగడం ఆయనకు కొత్తేమీ కాదు. కౌన్సిలర్ నుంచి ఎమ్మెల్యే దాకా పలు ఎన్నికల్లో పోటీచేసారు. ఈసారి పార్ల మెంటు స్థానం మార్చి మోడీపై పోటీకి దిగారు. వారణాసి ప్రజల సమస్యలను పార్ల మెంటులో లేవనెత్తేందుకే తాను ఇక్కడినుంచి పోటీ చేస్తున్నట్లు చెప్పాడు. ప్రధాని అయినాసరే గట్టి పోటీ ఇస్తానని చెప్పాడు. మిమిక్రీ కళాకారుడు శ్యామ్‌రంగీలా కూడా వారణాసిలో మోడీపై ఇండిపెండెంట్‌గా రంగంలోకి దిగారు. కానీ ఆయన నామి నేషన్‌ను తిరస్కరించారు. కాంగ్రెస్‌నుంచి ఎప్పటిలాగే అజయ్‌రాయ్ బరిలో నిలిచారు. జూన్ 1న వారణాసిలో పోలింగ్ జరుగుతుంది.

# విష్ణుజిత్ ఇన్‌ఫ్రా డెవలపర్స్‌తో అద్దె ఒప్పందం రద్దు

## ఆర్మూర్‌లో జీవన్‌రెడ్డి మాల్ స్వాధీనం

## హైకోర్టు ఉత్తర్వుల మేరకే : టిఎస్‌ఆర్టీసీ

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త :** హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం బకాయిలను చెల్లించనందున విష్ణుజిత్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో యాజమాన్యం చేసుకున్న అద్దె ఒప్పందాన్ని రద్దు చేసుకున్నట్లు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్‌ఆర్టీసీ) యాజమాన్యం ప్రకటించింది. నిజామాబాద్ జిల్లా ఆర్మూరు బస్‌స్టేషన్ సమీపంలోని ఆర్టీసీ స్థలంలో ఉన్న జీవన్ రెడ్డి మాల్ అండ్ మల్టీప్లెక్స్ భవనాన్ని గురువారం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపింది. ఈమేరకు గురువారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఒప్పందం ప్రకారం ఆర్టీసీకి చెందిన 7059 చదరపు గజాల భూమిని 33 సంవత్సరాలకు విష్ణుజిత్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ కంపెనీ బిల్ట్ ఆపరేట్ ట్రాన్స్‌ఫర్ (బీవోటి) కింద 01.06.2013న లీజుకు తీసుకుందనీ, 2017లో ఆ కంపెనీని మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి సతీమణి రజితా రెడ్డి టేక్ ఓవర్ చేసుకుని షాపింగ్ మాల్‌కు జీవన్ రెడ్డి మాల్ అండ్ మల్టీప్లెక్స్‌గా పేరు పెట్టారనీ, థర్డ్ పార్టీలకు అందులోని స్టాళ్లను లీజుకు ఇచ్చారని వివరించారు. ఒప్పందం ప్రకారం ఆ కంపెనీ సకాలంలో అద్దె చెల్లించలేదనీ, గత ఏడాది అక్టోబర్ వరకు రూ.8.65 కోట్ల బకాయి సంస్థకు పడిందనీ, నోటీసులు జారీ చేయడంతో అక్టోబర్ లో రూ.1.50 కోట్లను ఆ కంపెనీ చెల్లించిందని పేర్కొన్నారు. ఆ తరువాత షోకాజ్ నోటీసులు పంపడంతో అక్టోబర్‌లో రూ.1.50 కోట్లను ఆ కంపెనీ చెల్లించగా, తిరిగి షోకాజ్ నోటీసులు పంపడంతో గత ఏడాది డిసెంబర్‌లో విడతల వారీగా రూ.2.40 కోట్లను చెల్లించిందనీ, షోకాజ్ నోటీసులు సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించగా, టీఎస్‌ఆర్టీసీకి బకాయిలు చెల్లించాలని హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడంతో ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరిలో విడతల వారీగా రెండు కోట్లను చెల్లించారని పేర్కొంది. ఈ కేసుపై బకాయిలన్నీ నెల రోజుల్లో చెల్లించాలని మార్చి 27న హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగిందనీ, బకాయిలు చెల్లించకుంటే నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని సంస్థను ఆదేశించిందని వివరించారు. నెల రోజులు గడువు పూర్తయినా మొత్తం బకాయిలను ఆ కంపెనీ చెల్లించలేదనీ, ఇప్పటివరకు రూ.2.51 కోట్ల అద్దె బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయనీ, బకాయిలు చెల్లించాలని గత 5 సంవత్సరాలుగా 20కి పైగా నోటీసులను సంస్థ జారీ చేఇసందనీ, హైకోర్టు ఉత్తర్వులు, అద్దె ఒప్పందం నిబంధనల ప్రకారం విష్ణుజిత్ ఇన్‌ఫ్రా డెవలపర్స్‌కు టర్మినేషన్ ఆర్డర్ ఇచ్చి భవనాన్ని టీఎస్‌ఆర్టీసీ స్వాధీనం చేసుకుందనీ, ప్రజల సంస్థ అయిన టీఎస్‌ఆర్టీసీ అద్దె బకాయిల విషయంలో ఏమాత్రం రాజీ పడటం లేదనీ, నిబంధనల మేరకే వాటిని వసూలు చేయడం జరుగుతుందని ఈ మేరకు టీఎస్‌ఆర్టీసీ స్పష్టం చేసింది.

# 18న ధరణి కమిటీ సమావేశం

## హాజరుకానున్న సిఎం రేవంత్‌రెడ్డి, కమిటీ సభ్యులు

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త :** భూ సంబంధిత సమస్యల పరిష్కారం కోసం ధరణి కమిటీ సమావేశం శనివారానికి వాయిదా పడింది. గురువారమే ఈ సమావేశం జరగాల్సి ఉండగా, ధరణి కమిటిలోని ఒక సభ్యుడు అందుబాటులో లేకపోవడంతో శనివారానికి వాయిదా వేసినట్లు తెలిసింది. కాగా, ఈనెల 18న తెలంగాణ సచివాలయంలో జరగనున్న ధరణి కమిటీ సమావేశానికి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీసీఎల్‌ఏ నవీన్ మిత్తల్, సిఎమ్మార్వో ప్రాజెక్టు డైరెక్టర్ వి.లచ్చిరెడ్డితో పాటు ధరణి కమిటీ సభ్యులు ఎం.కోదండరెడ్డి, ఎం.సునీల్ కుమార్, రేమండ్ పీటర్, మధుసూధన్‌తో పాటు రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు హాజరుకానున్నారు. ఈ సమావేశంలో గతంలో ధరణి సమస్యలపై నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌పై సమీక్షించనున్నారు. ధరణి పోర్టల్‌లోని వివిధ మాడ్యుళ్ల ద్వారా వచ్చిన అప్లికేషన్లు పెండింగ్‌లో ఉన్నాయి. అలా పెండింగ్‌లో ఉన్న 2.45 లక్షల దరఖాస్తుల పరిష్కారమే లక్ష్యంగా చేపట్టనున్నారు. జూన్ 4వ తేదీ లోగా ఎట్టి పరిస్థితుల్లోనూ అన్ని ధరణి దరఖాస్తులు పరిష్కరించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేయనున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా, గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం రూపొందించిన ధరణి పోర్టల్‌లో లోపాల కారణంగా రాష్ట్రంలోని లక్షలాది మంది రైతులు తమ భూములపై యాజమాన్య హక్కులు కోల్పోవడం, పట్టాదార్ పాస్ పుస్తకాలలో పేర్ల మార్పిడి అంశాలలో పొరపాట్లు చోటుచేసుకున్నాయి. దీంతో లోపాల పుట్టగా ఉన్న ధరణి పోర్టల్‌ను సమూలంగా ప్రక్షాళన చేసి రైతుల ఇబ్బందులకు శాశ్వతంగా పరిష్కరించడం లక్ష్యంగా రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేకంగా ధరణి కమిటీని ఏర్పాటు చేసింది.

# హోర్డింగ్ కూలిన ఘటనలో కారులోనే నలిగిన ప్రాణాలు!

**ముంబయి, మే 16:** ముంబయిలో హోర్డింగ్ కుప్పకూలిన ఘటనలో 48గంటల తర్వాత కారులో రెండు మృతదేహాలు బయటపడ్డాయి. ముంబయిలోని ఘాట్‌కోపర్ వద్ద హోర్డింగ్ కుప్పకూలిన ఘటనలో మృతుల సంఖ్య 16కు చేరింది. శిథిలాలను తొలగిస్తూ.. నిన్న రాత్రి మరో రెండు మృతదేహాలు బయటపడ్డాయి. ఆ మీతులు..ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ విశ్రాంత మేనేజర్ మనోజ్ చన్సోరియా(60), ఆయన భార్య(59) గా పోలీసులు గుర్తించారు. ముంబయిలోని పలు ప్రాంతాల్లో ఆకాల వర్షం, ఈదురుగాలులు బీభత్స సృష్టించడంతో సుమారు 250 టన్నుల బరువున్న హోర్డింగ్ ఒక పెట్రోల్ పంప్‌పై కుప్పకూలిన ఘటన విదితమే. దాంతో దాని కింద దాదాపు 100 మంది చిక్కుకుపోయారు. వారిలో ఈ దంపతులు కూడా ఉన్నారు. ఈ శిథిలాలను తొలగిస్తోన్న తరుణంలో ఒక కారులో వీరి మృతదేహాలను గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. ముంబయి ఏటీసీలో జనరల్ మేనేజర్ హోదాలో పనిచేసిన చన్సోరియా .. రెండు నెలల క్రితమే పదవీ విరమణ చేశారు. తర్వాత వారు నగరాన్ని వీడి, జబల్‌పూర్‌కు షిఫ్ట్ అయ్యారు. వీసా నిమిత్తం కొద్దిరోజుల క్రితం వారు ఇక్కడకు వచ్చారని బంధువులు తెలిపారు. పని పూర్తి చేసుకొని జబల్ పుర్ వెళ్తుండగా.. పెట్రోల్ ఫిల్ చేసుకునేందుకు బంక్ వద్ద కారు ఆపిన సమయంలోనే మృత్యువు వారిని కబళించింది. అయితే రెండు రోజులుగా తల్లిదండ్రులు తన ఫోన్ ఎత్తకపోవడంతో అమెరికాలోఉన్న వారి కుమారుడు ఆందోళనకు గురయ్యాడు. ఇక్కడ ఉన్న బంధువులను అప్రమత్తం చేయడంతో వారు మిస్సింగ్ ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో వారి దుర్మరణం వార్త తెలిసింది. ఇక ఈ ఘటనలో 41 మంది గాయపడానదరు. ఈ బిల్‌బోర్డు యజమాని భవిష్ భండే అత్యాశ, అధికారుల నిర్లక్ష్యం ఈ ప్రమాదానికి కారణంగా కనిపిస్తోందంటూ విమ ర్శలు వ్యక్తం అవుతున్నాయి. 40 -40 ఉండాల్సిన ఈ ఇనుప



హోర్డింగ్ 120-120 సైజులో చేయించారు. లిమ్కా బుక్ ఆఫ్ రికార్డు ఎక్కే సైజని ఓ ఆంగ్లపత్రిక పేర్కొంది. సహాయక చర్యలు పూర్తయ్యాయని అధికారులు తెలిపారు.

# హైదరాబాద్ ఎంపి బిజెపి అభ్యర్థి మాధవీలతపై దాడి యత్నం కేసు..

# ఎంఐఎం నాయకులపై కేసు నమోదు

**హైదరాబాద్ (చార్మినార్), మే 16, ప్రభాతవార్త :** హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్ధి మాధవిలతపై దాడికి యత్నించిన ఎంఐఎం నాయకులపై పాతబస్తీ మొగల్‌పుర పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. మొగల్‌పుర పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ పి.నాగదుర్గ ప్రసాద్ కథనం ప్రకారం....లోక్‌సభ ఎన్నికలు సందర్భంగా ఈ నెల 13వ తేదీ సోమవారం మధ్యాహ్నం బీబీబజార్‌లోని ఓ పోలింగ్ కేంద్రాన్ని హైదరాబాద్ పార్లమెంట్ నియోజక వర్గం ఎంఐఎం అభ్యర్ది అసదుద్దీన్ ఓవైసీ పరిశీలించిన అనంతరం మొగల్‌పుర వెళ్లారు. కొంత సేపటి తర్వాత ఎన్నికల పోలింగ్ సరళిని పర్యవేక్షించటానికి హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి మాధవి లత భవానీనగర్ నుంచి బిబిబజార్ మీదుగా మొగల్‌పుర వైపు వెళ్తున్నారు.

అదే సమయంలో హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి మాధవీలత, యాకుత్‌పుర నియోజకవర్గం ఎంఐఎం యూత్ ఇంఛార్జీ అరాఫత్ యాసిన్‌లు ఎదురెదురు తారస పడ్డారు. అరాఫత్ యాసిన్ కూడ అదే సమయంలో మొగల్‌పుర వెళ్లటానికి ఎంఐఎం నాయకులతో బీబీబజార్ రహదారి విక్టోరియా హోటల్ వద్ద ఉన్నారు. మాధవి లత, అరాఫత్ యాసిన్‌లు ఎదురెదురు కావటంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. యాకుత్‌పుర నియోజకవర్గం ఎంఐఎం యూత్ ఇంఛార్జి అరాఫత్ యాసిన్‌తో పాటు మరి కొంత ఎంఐఎం నాయకులు మాధవి లతను తిట్టడంతో పాటు దాడికి యత్నించారంటూ బిజెపి నాయకులు ప్రవీన్ బాగ్దే, యాసిన్‌లు మొగల్‌పుర పోలీసులకు ఫిర్యాదు చేశారు.

బిజెపి నాయకుల ఫిర్యాదు మేరకు యాకుత్‌పుర నియోజకవర్గం ఎంఐఎం యూత్ ఇంఛార్జి అరాఫత్ యాసిన్‌తో పాటు మరి కొంత మంది ఎంఐఎం నాయకులపై 147,506, 509,ఆర్/బి149 సెక్షన్ల కింద కేసు నమెదు చేసుకుని విచారిస్తున్నామని ఇన్‌స్పెక్టర్ నాగ దుర్గాప్రసాద్ తెలిపారు.

# రాష్ట్రంలో ఖరీఫ్ 1.26 కోట్ల ఎకరాల్లో సాగు

## 16.50 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అవసరం

## 65 లక్షల ఎకరాల్లో వరి నాట్లు ● పత్తి 60 లక్షల ఎకరాల అంచనా

## విత్తన రాయితీపై ఇంకా తేల్చని వ్యవసాయ శాఖ

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** రానున్న ఖరీఫ్ సీజనులో తెలంగాణ వ్యాప్తంగా కోటి 26 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగవుతాయని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ఇందుకు 16.50 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అవసరం ఉంటుందని లెక్క కట్టింది. అయితే రైతులకు రాయితీపై విత్తనాలను సరఫరా చేసే విషయమై మాత్రం ఇంకా తేల్చక పోవడం విశేషం. కాగా రాష్ట్రంలో ఖరీఫ్ సీజనులో అన్ని పంటల్లో కెల్లా ప్రధానంగా 80 శాతానికి పైగా వరి, పత్తితే అగ్రస్థానం కానుంది. ఈ నేపథ్యంలో రాష్ట్రం మొత్తం మీద 65 లక్షల ఎకరాల్లో వరి నాట్లు, మరో 60 లక్షల ఎకరాల్లో పత్తి, 6 లక్షల ఎకరాల్లో మొక్కజొన్న పంటను సాగు చేస్తారని అంచనాలు వేసింది. అలాగే కంది పంట 5.65 లక్షల ఎకరాలు, పెసర్లు 56 వేల ఎకరాలు, మినుములు 20 వేల ఎకరాలు, సోయాబీన్ 4.96 లక్షల ఎకరాల్లో సాగు చేయాలని వ్యవసాయ శాఖ నిర్ణయించింది. దీంతో వరి విత్తనాలకు సంబంధించి 16.50 లక్షల క్వింటాళ్లు, పత్తి విత్తనాలు 121 లక్షల ప్యాకెట్లను అందుబాటులో ఉంచేందుకు చర్యలు చేపట్టింది. ఇక మొక్కజొన్న 48 వేల క్వింటాళ్లు అవసరం అవుతాయి. వీటితో పాటు ఆయిల్ పంట అయిన వేరుశనగ 23 వేల ఎకరాలు, నువ్వులు 500 ఎకరాలు, కుసుమలు 3,500 ఎకరాల్లో సాగవుతుందని అంచనా వేసింది. కాగా రాష్ట్రంలో రైతులకు అలాగేవిత్తనాలను సబ్సిడీపై అందించే అవకాశాలు పరిశీలిస్తున్నా, మరో పదిహేను రోజుల్లో ఖరీఫ్ సీజను రాబోతున్న నేపథ్యంలో కూడా ఇంత వరకూ దానిపై ఇంకా ఏమీ తేల్చ లేదు. విత్తనాలకు సబ్సిడీ ఇచ్చే విషయమై వ్యవసాయ శాఖ దానికి సంబంధించిన ప్రతిపాదనలను ఇప్పటికే ప్రభుత్వానికి సమర్పించింది. విత్తన సబ్సిడీ నిమిత్తం దాదాపు 170 కోట్ల రూపాయల మేర అవసరం అవుతాయని అంచనా. వరి, మొక్కజొన్న, సోయాబీన్, మినుము కంది పంటలకు సబ్సిడీ ఇవ్వాలని గత కొంత కాలంగా రైతుల నుండి డిమాండ్ ఉంది. అయితే జీలుగ తదితర పశు గ్రాస విత్తనాలకు కేంద్రం రాష్ట్రాలకు సబ్సిడీని ఇస్తోంది.

# బిసి గురుకులాలకు రూ.187.13 కోట్లు విడుదల

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకులాలకు 187.13 కోట్ల రూపాయలను ప్రభుత్వం విడుదల చేసింది. ఈ మేరకు దీనికి సంబంధించి ఆర్థిక శాఖ ఈ నిధులను జారీ చేసింది. ప్రస్తుత 2024-25 ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో కేటాయించిన నిధుల్లో నుండి ఫస్ట్ క్వార్టర్‌కు గాను ఈ మొత్తాన్ని మంజూరు చేసింది. బిసి గురుకుల విద్యా సంస్థల అసరాల నిమిత్తం రెండు వేర్వేరు పద్దల కింద ఈ మొత్తం విడుదల చేసింది. రెసిడెన్షియల్ హైస్కూళ్లు, జూనియర్ కాలేజీలకు ఒక పద్దు కింద 119.59 కోట్ల రూపాయలు, మరో పద్దు కింద 67.54 కోట్ల రూపాయల చొప్పున విడుదలయ్యాయి.

# వర్షాలతో అప్రమత్తంగా ఉండండి

## వినియోగదారులకు విద్యుత్ శాఖ విజ్ఞప్తి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మే 16:** హైదరాబాద్ నగరంతో పాటు ఇతర జిల్లాల్లో భారీ వర్షాలు, భారీ గాలుల నేపథ్యంలో దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ సిఎండి ముషారఫ్ అలీ ఫరూఖీ విద్యుత్ సరఫరా పరిస్థితులపై గురువారంనాడు సమీక్షించారు. ప్రస్తుతం సరఫరా సాధారణ స్థాయిలో ఉన్నదని తెలిపారు. భారీ గాలుల వల్ల చెట్ల కొమ్మలు, ఫ్లెక్సీల అవశేషాలు, ఇతర భవన నిర్మాణ సామాగ్రి తదితర వస్తువులు విద్యుత్ లైన్ల మీద పడే అవకాశం ఉందని, అదువల్ల వాటి పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వినియోగదారులకు ఆయన విజ్ఞప్తి చేశారు. వర్షాలు పడేటప్పుడు స్టేవైర్, విద్యుత్‌లైన్ల కింద, ట్రాన్స్ ఫార్మర్ల వద్ద నిలబడరాదు. వీలైనంత వరకు వాటికి దూరంగా ఉండాలి. పశువులను, పెంపుడు జంతువులను కూడా విద్యుత్ పరికరాల నుండి దూరంగా ఉంచాలి. ఎక్కడైనసా రోడ్ మీద, నీటిలో కాని విద్యుత్ తీగ పడి ఉన్న యెడెల ఆ తీగను తొక్కడంగాని, వాటి మీద నుంచి వాహనాలు నడపడం చేయరాదు. ఒకవేళ ఎక్కడైనా తెగిపడ్డట్టు ఉంటే వెంటనే సమీప విద్యుత్ సిబ్బందికి ఫోన్ చేసి తెలియజేయాలి. భారీ గాలులు, వర్షం పడేటప్పుడు విద్యుత్ సరఫరాలో హెచ్చు తగ్గులు ఉన్నట్లయితే విద్యుత్ పరికరాలను ఆఫ్ చేసి వెంటనే కంట్రోల్ రూమ్‌కి తెలియజేయాలి. విద్యుత్ అంతరాయ ఫిర్యాదుల నమోదు కోసం కంట్రోల్ రూమ్‌ను సంప్రదించే వినియోగదారులు తమ బిల్లుపై ముద్రితమైన యుఎస్‌సి నెంబర్‌ను సిద్దంగా ఉంచుకోవాలి. లోతట్టు ప్రాంతాల్లో, అపార్‌మెంట్ సెల్లార్‌లలో నీళ్లు చేరితే వెంటనే అధికారులకు తెలియ జేయాలి. విద్యుత్‌కు సంబంధించి ఎలాంటి అత్యవసర పరిస్థితి ఉన్నా 1912/100/ స్థానిక ఫ్యూజ్ ఆఫ్ కాల్ ఆఫీస్‌తో పాటు సంబందిత సర్కిల్ ప్రత్యేక కంట్రోల్ రూమ్‌నకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలి.

# ఆర్టీసీ బస్సులపై దాడులు చేస్తే డ్యామేజీ ఖర్చులు వసూలు చేస్తాం:ఎండి విసి సజ్జనార్

**హైదరాబాద్, మే 16, ప్రభాతవార్త :** ఆర్టీసీ బస్సులు ప్రజల ఆస్తి అనీ, వాటిని సంరక్షిం చు కోవాల్సింది ప్రజలేనని టీఎస్‌ఆర్టీసీ ఎండి విసి సజ్జనార్ పేర్కొన్నారు. ప్రజల ఆస్తిపై దాడులు చేయడం శ్రేయస్కరం కాదనీ, బస్సులు డ్యామేజీ ఖర్చులను వారి నుంచే వసూలు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. గురువారం హైదరాబాద్ శివారులోని రాచలూరు గేట్ వద్ద కల్వకుర్తి డిపోనకు చెం దిన బస్సుపై కొందరు దుండగులు బైక్‌లపై వచ్చి దాడి చేశారని తెలిపారు. ఈ ఘటనలో బస్సు అద్దాలు ధ్వంసమయ్యాయనీ, ప్రయా ణికులంతా క్షేమంగా ఉన్నారనీ, ప్రజలను బస్సులపై ఎలాంటి కారణం లేకుండా దాడులు చేయడాన్ని టీఎస్‌ఆర్టీసీ ఏమాత్రం సహించదని స్పష్టం చేశారు. ఈ ఘటనపై రాచకొండ కమిషనరేట్ మహేశ్వ రం పోలీస్ స్టేషన్‌లో ఆర్టీసీ అధికారులు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.

# 27 ఎన్‌కౌంటర్లలో 40 మంది అమాయక గిరిజనులు బలి

**చర్ల, ప్రభాతవార్త :** ఆదివాసీలను కుల నిర్మూలన చేయడమే బీజేపీ ప్రభుత్వ విధానమని నరేంద్రమోడీ సమీక్ష ఛత్తీస్‌గఢ్ ఉపముఖ్యమంత్రి విజయశర్మ, ముఖ్యమంత్రి విష్ణుదేవ్‌సాయి సారథ్యంలో కగార్ అనే భయంకరమైన అణచివేత ప్రచారంతో జరుగుతున్న ద్రోహపూరిత దాడులను ధైర్యంగా ఎదుర్కొని తమ ప్రాణాలను అర్పించారని దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీ మావోయిస్టు పార్టీ పేరుతో విడుదల చేసిన లేఖలో పేర్కొన్నారు. అదేవిధంగా ఆ లేఖలో ఈ విధంగా పేర్కొని ఉంది ... దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ వీడదీసిన పార్టీ పీఎల్‌జీఏ కామ్రేడ్‌లు పోలీసు గుండాలచే హత్య చేయబడిన గ్రామస్తులకు వినయపూర్వకమైన నివాళులు అర్పిస్తున్నాం. వారి కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాం. జనవరి నుంచి ఇప్పటి వరకు దండకారణ్యంలో జరిగిన ఎన్‌కౌంటర్, క్రాస్‌ఫైరింగ్‌లో 107 మంది చనిపోయారని ఒడిస్సా ఎంఎంసీ కమిటీ పరిధిలో 9 మంది అమరులయ్యారు. ఇప్పటి వరకు 27 సంఘటనలు జరగగా అందులో తప్పుడు ఎన్‌కౌంటర్‌లు 18 జరిగాయని అన్నారు. ఈ బూటకపు ఎన్‌కౌంటర్‌లలో 40 మంది వరకు ఆదివాసీలు చంపబడ్డారని తెలిపారు. కొచ్చోలి, చీపురుబట్టి, కాకూర్, తాకమెట్ట, పిడియా ఘటనల్లో మృతదేహాల సంఖ్య పెంచి పోలీసులు పెద్ద సక్సెస్‌గా చూపించేందుకు అమాయక ఆదివాసీలను పట్టుకుని చంపారని ఆరోపించారు. కొచ్చోలిలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 13 మంది అమరులవ్వగా ... అందులో నలుగురు మాత్రమే పీఎల్‌జీఏ సభ్యులని, మిగిలిన 9 మంది గ్రామస్తులుగా తెలిపారు. కాకూర్‌లో విచక్షణా రహితంగా కాల్పులు జరిపి నిరాయుధుడిగా ఉన్న సీనియర్ కామ్రేడ్ జోగన్నను పట్టుకుని హత్య చేశారని అన్నారు. గంగలూరు పోలీసు స్టేషన్ పరిధిలోని పిడియా సమీపంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మొదట ఆరు మృతదేహాలు లభ్యమైనట్లు చెప్పగా ఆ తరువాత సంఖ్యను 12కు పెంచారని గ్రామస్తులు ఆరుగురు వరకు ఉండి ఉంటారని అన్నారు.

## అప్పన్న చందన విక్రయాలు ప్రారంభం

కౌంటర్ల వద్ద భక్తుల బారులు ... ఒక్కో ప్యాకెట్ రూ. 10



8లో

## గంటాను కలిసిన పాండ్రంగి టిడిపి నేతలు



10లో

# మళ్లీ వైసిపిదే అధికారం

**- గాజువాక అసెంబ్లీ అభ్యర్థి, మంత్రి గుడివాడ అమర్‌నాథ్**

విశాఖపట్నం, మే 16, ప్రభాతవార్త

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీదే మళ్ళీ అధికారమని గత ఎన్నికల్లో కన్నా ఒక్క సీటైనా తమకు అధికంగా వస్తుందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గాజువాక అసెంబ్లీ నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అబ్యర్థి గుడివాడ అమర్నాథ్ ధీమా వ్యక్తం చేశారు. విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ కార్యాలయంలో గురు వారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఏకపక్ష విజయాన్ని సాధిస్తుందని తెలియజేశారు. విశాఖ వేదికగా జగన్మోహన్‌రెడ్డి రెండోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారని - మిగతా 8లో



# రానున్నది రామరాజ్యమే

- గాజువాక కూటమి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు



10లో

# కమనీయం.. అప్పన్న కల్యాణం

- భక్తులకు వేదాశీర్వచనాలు అందజేసిన అర్చకులు



8లో

# వైసిపి శ్రేణులతో కెకె రాజు ఆత్మీయ సమావేశం



8లో

## కౌంటింగ్ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

-ఆర్వోలకు జిల్లా ఎన్నికల అధికారి డా. ఎ. మల్లికార్జున సూచన



8లో

# 18న కన్యకాపరమేశ్వరి జయంతి ఉత్సవాలు

- కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణ - విజయవంతం చేయాలని విజ్ఞప్తి



8లో

## ప్రశాంతంగా ఎన్నికలు ముగిసాయన్న నిర్లక్ష్యం వద్దు

విశాఖపట్నం రేంజ్ డిఐజి విశాల్ గున్ని



8లో

## స్టీల్‌ప్లాంట్‌కు ఈపీడీసీఎల్ మళ్లీ నోటీసులు

- రూ. 68 కోట్ల మార్చి నెల బ్యాలెన్సు చెల్లించాలంటూ హుకుం



8లో

ఏపిఎల్ ఆటగాళ్ల వేలంలో..

# నితిష్‌కుమార్ రెడ్డి రికార్డు

- రూ.15.60 లక్షలకు దక్కించుకున్న మర్లిన్ గోదావరి టైటాన్స్



8లో

# విశాఖపట్నం పోర్టు సరికొత్త రికార్డు

-45 రోజుల్లో 10 మిలియన్ మెట్రిక్ టన్నుల సరుకు రవాణా



విశాఖపట్నం, మే 16, ప్రభాతవార్త

విశాఖపట్నం పోర్టు అథారిటీ పది మిలియన్ మెట్రిక్ టన్నుల సరుకును కేవలం 45 రోజుల్లోనే రవాణా చేయడం ద్వారా 2024-2025 ఆర్థిక సంవత్సరంలో మరో కొత్త రికార్డు నెలకొల్పింది. గత 2023-24లో 10 మిలియన్ మెట్రిక్ టన్నుల సరుకును 47రోజుల్లో చేసిన రవాణాయే ఇప్పటి వరకు రికార్డుగా ఉండేది. ప్రస్తుతం పోర్టు ఈ రికార్డును తిరగరాసింది. వివరాలను పోర్టు కార్యదర్శి టి.వేణుగోపాల్ మీడియాకు అందజేశారు. ఈ ఘనతను సాధించడంలో కృషి చేసిన ట్రాఫిక్ మేనేజర్ జీఆర్వీ ప్రసాదరావు సిబ్బందిని పోర్టు చైర్‌పర్సన్ డా.ఎం. అంగముత్తు ప్రశంసించారు. ఈ ఆర్థిక సంవత్సరంలో పోర్టు 90 మిలియన్ మెట్రిక్ టన్నుల రికార్డు సరుకు రవాణా సాధించడంలో కృషి చేయాలన్నారు.

# 24 నుంచి ఎర్రగొండమ్మ తల్లి జాతర

పోస్టర్ విడుదల చేసిన అరకు ఎంపి గొడ్డేటి మాధవి, కమిటీ సభ్యులు



9లో

## ల్యాండ్ టైటలింగ్ యాక్టులో మార్పులు చేయాలి

జైభారత్ పార్టీ అధ్యక్షుడు జేడీ లక్ష్మీనారాయణ



10లో

# ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న బొలేరో

భర్త మృతి.. భార్యకు తీవ్ర గాయాలు.. అనకాపల్లి ఆసుపత్రికి తరలింపు



8లో

## బర్మా క్యాంపు దాడి కేసులో.. నిందితుడి అరెస్టు

ఇందులో రాజకీయ ప్రమేయం లేదు : లా అండ్ ఆర్డర్ డిసిపి-2 సత్తిబాబు



10లో

# తాబేళ్ల అక్రమ రవాణా

రంపచోడవరం మండలం పోల్లోపేట వద్ద 1600 తాబేళ్ళు స్వాధీనం
ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించిన డిఎఫ్‌వో నరేంద్రియన్



9లో

# మళ్లీ వైసీపీదే అధికారం : అమర్‌నాథ్

7వ పేజీ తరువాయి..

అమర్నాథ్ చెప్పారు. ఈ ఎన్నికల్లో భారీగా ఓట్లు పోల్ అయిన అంశంపై విలేకరులు అడిగిన ప్రశ్నకు అమర్నాథ్ సమాధానం చెబుతూ గడిచిన ఐదు సంవత్సరాలలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం రాష్ట్రమంలో 85శాతం కుటుంబాలకు మేలు చేసిందని వారంతా ఇప్పుడు జగన్మోహన్‌రెడ్డికి అనుకూలంగా ఓటు వేశారని నమ్ముతున్నామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో 80నుంచి 85శాతం ఓట్లు పోలయ్యాయని దీనికి కారణం రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అండగా నిలవడం మధ్యతరగతి ప్రజలకు మహిళలకు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల అభ్యున్నతికి కృషి చేయడంతో వారంతా ఈ ఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డికి ఓటు వేశారని అమర్నాథ్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో మరింత మెరుగైన పాలన జగన్మోహన్‌రెడ్డి అందిస్తారన్న నమ్మకంతో ప్రజలు వైసీపీకి అధికసంఖ్యలో ఓట్లు వేశారని చెప్పారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వ విధానాలు, నిర్ణయాలకు అనుగుణంగా మెరుగైన ఫలితాలు సాధిస్తామని అమర్నాథ్ ధీమా వ్యక్తం చేశారు. ప్రజాహితం కోరి ప్రభుత్వం తీసుకున్న పలు నిర్ణయాలను ప్రజల ఆహ్వానించారని అందుకే ఇంత పెద్ద ఎత్తున జనం వచ్చి వైసీపీకి ఓటు వేశారని ఆయన చెప్పారు. గ్రామీణ ప్రాంతాలలో ఓటర్లు అధిక సంఖ్యలో వచ్చి ఓట్లు వేసారని వారికి అందిన సంక్షేమ ఫలాలను దృష్టిలో పెట్టుకుని మళ్లీ జగన్మోహన్‌రెడ్డి ని అధికారంలోకి తీసుకురావాలన్న లక్ష్యంతో జనం ఓటు వేయడానికి బారులు తీరారని ఆయన చెప్పారు. ఇది ఇలా ఉండగా కేంద్రంలో విజయానికి అవసరమైన మ్యాజిక్ ఫిగర్ ఏ పార్టీకి రాదని, అందువలన అత్యధికంగా ఎంపీలను గెలుచుకుంటున్న వైసీపీ ఎంపీల మద్దతు అవసరం ఆయా పార్టీలకు ఉంటుందని తెలియజేశారు. రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడంతో పాటు రాష్ట్ర ప్రయోజనాలను ముడిపెట్టి ఆయా పార్టీలకు మద్దతు ఇస్తామని తెలియజేశారు. కేంద్రంలో ఏ పార్టీకైనా వైసీపీఎంపిల అవసరం కచ్చితంగా ఉంటుందని అమర్నాథ్ స్పష్టం చేశారు.

# ఏపీఎల్ ఆటగాళ్ల వేలంలో నితీష్‌కుమార్ రెడ్డి రికార్డు

**విశాఖపట్నం, మే 16, ప్రభాతవార్త**

ఆంధ్ర ప్రీమియర్ లీగ్ (ఏపీఎల్) సీజన్ 3 ఆటగాళ్ల వేలంలో కె నితీష్ కుమార్‌రెడ్డి ఏపీఎల్ చరిత్రలోనే రికార్డు ధర పలికారు. ఆంధ్రక్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) నేత్వంలో ఏపీఎల్ గవర్నంగ్ కౌని ్సల్ నిర్వహించిన టోర్నీకి సంబంధించి ఆటగాళ్ల వేలం గురువారం విశాఖలోనే ఒక హోటల్ నిర్వహించారు. ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ లో సన్‌రైజర్ ్స జట్టు తరపున ఆడుతున్న కె నితీష్‌కుమార్‌రెడ్డి ని మార్ల్లిన్ గోదావరి టైటన్స్ జట్టు వేలంలో రూ. 15.60 లక్షలకు దక్కించుకుంది ఈ వేలంలో రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు కేటగిరీల్లో 408 ఆటగాళ్ళను కొనుగోలు చేసేందకు రాయలసీమ కింగ్స్ కోస్టల్ రైడర్స్ కెవి ఆర్ ఉత్తరాంధ్ర లయన్స్ మార్లిన్ గోదవారి టైటన్స్ బెజవాడ టైగర్‌స , వైజాగ్ వారియర్ ్స గ్రూపులకు చెందిన ఆరుగురు ఫ్రాంచైజర్లు పోటీ పడ్డారు. అంతకుముందు నిర్వహించిన మీడియా సమావేశంలో ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఎస్ ఆర్ గోపినాథ్‌రెడ్డి మాట్లాడుతూ ఏపీఎల్ ద్వారా ఆంధ్రక్రీడాకారులకు అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి తీసుకురావడవే మా లక్ష్యం అని అన్నారు. జూన్ 30 నుంచి జూలై 13వ తేదీ వరకు ఏపీఎల్ సీజన్ 3 నిర్వహించనున్నాము మొత్తం 19మ్యాచ్ లలో కడపలో 7, వైజాగ్‌లో 12 మ్యాచ్‌లు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశాము. ఏసీఏ అధ్యక్షులు పి శరత్ చంద్రారెడ్డి, నాయకత్వంలో ఇప్పటి వరకు ఏపీఎల్ 1, 2 సీజన్లు దిగ్విజయంగా నిర్వహించాము ఐపీఎల్ మ్యాచ్ తరహాలోనే ఏపీఎల్‌ను నిర్వహించనున్నాము. గతంలో ఏపీఎల్ లో ఆడిన కె ఎస్ భరత్ ఎన్ నితీష్‌కుమార్‌రెడ్డి, అదేవిధంగా విమెన్‌లీగ్ నుంచి స్నేహ దీప్తి, షబ్నం ఐపీఎల్ కి ప్రాతినిధ్యం వహించారు. ఆరు టీమ్‌లు 120మంది క్రీడాకారులు ఏపీఎల్‌లో రాయలసీమ కింగ్స్ కోస్టల్ రైడర్స్ కేవీఆర్ ఉత్తరాంధ్ర లయన్స్ మార్లిన్ గోదావరి టైటాన్స్ , బెజవాడ టైగర్స వైజాగ్ వారియర్స్ టీంలు పాల్గొంటాయి ఆరు టీమ్ ల్లో 120మంది క్రీడాకారులు ఉంటారు. ఏపీఎల్ రైజింగ్ స్టార్స్‌తో ఏడుగురికి అవకాశం. ప్రతిభ కలిగి గుర్తింపులేని క్రికెటర్లుకు రైజింగ్ స్టార్స్ పేరుతో ఇటీవల ఒక చక్కటి వేదిక కల్పించాం దీంతో ఏసీఏ విడుదల చేసిన వేలం అర్హత జాబితాలో లేని దాదాపు వెయ్యి మంది ఆటగాళ్లకు ట్రయిల్స్ నిర్వహించి ప్రతిభ చూపిన ఏడుగురికి ఏపీఎల్ వేలంలో స్థానం కల్పించాము. ఏపీఎల్ సీజన్ 3 మ్యాచ్‌లను స్టార్ స్పోర్ట్స్ తెలుగు స్టార్ స్పోర్ట్స్ ఫస్ట్ లోప్రత్యేక్ష ప్రసారం ఉంటుంది. వీటి ద్వారా దాదాపు 30లక్షల మంది మ్యాచ్‌లను వీక్షిస్తారని అంచనా వేశాము క్రికెట్ క్రీడాకారుల పూర్తి సమాచారాన్ని నిక్షిప్తం చేసేందుకు వీలుగా ఈసారి సరికొత్త సాఫ్ట్‌వేర్‌ను వినియోగిస్తున్నాం ఈకార్యక్రమంలో ఏసీఏ కోశాధికారి ఏవి చలం ఏపీఎల్ గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్లు జితేంద్రనాథ్ శర్మ, ఆస్కర్ వినోద్‌కుమార్ ఆక్షన్ అధికారి నవనీత్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# కౌంటింగ్ నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

**విశాఖపట్నం, మే 16, ప్రభాతవార్త**

జూన్ 4వ తేదీన జరగబోయే కౌంటింగ్ ప్రక్రియ నిర్వహణకు పటిష్ట ఏర్పాటు చేసుకోవాలని, ముందస్తు చర్యలు చేపట్టాలని ఆయా నియోజకవర్గాల ఆర్వోలకు ఇతర అధికారులకు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డా. ఎ మల్లికార్జున సూచించారు. కలెక్టరేట్ మీటింగ్ హాలులో గురువారం ఉదయం నిర్వహించిన సమావేశంలో వివిధ అంశాలపై ఆయన చర్చించారు. పోలింగ్ అనంతరం ఆయా స్ట్రాంగ్ రూమ్‌లను ఈవీఎంల తరలింపు ఇతర సాంకేతిక ప్రక్రియల పూర్తి ఇతర అంశాల గురించి ఆయా ఆర్వోలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా జిల్లాలో చేపట్టిన చర్యలు సంతృప్తికరంగా సాగాయని అందరూ సమిష్టి కృషితో సేవలందించారని పేర్కొన్నారు. ఇదే ఒరవడిని కౌంటింగ్ ప్రక్రియలో కూడా కొనసాగించాలని సూచించారు. ఈవీఎంల భద్రపరిచిన స్ట్రాంగ్ రూమల వద్ద భాద్రతాపరమైన ఏర్పాట్లుపై రోజువారీ సమీక్షించుకోవాలని ఆయా ఆర్వోలకు చెప్పారు. ప్రతి రోజూ స్ట్రాంగ్ రూమ్‌లను చూసిరావాలన్నారు. పోటీ చేసిన అభ్యర్థులతో రోజూ సంప్రదించాలన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు పోస్టల్ బ్యాలెట్లను కూడా నిర్ణీత సమయంలో స్రార్గ్ రూమ్‌లకు చేరవేయాలని, భద్రతాపరమైన చర్యలు చేపట్టాలని సూచించారు.ఇతర జిలిల్లాలకు చెందిన పోస్టల్ బ్యాలెట్లనున వేరుచేసి తదుపరి చర్యలు చేపట్టాలన్నారు. కౌంగింగ్ ప్రక్రియ నాటికి ఎల్రాంటి సాంకేతిక అంశాలు పెండింగ్లో లేకుండా చూసుకోవాలని అన్ని రకాల సంసిద్ధంగా ఉండాలని చెప్పారు. కౌంటింగ్ ప్రక్రియను సజావుగా విజయవంతంగా నిర్వహించేందుకు గాను ఆయా అధికారులకు సిబ్బందికి శిక్షణా శిబిరాలను నిర్వహించాలని అన్ని అంశాలపై అందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. అందరూసమన్వయం వహించి ఫలితాల వెల్లడిలో ఎలాంటి గందరగోళ పరిస్దితులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సరిపడా సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని ప్రక్రియను విజయవంతంగా నిర్వహించాలని చెప్పారు. ఎంసీసీ నోడ్ అధికారి సీఎం సాయికాంత్ వర్మ జిల్లా రెవెన్యూ అధికారి కె మోహన్‌కుమార్, ఆయా నియోజకవర్గాల ఆర్వోలు ఏఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.

# స్టీల్‌ప్లాంట్‌కు ఈపీడీసీఎల్ మళ్లీ నోటీసులు

**విశాఖపట్నం, మే 16, ప్రభాతవార్త:**

విశాఖ స్టీల్ ప్లాంట్‌కు తాము అన్ని విధాలా సహకరిస్తున్నామని చెబుతున్న ప్రభుత్వ పెద్దల మాటలు అవి ఒట్టి మాటలే అని తేలిపోయింది. ప్లాంట్‌లో ఉత్పత్తికి సహకరించాలంటూ కార్మికులు చేస్తున్న పోరాటాలకు తాము కూడా సహకరిస్తున్నామంటున్న నేతల చేతలు వృధాయేనని స్పష్టమైంది. ప్లాంట్ ఆర్దిక పరిస్దితి బాలేదు అని తెలిసి కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రను కళ్లారా చూడండంటూ ఈపీడీసీఎల్ పంపించిన విద్యుత్ బకాయిల నోటిసుల్ని కార్మిక నేతలు చూపిస్తున్నారు. కార్మిక నేతలు ఎన్నికల్లో ప్రచారం చేయడం కాదు నిజాలు బయటకు చెప్పాలని బుధవారం కార్మికులు అగ్రహం వ్యక్తం చేయడం గమనార్హం ఈపీడీసీఎల్ నోటిసులు మార్చి నెల బకాయి విద్యుత్ బిల్లు చెల్లించకపోతే తక్షణమే సరఫరా నిలిపేస్తామని ఈపీడీసీఎల్ అధికారులు స్టీల్‌ప్లాంట్ కు మరోసారి నోటీసులు పంపించారు. మార్చి నెల బిల్లు పెండింగ్‌లో పెడితే మే 1న కనెక్షన్ తీసేస్తామని ఇప్పటికే హెచ్చరించామని ఆ నోటీసుల్లో గుర్తు చేశారు. వాస్తవానికి ఇప్పటికే ఫిబ్రవరిలో రూ. 152,99,09, 217బిల్లు పెండింగ్ ఉంటే గత నెల 25నాటికి రూ. 103, 42, 93 207 మొత్తాన్ని స్టీల్‌ప్లాంట్ బిల్లు చెల్లించేసింది. మే 1న సరఫరా నిలిపేస్తామని అప్పట్లోనే హెచ్చరించారు వాస్తవానికి మార్చి నెల వరకు పెండింగ్‌లో ఉన్న బిల్లులో స్టీల్‌ప్లాంట్ కేవలం రూ. 35 కోట్లే బిల్లుల చెల్లించిందని మిగతా రూ. 68,42,93,207 మొత్తాన్ని కూడా చెల్లించకపోతే సరఫరాను నిలిపేస్తామని తాజాగా ఈపీడీసీఎల్ ఎస్ ఈ ఆ నోటీసులు హెచ్చరించారు. తామెంతగా సహకరిస్తున్నా ... స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం మాత్రం విద్యుత్ బిల్లును సక్రమంగా చెల్లించడం లేదని ఈపీడీపీఎల్ అధికారులు పేర్కొన్నారు. అందుకే తమకు బకాయి ఉన్న రూ. 68,42,93, 207మొత్తాన్ని చెల్లించకపోతే ఈ నెల 15న సాయంత్రం 5గంటలకు కచ్చితంగా విద్యుత్ సరఫరా నిలిపేస్తామన్నారు. బిల్లు చెల్లించ నందుకు విద్యుత్ సరఫరా నిలిపేసే సమయంలో ఒకవేళ స్టీల్‌ప్లాంట్‌లో ఏదైనా నష్టం జరిగితే దానికి తాము బాధ్యత వహించలేమని కూడా ఈపీడీసీఎల్‌కి 15 రోజుల నోటీసులో స్పష్టం చేశారు.

# కమనీయం ..అప్పన్న కల్యాణం

**విశాఖపట్నం, మే 16, ప్రభాతవార్త**

శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామి నిత్యకళ్యాణం నేత్రపర్వంగా సాగింది. అర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. హాజరైన భక్తులకు వారి గోత్రనామాలతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదం అందజేశారు.

# ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న బొలేరో

**పాడేరు,మే16,ప్రభాతవార్త:**

పాడేరు ఘాట్ కోమాలమ్మ పనుకు వద్ద ద్విచక్రవాహనాన్ని బొలోరో వాహనం ఢీ కొనడంతో భర్త అక్కడికక్కడే దుర్మరణం చెందగా భార్య తీవ్రగాయాలతో అనకాపల్లి ఆస్పత్రిలో అత్యవసర చికిత్సలు పొందుతున్నారు.పాడేరు పోలీస్ సబ్ఇన్‌స్పెక్టర్ జి.లక్ష్మణరావు స్థానిక విలేకరులకు అందించినవివరాలు ఈ విధంగా ఉన్నాయి.గురువారం మైదాన ప్రాంతం బుచ్చయ్యపేట గ్రామానికి చెందిన గాడి పరసయ్య తన భార్య రమణమ్మలు కలిసి పాదాలు వద్ద ఆ గ్రామానికి చెందిన వ్యక్తి పండగ చేస్తుండగా హాజరుకావడానికి భార్యభర్తలు ద్విచక్రవాహనంపై వస్తుండగా పాడేరు ఘాట్ కోమాలమ్మపనుకు వద్ద పాడేరు నుంచి మైదాన ప్రాంతానికి వెళుతున్న బోలోరో వాహనం బైక్‌ను ఢీ కొంది.దీంతో గాడి పరసయ్య(40)కు బలమైన గాయం తగలడంతో అక్కడిక్కడే దుర్మరణం చెందగా భార్య రమణమ్మకు కాలు,చేయితో పాటు తలకు తీవ్ర గాయం తగలడంతో సంఘటనా స్థలం నుంచి హుటాహుటిన అనకాపల్లి ఆస్పత్రికి అత్యవసర చికిత్సకు తరలించారు.బలోరా వాహనం,బైక్ ఢీ కొన్న సంఘటనపై ఘాట్‌లో వాహనరాకపోకలు స్థంభించిపోయాయి.ఈ సమాచారం తెలుసుకున్న పాడేరు పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ దేవరాపల్లి నవీన్‌కుమార్,ఎస్ఐ లక్ష్మణరావు సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్ ను క్లీయర్ చేయించారు. కేసు నమోదు చేసి మృతి చెందిన పరసయ్యా మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పాడేరు జిల్లా ఆస్పత్రికి తరలించారు. డ్రైవర్ పరారీలో ఉన్నట్టు తెలిసింది.

# అప్పన్న చందన విక్రయాలు ప్రారంభం

**సింహాచలం, మే16 ,ప్రభాతవార్త :**

సింహాచలేశుని నిర్మాల్య చందన ప్రసాదం విక్రయాలు ప్రారంభమయ్యాయి. స్వామివారి దర్శనార్ధం వచ్చిన భక్తులతో పాటు గంధం ప్రసాదం కోసం ప్రత్యేకంగా తరలివచ్చిన భక్తులు కౌంటర్లు వద్ద బారులు తీరారు. సింహగిరిపై ప్రసాదాల కౌంటర్‌ల వెనుకభాగంలో ప్రత్యేకంగా కౌంటర్లు ఏర్పాటు చేసి ఉదయం తొమ్మిది నుండి గంధాన్ని విక్రయిస్తున్నారు. ఒక్కొక్క ప్యాకెట్‌ను పది రూపాయలు చొప్పున ఒకరి ఒక ప్యాకెట్ మాత్రమే ఇస్తున్నారు. స్వామివారి నిర్మాల్య శ్రీగంధాన్ని ఎక్కువ మంది భక్తులకు అందించాలన్న ఉద్ధేశంతోనే ఒక్క పాకెట్ మాత్రమే ఇస్తున్నామని అధికారలు స్పష్టం చేశారు. ఐదురోజుల పాటు గంధం ప్యాకెట్లు విక్రయం కొనసాగుతుందని వెల్లడించారు. చండయాత్ర రోజున వెయ్యి నూట పదహారు రూపాయలు టిక్కెట్లు తీసుకుని ఆన్‌లైన్‌లో అష్టోత్తర శతనామార్చన చేయించుకున్న భక్తులకు పోస్టల్ ద్వారా చందన ప్రసాదాన్ని పంపించనున్నట్టు అధికారులు తెలిపారు. గంధం ప్రసాదాన్ని కొనుగోలు చేసుకున్న భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. సింహాచలేశుని స్వర్ణపుష్పాలతో అర్చకులు స్వామివారిని అర్చించారు. ఆర్జిత సేవగా జరిగిన ఈ అర్చనలో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందించి అంతరాలయం దర్శన భాగ్యం కల్పించారు.

# వైసిపి శ్రేణులతో కెకె రాజు ఆత్మీయ సమావేశం

**విశాఖపట్నం, మే 16, ప్రభాతవార్త**

విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు ఆధ్వర్యంలో బిర్లా జంక్షన్ వద్ద బొత్స స్వేర్ ఫంక్షన్ హాల్లో విశాఖ ఉత్తర నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో గురువారం ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. కెకె రాజు మాట్లాడుతూ జగన్ ఆశీస్సులతో రెండోసారి పోటీ చేశానని తెలిపారు. వైసీపీ శ్రేణులు పడిన కష్టం మరువనన్నారు. ఎన్నికల్లో కూటమి అసత్య ప్రచారం చేసిందన్నారు. ఉత్తరంలో వైసీపీ గెలుపు ఖాయం అని, ఉత్తరాంధ్ర ఆత్మ గౌరవం కాపాడుకునేలా విశాఖ అభివృద్ధికి జగన్ మాత్రమే కట్టుబడి వున్నారని తెలిపారు. ఏపీలో మారతమే సుపరిపాలన అందుతోంది కేంద్రం కూడా సచివాలయం వ్యవస్థ ఆదర్శంగా తీసకుండుంటుందన్నారు. అన్ని వైసీపీ అనుబంధ సంఘాల సభ్యులు, సోషల్ మీడియా సభ్యులు ఆదర్శ ప్రాయంగా పనిచేశారు. ప్రత్యర్ధులు ఎన్నో అడ్డంకులు సృష్టించారు. వైసీపీ శ్రేణులు ధైర్యంగా ఎదుర్కొన్నారు. ఈసందర్భంగా జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరావు మాట్లాడుతూ వైసీపీ విజయం కోసం ఎంతో కష్టపడ్డారు ఐదేళ్ళుగా కె కె రాజు నిత్యం ప్రజల మధ్యనే వున్నారు. రాష్ట్రంలో వైసీపీ గెలుపు ఖాయం చొక్కాకుల వెంకట్‌రావు మాట్లాడుతూ ఎండనక వర్షం లోనూ పనిచేసిన వైసీపీ శ్రేణులకు ధన్యవాదాలు తెలిపారు. కె కె రాజు విజయాన్ని ఎవరు అడ్డుకోలేరు అని కె కె రాజు గెలుపు ఖాయం చెప్పారు. రాజ్యసభ సభ్యుడు గొల్ల బాబురావు మాట్లాడుతూ విశాఖ జిల్లాలో సూపర్ హీరో కె కె రాజు అని గత ఎన్నికల్లో ఓటమి చెందినా ప్రజా సేవలో జీవించారు. సీఎం జగన్‌కి వీర విధేయుడు కె కె రాజు అని కొనియాడారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రాకుండానే కూటమి దుష్ప్రచారం చేసింది.మహిళలు పెద్ద ఎత్తున ఓట్లు వేశారు అని వివరించారు. జూన్ 4న ఉత్తరంలో వైసీపీ విజయోత్సవం చేసుకుందాం అని తన శేష జీవితం విశాఖ సిటీలోనే గడుపుతాం అని తెలిపారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, అధికసంఖ్యలో ప్రజలు, మాజీ మ్మెల్యే తైనాల విజయ్‌కుమార్, వీఎంఆర్డీఏ చైర్మన్ సనపల చంద్రమౌళి, వుడా మాజీ చైర్మన్ రవి, వైసీపీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పేడాడరమణకుమారి మాజీ కార్పొరేటర్ పీలా ఉమారాణి, కార్పొరేటర్లు, వెంకటరమణ, సారి పల్లి గోవింద్ అశోక్‌రెడ్డి, సన్యాసిరావు బొడ్డేటి కాశీ విశ్వనాథ్, అధిక సంఖ్యలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు ప్రశాంతంగా ముగిసాయన్న నిర్లక్ష్యం వద్దు

**అనకాపల్లి, మే16 , ప్రభాత వార్త:**

ఈ నెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికలు తరువాత జరిగిన సంఘటనలు తీసుకోవాల్సిన భద్రత చర్యలపై విశాఖపట్నం రేంజ్ పరిధిలోని విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురంమన్యం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల ఎస్పీలు, ఇతర పోలీస్ అధికారులతో విశాఖ రేంజ్ డిఐజి శ్రీ విశాల్ గున్ని గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు మాసాలుగా రేంజ్ పరిధిలో పోలీసు అధికారులు, సిబ్బంది చాలా కష్టపడి, ప్రణాళిక బద్ధంగా క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పని చేయడం వల్ల ఈ నెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో చిన్న చిన్న సంఘటనలు మినహా ఎన్నికలను ప్రశాంతయుతంగా నిర్వహించుకోగలిగామని, అందుకు కృషి చేసిన అధికారులు, సిబ్బందిని ఆయన అభినందించారు. ఎన్నికల తరువాత మన ప్రాంతం ప్రశాంతంగా ఉందన్న నిర్లక్ష్యం వద్దని, మరో 15 రోజులు ప్రతి ఒక్కరూ ఇదే స్ఫూర్తి నిబద్ధతతో పనిచేయాలని ఆదేశించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉద్రిక్తత పరిస్థితులు ఉన్నాయని మన ప్రాంతంలో ఎటువంటి శాంతి భద్రతల సమస్యలు ఉత్పన్నం కాకుండా క్షేత్రస్థాయిలో మరింత సమర్థవంతంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. పోలింగ్‌కు కొద్ది రోజులు ముందు, పోలింగ్ రోజు, పోలింగ్ తరువాత గ్రామాల్లో చోటు చేసుకున్న చిన్న చిన్న సంఘటనలు పట్ల నిర్లక్ష్యం వద్దని, ఆయా గ్రామాలను అధికారులు పలు మార్లు సందర్శించాలని గ్రామ పెద్దలు, గ్రామస్తులతో మమేకమై వారిని వివాదాలకు దూరంగా ఉండాలని, ఒకరితో ఒకరు శాంతియుతంగా మెలగాలని విజ్ఞప్తి చేయాలన్నారు. గ్రామాల్లో చురుకుగా ఉన్న వ్యక్తులను, రాజకీయంగా విదాలు సృష్టించే వ్యక్తులను గుర్తించి వారిని పోలీస్టేషన్‌కు పలిచికి కౌన్సెలింగ్ చేయాలని, క్షేత్రస్థాయిలో రాజకీయ పార్టీలకు అతీతంగా పారదర్శకంగా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని అధికారులను ఆయన ఆదేశించారు. జూన్ 4న జరిగే కౌంటింగ్ నిర్వహించే కేంద్రాల వద్ద కూడా భద్రత ఏర్పాట్లు చేయాలని, వాటిని జిల్లా ఎస్పీలు ముందుగానే సమీక్షించాలని జిల్లా ఎస్పీలను ఆయన ఆదేశించారు. జిల్లా ఎస్పీ ఎం.దీపిక, పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, శ్రీకాకుళం జిల్లా ఎస్పీ ఆర్.రాధిక, అనకాపల్లి జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ, ఎఎస్ఆర్ జిల్లా ఎస్పీ తుసీం సిన్హా, విజయనగరం అదనపు ఎస్పీలు ఆస్మా ఫర్వీన్, శ్రీకాకుళ: అదనపు ఎస్పీ ప్రేమ్ కాజల్, పారవ్తఈపురం అదనపు ఎస్పీఓ దిలిప్ కిరణ్, పార్వతీపురం ఏఎస్పీ శ్రీజ సునీల్ పరోన్, తదతరులు పాల్గొన్నారు.

# పేషెంట్ల సహాయకులకు ఉచిత భోజనాలు పంపిణీ



**జగదాంబ, మే 16,ప్రభాతవార్త**

ప్రభుత్వ విక్టోరియా ఆసుపత్రిలో పేషంట్ల సహాయకులకు జగదీశ్వర్ రావు, శైలజ, సాయికీర్తన చోడవరపు, రీతు రాజ్ కడమటి రెండు రోజులు వరుసగా ఘోషా ఆసుపత్రి లో ఉచితంగా భోజనాలు, మజ్జిగ ను పంపిణి చేసారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అని, ఇలా నారాయణసేవలో పాల్గొనడం మాకు చాలా ఆనందంగా ఉందని, ఈ అవకాశం కల్పించి వివేకానంద సంస్థ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఘోషా ఆసుపత్రిలో భోజనాలు అందించడానికి దాతలు ముందుకు రావాలని కోరారు. జగదీశ్వరరావు, శైలజ దంపతులు, సంస్థ అధ్యక్షులు, సంస్థ సూరాడ అప్పారావు, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# జమాల్‌ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో క్రికెట్ కిట్ల పంపిణి

## చెరువు పూడిక తీతకు ఆర్థిక సహాయం

**చింతూరు ఎప్రిల్ 16ప్రభాతవార్త**




చింతూరు చెందిన డా॥జమాల్‌ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం జిన్నెలగూడెం యువతకు క్రికెట్ కిట్ అందజేశారు. ఆర్కూరు గ్రామస్తుల సాగునీటి కోసం చెరువు పూడికతీత కోసం రూ॥20వేలు విరాళంగా అందించా రు. డా॥జమాల్‌ఖాన్ చేతుల మీదుగా గురువారం అందజేశారు. ఈ సందర్భంగా అక్కడకు వచ్చిన సమీప గ్రామం అయిన పండ్రాజు పల్లి గ్రామస్తులు తమ గ్రామములో మంచినీటి బోరు వేయించాలని కోరగా ఆయన బోరు వేయించి గ్రామస్తుల మంచినీటి సమస్య తీరుస్తాను హామి ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెలో యువతి తల్లిదండ్రులకు చేదోడు వాదోడుగా ఉండాలని,వ్యవసాయ పనుల్లో సహాయం చేయాలని, కుటుబంలో అందరు కష్టపడి కుటుంబాలు ఆర్థికంగా బలం పుంజకునేటందుకు కృషిచేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమములో గ్రామపెద్దలు,మండల పెద్దలు ఎడవల్లి భాస్కర్,పొడియం అప్పారావు, గడేసుల ప్రేమ్‌చంద్,యస్. కె.రసూల్,సూఫి,పాయం మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# 18వ కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతి

**జగదాంబ, మే 16,ప్రభాతవార్త**

నగరంలోని వన్‌టౌన్ ప్రాంతంలో 147 సంవత్సరాల చరిత్రగల కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ఈనెల 18వ తేదీ వైశాఖ శుద్దదశమినాడు కన్యకాపరమేశ్వరి అమ్మవారి జయంతి మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించనున్నట్టు దేవాలయ సంఘం అద్యక్షులు ఆరిశెట్టిదినకర్ తెలిపారు. 18వ తేదీ తెల్వాఆరుజామున మూడు గంటలకు సుప్రభాతంతో మొదలై ప్రత్యేక క్షీరాభిషేకం, రజిత వస్త్రాలంకరణ, స్వరణపుష్పాములతో ప్రత్యేక పూజా కార్యక్రమం, 102 మంది మహిళలచే సామూహిక కుంకుమ పూజలు, వాసవి మూలమంత్రి హోమం వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలతోపాటు ధ్యాహ్నాం 12 గంటలకు పేదలకు అన్నదానం (అన్నసమారాధన) నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈకార్యక్రమానికి సంబంధించిన కరపత్రంను కార్యకర్తల సమావేశంలో ప్రముఖ వ్యాపారవేత్త డాక్టర్ ఉప్పలభాస్కరరావు (శ్రీవంశీ టెక్స్‌టైల్స్ అధినేత) అమృత హస్తాఆలతో విడుదలచేసినట్టు తెలిపారు. సంఘ కార్యదర్శిగ్రంధి రామకృష్ణారావు, కోశాధికారి సుగ్గుశివకుమార్, కార్యక్రమ నిర్వహణ కమిటి చైర్మన్‌లు బాదందినేష్, డాక్టర్ గోగుల సువర్ణకుమార్, కడిమిశెట్టినవీన్ తదితరులు పాల్గొన్నారు. అమ్మవారి జయంతిపర్వదిన సందర్భంగా నిర్వహించే కార్యక్రమాల్లో నగరంలోనఅ ఆర్యవైశ్యులు అందరూ పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలు, తీర్థప్రసాదాలు గైకొనాలని కోరారు.

# వివేకానంద వ్యవస్థాపక సభ్యుడు స్వర్గీయ దూడరాజుకు ఘన నివాళి



**జగదాంబ, మే 16,ప్రభాతవార్త**

శ్రీస్వామి వివేకానంద స్వచ్చంద సేవా సంస్థ వ్యవస్థాపక సభ్యులు, స్వర్గీయ దూడరాజు ప్రధమ వర్ధంతి కార్యక్రమాన్ని వివేకానంద సంస్థ ఘనంగా న్విహించారు. ఈకార్యక్రమా నికి వివేకానందసంస్థ గౌరవాధ్యక్షుడు డాక్టర్ సిఎంఎ జహీర్ అహ్మద్, వైఎ స్సార్సీపి నాయకులు ద్రోణంరాజు శ్రీవాత్సవ ముఖ్యఅతిథులుగా పాల్గొని దూడరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సీనియర్ సభ్యుడు దూడరాజు వివేకానంద సంస్థ స్థాపనలో ఎంతో కీలకపాత్రపోషించారన్నారు. అటువంటి మంచి వ్యక్తి మనకు దూరంకావడం భాధకరమన్నారుఅనంతరం పేద ప్రజలకు బహుమతులను అందచేసి, అన్నదానంనిరవహించారు. తమతో సమానంగా భాధ్యతలు నిర్వహించి సంస్థ అభివృద్ధిలో ఎంతో కృషిచేసిన దూడరాజు మన మధ్యలేనందుకు సూరాడ అప్పారావు భావోద్వేగానికి లోనయ్యారు. ఈ కార్యక్రమంలో సంస్థ ససభ్యులు సత్తిబాబు, అప్పలకొండ, ముత్యాలు, సిహెచ్.పైడి రాజు, డి.లక్ష్మణ, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

# టిక్కెట్ తనిఖీ సిబ్బంది రికార్డు

**విశాఖపట్నం,మే 16 ప్రభాతవార్త**



వాల్తేరు డివిజన్ యొక్క వాణిజ్య విభాగం ఏప్రిల్ నెలలో విశేషమైన విజయాన్ని నమోదు చేసింది. టిక్కెట్ తనిఖీ సిబ్బంది తమ పనితీరులో మరెంత పెంచారు. గత నెల మొత్తంలో వాల్తేయిర్ డివిజన్‌లోని టిక్కెట్ చెకింగ్ సిబ్బంది 47,837 ప్రత్యేక డ్రైవ్‌లను నిర్వహించారు. దీని వలన రూ2.8 కోట్ల టౌర్డ్ ఛార్జీలు పెనాల్టీలు వసూలు చేయబడ్డాయి. ఈ అత్యత్తుమ విజయం గత రికార్డులన్నింటినీ అధిగమించడమే కాకుండా ఈస్ట్‌కోస్ట్ రైల్వే జోన్‌లో అత్యధికంగా నమోదైన పనితీరుగా నిలిచింది. ఈ సందర్భంగా డివిజనల్ రైల్వే మేనేజర్ సౌరభ్ ప్రాసాద్ టిక్కెట్ చెకింగ్ సిబ్బందిని ప్రశంసించారు.

# సాహిత్య సేవా పురస్కారం-2024 ఏయూ

## అచార్య జర్రా అప్పారావు ఎంపిక

**పాడేరు,మే16,ప్రభాతవార్త:**



అచార్య చందు సుబ్బారావులిటరసీ మరియు కల్చరల్‌ట్రస్ట్ ప్రతీ యేటా ఇస్తున్న సాహిత్య సేవా పురస్కారం-2024 గానే విశాఖ ఆంధ్రా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అధ్యక్షులు అచార్య జర్రా అప్పారావు ఎంపి క చేసినట్టు ట్రస్ట్ కమిటీ ప్రకటించింది. సాహిత్య సేవా పురస్కా రం-2024 అవార్డును ఈనెల 18వ తేదీ విశాఖ పౌరగ్రంధాలయంలో చందుట్రస్ట్ నిర్వహించేకార్యక్రమంలో అచార్య జర్రా అప్పారావుకు అందించనున్నారు.

# డివిజన్‌లో 1623 మందికి బిసిజి టీకాలు

## డిప్యూటి డియంఅండ్‌హెచ్ఒ పుల్లయ్య

**చింతూరు ఎప్రిల్ 16ప్రభాతవార్త**



చింతూరు డివిజన్‌లో 1623మంది బిసిజి టికాలు వేయటం పూర్తి అయ్యిం దని చింతూరు డిప్యూటి డియంఅండ్ ావాచ్ఒ డా॥పుల్లయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఎర్రంపేటలోని ఎడబ్ల్యుసి సెంటర్‌లో వయోజన బిసిజి టికాపై అవగాహ న కార్యక్రమాన్ని నిర్వ హించారు.ఈ కార్యక్ర మానికి నోడల్ అధికారి డా॥రమేష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 60సం॥పైన ఉన్నవారు. 18సం॥పైన ఉన్నవారు ధూమపానం అలవాటు ఉన్నవాళ్ళు,పాత 5సం॥టిబి రోగులు తప్పక టికాలు వేయించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమములో తుసిపాక వైద్యాధికారి డా॥ఉదయ్‌కుమార్, సూపర్‌వైజర్ గంగరాజు,ఎయన్‌యంలు చిన్నలక్ష్మి,రోజారమణి తదితరులు పాల్గొన్నారు.

# స్ట్రాంగ్ రూములను తనిఖీ చేసిన కలెక్టర్

**విశాఖపట్నం,మే 16 ప్రభాతవార్త**



ఏయూ ఇంజనీరింగ్ కళాశాల పరిధిలో ఏర్పాటు చేసిన ఈవీఎంల స్ట్రాంగ్ రూములను జిల్లా ఎన్నికల అధికారి , కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ భద్రతాపరమైన చర్యలను పరిశీలించారు. అక్కడ పరిస్థితులను గమనించారు విధుల నిమిత్తం కేటాయించి అన్ని విభాగాల అధికారులు పోలీస్ సిబ్బంది విధి నిర్వహణపై ఆరా తీశారు. పార్లమెంట్ , అసెంబ్లీ నియోజవర్గాల ఈ వీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల తలుపులకు వేసిన సీళ్లను నిశితంగా పరిశీలించారు. అధికారులు. పోలీస్ సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆయన వెంట వివిధ అసెంబ్లీ నియోజవర్గాల ఆర్వోలు, ఇతర అధికారులు ఉన్నారు.

VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, Akondi Lakshmi Narasamma W/O Akondi Prabhakara Rao R/O 8-92-7A, Manta Vari Veedhi, Maharanipeta, Vizag changing my name from Akondi Lakshmi Narasamma to Akondi Lakshmi W/O Akondi Prabhakara Rao henceforth being called as **AKONDI LAKSHMI** for all purposes.
(Ro.No.6975)

★ I, PATIVADA ANJANEYA SWAMI S/O PATHIVADA CHINNAM NAIDU, R/O 3-55, MEDIVADA, RAVIKAMATHAM, VIZAG changing my name from PATIVADA ANJANEYA SWAMI to PATHIVADA ANJANEYA SWAMI S/O PATHIVADA CHINNAM NAIDU henceforth being called as **PATHIVADA ANJANEYA SWAMI** for all purposes.
(Ro.No.6981)

★ I, IJJADA SREELAKSHMI W/O IJJADA CHANDRA SEKHAR R/O 5-300, GANDHI NAGAR LANE-3, RAJAM, VIZIANAGARAM changing my name from IJJADA SREELAKSHMI to IJJADA SRI LAKSHMI W/O IJJADA CHANDRA SEKHAR henceforth being called as **IJJADA SRI LAKSHMI** for all purposes.
(Ro.No.6980)

★ I, AKONDI NIRANJAN RAMA VYASA MURTHY S/O AKONDI PRABHAKARA RAO R/O 18-92-7A, MANTA VARI VEEDHI, MAHARANIPETA, VIZAG changing my name from AKONDI NIRANJAN RAMA VYASA MURTHY to AKONDI NIRANJANA RAMA VYASA MURTHY S/O AKONDI PRABHAKARA RAO henceforth being called as **AKONDI NIRANJANA RAMA VYASA MURTHY** for all purposes.
(Ro.No.6976)

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.




## సింహాద్రి అప్పన్నను దర్శించుకున్న కె కె రాజు

విశాఖపట్నం, మే 16, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు గురువారం సింహాచలం శ్రీ వరహాలక్ష్మి నరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. దర్శనాంతరం కప్పస్తంభం ఆలింగనం చేసుకుని వేద పండితులు ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్య క్రమంలో సింహాచలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు సంపంగి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మే 18 నుంచి 21 వరకు కేరళ ఆయుర్వేద శిబిరం

విశాఖపట్నం, మే 16, ప్రభాతవార్త



ఆయుర్వేద పంచకర్మ విధానం ద్వారా దీర్ఘకాల రోగాలకు చికిత్స అందించేందుకు మే 18నుంచి 21వరకు కేరళ అయుర్వేద శిబిరం నిర్వహిస్తున్నట్లు వైద్యరాజ్ ఔషధాలయ మేనేజర్ దినప్ తెలిపారు. ప్రముఖ కేరళ వైద్యులు డాక్టర్ కే యం ఉన్నికృష్ణన్ నాయర్ 4రోజుల పాటు ఈ కేంద్రంలో అందుబాటులో ఉంటారని తెలిపారు. డాక్టర్‌ను సంప్రదించాలనుకేవారు అపాయింట్మెంట్ కొరకు 7875861446 లేదా ల్యాండ్ లైన్‌లో 08912568264నెంబర్‌లో సంప్రదించవచ్చున్నారు. చర్యవాధ్యులు ఆర్థరైటిస్ సైనసైటిస్ సోరియాసిస్ వత్తిడి ఈఎన్‌టి సమస్యలు, హైపర్ టెన్షన్ ఆర్థరైటీస్, నడుంనొప్పి, స్పాండిలైటిస్ మానసిక వత్తిడి, నిద్రలేమి వంటి వాటితో బాదపడే వారికి ప్రత్యేక వైద్య శిబిరంలో డాక్టర నాయర్ అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. మురళినగర్ శ్రీదేవి పార్కు సమీపంలో గల తమ కేంద్రంలో నేరుగా వచ్చి కూడా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చుని తెలిపారు.

## అపోలోలో అరుదైన సున్నితమైన ఆర్థోపెడిక్ శస్త్ర చికిత్స





ఆరిలోవ, మే 16, ప్రభాతవార్త

అపోలో హాస్పిటల్స్‌లో ప్రొఫెసర్ అండ్ హెచ్ఓడి డా॥ అబ్దుల్ డి ఖాన్ అరుదైన మరియు సున్నితమైన ఆర్థోపెడిక్ శస్త్ర చికిత్స (పెరోనియల్ టెండోస్కోపిక్ టెనోసినోవెక్టమీ) నిర్వహించారు. 24 ఏళ్ల యువకుడికి ఏడాది నుండి చీలమండ వెలుపల నొప్పి మరియు వాపుతో బాధపడుతున్నాడు. అతను విశ్రాంతి, నొప్పి నివారణ మందులు, బ్రేస్, ఫిజియోథెరపీ మరియు స్టెరాయిడ్ ఇంజెక్షన్లను ప్రయత్నించాడు. అతని ఎంఆర్ఐ స్కాన్ పెరోనియల్ టెనోసైనోవైటిస్‌ని నిర్ధారించి డా॥ ఖాన్ పెరోనియల్ టెండోస్కోపిక్ టెనోసైనోవెక్టమీని చేశారు. రోగి కోలుకొని 24 గంటల్లో డిశ్చార్జ్ అయ్యాడు. మన ఏపీ రాష్ట్రంలో చీలమండ వెలుపల ఇలాంటి సున్నిమైన టెండోస్కోపిక్ శస్త్రచికిత్స జరగడం ఇదే తొలిసారి జరగడం విశేషం. డాక్టర్ ఖాన్ మరియు అపోలో యాజమాన్యనికి రోగి కుటుంబసభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## కోతులగుట్ట ప్రభుత్వ వైద్యశాలను సందర్శించిన రాష్ట్ర నోడల్ అధికారి

కూనవరం, మే 16, ప్రభాతవార్త :



కూనవరం మండలం కోతులగుట్ట వద్ద నున్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ నోడల్ అధికారి డాక్టర్ రమేష్ గురువారం సందర్శించారు. ఆసుపత్రిలో నున్న చిన్న పిల్లల యూనిట్ (ఎస్ఎన్‌సియు) సందర్శించి 30 రోజులు చిన్న పిల్లలకు అందుతున్న వైద్య సేవలను డాక్టర్లను వివరాలు అడిగి తెల్సుకున్నారు. చిన్న పిల్లలకు అందిస్తున్న మందులను సైతం పరిశీలించారు. వివిధ వార్డులకు కూడా సందర్శించడం జరిగింది. రోగులకు అందుతున్న వైద్య సదుపాయాలను పరిశీలించారు. ఆయన వెంట చింతూరు డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ పుల్లయ్య, సిహెచ్‌సి సూపరింటెండెంట్ డాక్టర్ మహేష్‌బాబు, ఎస్ఎన్‌సియు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుభాష్, చర్మవ్యాధుల నిపుణులు డాక్టర్ శేషారెడ్డి, హెడ్‌నర్సు బొజ్జి సిబ్బంది పాల్గొన్నారు.

## పరిశ్రమల అవసరాలకు తగిన విధంగా గీతం కెమిస్ట్రీ కోర్సులు

విశాఖపట్నం, మే 16, ప్రభాతవార్త




పారిశ్రామిక అవసరాలకు తగిన విధంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్రవిభాగం బోధన పరిశోధన కార్యకలాపాలను నిర్వహిస్తోందని గీతం రసాయన శాస్త్రవిభాగం అధిపతి ప్రొఫెసర్ ఎన్‌విఎస్ వేణుగోలపాల్ పేర్కొ న్నారు. నగరంలోని వివిధ కళాశాల విద్యార్థు లకు గురువారం నిర్వహించిన రసాయన శాస్త్రం ఉజ్వల భవిష్యత్తు సదస్సులో ఆయన ప్రసంగించారు. ఔషధరంగం నుంచి అణు ఉత్పాదన రంగం వరకు రసాయ న శాస్త్రం విస్తరించిందని ఆయన పేర్కొన్నారు. ఔషధ పరిశ్ర మలు లారెన్స్ ల్యాబ్ రెడ్డీస్ ల్యాబ్ ఫైజర్ హెల్త్ కేర్‌లతో తమ విభాగానికి అవగాహన ఒప్పందాలు ఉన్నాయన్నారు. గీతం రసాయన శాస్త్ర విభాగం ప్రముఖ పరిశ్రమలకు తగిన విధంగా కోర్సులను రూపొందిస్తోందని ఈ కారణంగా డిగ్రీ, పీజీ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు నూరు శాతం ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని వెల్లడించారు. రసాయన శాస్త్రంలో నానో సైన్స్ గ్రీన్ కెమిస్ట్రీ, ఎనలిటికల్ కెమిస్ట్రీ మెటీరియల్ సైన్స్ ఆర్గానిక్ సింథసిస్ లపై గీతంలో పరిశోధనలు జరుగుతున్నాయని వెల్లడించారు. ఇప్పటి వరకు 100మంది పీహెచ్‌డీలను విభాగం ద్వారా పరిశోధకులు అందుకున్నారని తెలిపారు. గీతం రసాయన శాస్త్ర విభాగానికి కేంద్ర పరిశోధన సంస్థలు డీఎస్‌టి సహా సీఎస్ఐఆర్ పరిశోధన ప్రాజెక్టులను అప్పగించారని తెలిపారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు.

## త్రైమాసిక, సంవత్సరానికి కేవీబీ ఆర్థిక ఫలితాలు వెల్లడి

విశాఖపట్నం,మే 16 ప్రభాతవార్త

ముగిసిన మార్చి 31 కి సంబంధించిన త్రైమాసిక సంవత్సర ఆర్థిక ఫలితాలను కరూర్ వైశ్యాబ్యాంక్ (కెవిబి) ప్రకటించింది. కెవిబి నికరలాభంలో 45 శాతం అభివృద్ధిని నమోదు చేసుకుందని కేవీబీ మేనేజింగ్ డైరెక్టర్ రమేష్‌బాబు.బి చెప్పారు. అన్ని కాలాల్లోకీ అత్యధికంగా రూ1,605 కోట్లు సాధించిం దన్నారు. మొత్తం వ్యాపారం గత ఏడాది కన్నా 16.1 శాతం వృద్ధి సాధించిందన్నారు. త్రైమాసికంలో 3.33 పెరుగుతూ ఉందన్నారు. డిపాజిట్లు గత ఏడాది కన్నా 16.3 శాతం వృద్ధి చెందిందని ,త్రైమాసికంలో 4.0 శాతం పెరిగిందన్నారు. రుణ చిట్టా గత ఏడాదికన్నా6.4శాతం వృద్ధి చెంది. సిఎసి ఎ నిష్పత్తి 30.4 శాతంగా నిలిచిందన్నారు. పిసిఐ గత ఏడాదికన్నా 14.3 శాతం గత ఏడాదికన్నా 1బిపిఎస్ ,త్రైమాసికంలో 4,19శాతం పెరుగుదల నమోదయిందన్నారు. ఇతర ఆదాయాలు త్రైమాసికంలో 56.9శాతం, గత ఏడాదికన్నా 43.1 శాతం నిలిచిందన్నారు. ఖర్చు ఆదాయ నిష్పత్తిత్రై మాసికంలో 46.6 శాతం కగా, సంవత్సరంలో 48.3 శాతంగా నిలిచిందన్నారు. ఆర్ఓఎ త్రైమాసికంలో 1.76 శాతంగాను సంవత్సరానికి 1.63శాతం నమోదయిందన్నారు. త్రైమాసికంలో ఆర్ఓఇ 18.17 శాతంగా ,సంవత్సరానికి 15.98 శాతంగా నిలిచిందన్నారు. జిఎస్‌పిఎ 1.4శాతం, ఎన్‌ఎస్‌పిఎ 0.40 శాతం మూలధన పరిపూర్ణతా నిష్పత్తి (సిఆర్ఎఆర్) 16.67శాతం వుండగా సిఇటి 1నిష్పత్తి 15.46 శాతం నమోదయిందన్నారు. 2024 ఆర్థిక సంవత్సరానికి క్రెడిట్ కాస్ట్ కొత్త స్థాయిలో అతి తక్కువగా 65 బిపిఎస్‌గా వుందని వివిధ అంశాలు సరైన రీతిలో సాగుతున్నందున ఇప్పుడు తాము గ్రోత్ మార్గంలో వున్నామని అని అన్నారు. మేం స్థిరంగా కృషి చేసిన ఫలితంగా 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఎప్పుడూ లేనంత ఎక్కువగా రూ 1.605 కోట్ల వార్షిక నికరలాభం సాధించగలిగేమని చెప్పారు.

## బయో అగ్రి ఇన్పుట్స్ ఇనెరా బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంఎస్ ధోని

విశాఖపట్నం,మే 16 ప్రభాతవార్త

వ్యవసాయ జీవశాస్త్రాలను అభివృద్ధి చేస్తున్న సుదీర్ఘ అనుభవం గల ఆర్‌అండ్‌డి బయోసైన్స్ సంస్థ ఇనెరా ఎంఎస్ ధోనిని తమ బ్రాండ్ అంబాసిడర్‌గా ప్రకటించింది. ఈ భాగస్వామ్యంలో భాగంగా ధోని ప్రజలలో సుస్థిరమైన వ్యవసాయ బయో ఉత్పత్తుల వినియోగాన్ని ప్రోత్సహించ డం ద్వారా వ్యవసాయ పరివర్తనకు మద్దతును అందిస్తారని ఇనెరా ఫౌండర్ అనిల్ ఖరే అన్నారు. రసాయన రహిత వ్యవసాయం సాధించడం ఇనెరా ఉత్పత్తుల యొక్క లక్ష్యం ఇనెరాతో ఈ మార్పు కోసం పనిచేస్తున్నం దుకు గర్వపడుతున్నామన్నారు. వ్యవసాయం ఎప్పుడూ నా మనసుకు దగ్గరగా ఉంటుంది ఇనెరా అందించే గొప్ప పరిశోధ గల ఉత్పత్తులను ఉపయోగించి ప్రగతిశీల వ్యవసాయ పద్ధతులను అవలంబించే చాలా లక్షలాది మంది రైతులకు స్ఫూర్తినిచ్చేందుకు ఎదురు చూస్తున్నామన్నారు. వ్యవసాయంలో రసాయనిక ఉత్పత్తులకు సుస్థిర ప్రత్యామ్నాయాలుగా వ్యవ సాయ జీవశాస్త్రాలు ప్రపంచవ్యాప్తంగా పట్టు సాధిస్తున్నాయని కఠినమైన పర్యావరణ నిబంధనలు సేంద్రియ ఉత్పత్తులకు పెరుగుతున్న వినియోగదారుల డిమాండ్ కారణంగా ఉత్తర అమెరికా ఐరోపాలోని ప్రాంతాలు వీటిని అవలంబిస్తున్నాయి ఆసియా పసిఫిక్ లాటిన్ అమెరికాలో గణనీయమైన వృద్ధిని సాధిస్తున్నాయన్నారు. ఇటీవల భారత ప్రభుత్వం చేపట్టిన పరంపరాగత్ కృషి వికాస్ యోజన (పికెవివై) వంటి విధాన కార్యక్రమాలు బయో ఇన్పుట్‌లను ప్రోత్సహించడం వాటిని ఉపయో గించడానికి రైతులకు ఆర్థిక సహాయాన్ని అందించడం లక్ష్యంగా నిర్దేశించుకున్నాయని చెప్పారు.

## అంగరంగ వైభవంగా జీ మహోత్సవాలు

ఆరిలోవ, మే 16, ప్రభాతవార్త

ఆసక్తికరమైన కథలతో, ఆకట్టుకునే కదనాలతో సాగుతున్న సీరియల్స్‌తో పాటు భిన్నమైన కాన్సెప్ట్‌తో రూపొందుతున్న రియాలిటీ షోలు, ప్రత్యేక కార్యక్రమాలతో ప్రేక్షకులకు వినోదాన్ని పంచుతున్న జీ తెలుగు విజయవంతంగా 19వ సంవత్సరాలు పూర్తి చేసుకుందని మీడియా ప్రతినిధి తెలిపారు. సరికొత్త కార్యక్రమాలతో అన్ని వయసుల ప్రేక్షకులను అలరించడమే లక్ష్యంగా సాగుతున్న జీ తెలుగు 19 వసంతాల వేడుక అంగరంగ వైభవంగా జరిగిందని 19వ వార్షికోత్సవ ప్రత్యేక కార్యక్రమం జీ మహోత్సవం మే 19న సాయంత్రం 6 గంటలకు ప్రసారం కానున్నదని తెలిపారు. ఈ వేడుకలో జయప్రద, రమ్యకృష్ణ, కాజల్ అగర్వాల్ వంటి ప్రముఖ సెలబ్రిటీలు పాల్గొన్నారని 19 ఏళ్ల ప్రయాణం గురించి యాంకర్లు రవి, సిరి ఆసక్తికర విషయాలను పంచుకున్నారని, సీనియర్ జట్టుకి జయప్రద, జూనియర్ జట్టుకి రమ్యకృష్ణ నాయకత్వం వహించి విజయవంతంగా వార్షికోత్సవ వేడుకను జరుపుకున్నారు.

## సంజీవని నిధి ద్వారా కిడ్నీ బాధితుడికి రూ.లక్ష ఆర్థిక సాయం

విశాఖపట్నం,మే 16 ప్రభాతవార్త




పెదగంట్యాడ మండల పరిధిలో రెవెన్యూ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తూ కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న పై. సందీప్‌కు సంజీవని నిధి (డిస్ట్రిక్ట్ రిలీఫ్ ఫండ్) ద్వారా రూ.లక్ష ఆర్థిక సాయం అందించారు. జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లికార్జున ఆదేశాల మేరకు విశాఖపట్టణం రెవెన్యూ డివిజన్ అధికారి డి.హుస్సేన్ సాహెబ్ గురువారం సందీప్ ఇంటికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులకు చెక్కు అందజేశారు. మందులు కొనుగోలు, ఇతర వైద్య ఖర్చుల నిమిత్తం సందీప్‌కు ఆర్థిక సహాయం సమకూర్చినట్లు ఆర్డీవో తెలిపారు. ఏపీ రెవెన్యూజిల్లా అసోసియేషన్ తరుపున అధ్యక్షులు ఎస్.ఎ.త్రి నాధరావు జిల్లా కలెక్టర్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

## రాష్ట్రాల సరిహద్దులు దాటుతున్న తాబేళ్ళ అక్రమ రవాణా

### అటవిశాఖ చెక్‌పోస్టులు దాటి ఒరిస్సాకు తరలింపు - అటవిశాఖ చెక్‌పోస్టు వద్ద వ్యాను పట్టివేతతో గుట్టురట్టు - 1600 తాబేళ్లు స్వాధీనం

చింతూరు ఎప్రిల్ 16ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలంలోని ఫోక్స్ పేట చెక్‌పోస్టు వద్ద వాహనంలో అక్రమంగా తరలిస్తున్న తాబేళ్లను ఫారెస్టు అధికారులు పట్టుకున్నారు. మైదాన ప్రాంతమైన రామచంద్రాపురం నుంచి రంపచోడవరం ఏజెన్సీ మీదుగా ఒడిశా ప్రాంతానికి వాటిని తరలిస్తుండగా ఫారెస్ట్ అధికారులు పట్టుకున్నారు. ఆ వాహనంలో 30 బస్తాల్లో సుమారు 1600 తాబేళ్లు ఉన్నట్లు గుర్తించారు. వాహనంపై భాగంలో ఉల్లిపాయ మూటలు ఉంచి కింద భాగంలో 30 బస్తాల్లో తాబేళ్లు తీసుకెళ్తున్నట్లు గుర్తించారు. దీంతో తాబేళ్లను తరలిస్తున్న వాహనంతోపాటు ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు జిల్లా ఫారెస్ట్ అధికారి నరేంద్రియన్ మీడియా సమావేశంలో తెలిపారు. సముద్ర తీర ప్రాంతాల నుంచి ఒరిస్సాకు తాభేళ్ళ అక్రమ రవాణా గుట్టుచప్పుడు కాకుండా సాగుతుంది.అటవిశాఖ చెక్‌పోస్టులు ఉన్నా అక్రమార్కులు పుష్పా సినిమాను తలపిస్తూ ఎదెచ్చగా తాభేళ్ళను అక్రమ రవాణా చేస్తున్నారు.ఒరిస్సాలో తాభేళ్ళ మాంసానికి భారీ గిరాకీ ఉండటంతో ఈ అక్రమ వ్యాపారం జోరందుకుంది.అటవిశాఖ చెక్‌పోస్టుల్లో పనిచేస్తున్న కొందరు, అక్రమార్కులకు అండగా నిలవటంతో తాభేళ్ళ అక్రమ రవాణా మూడు పువ్వులు ఆరుకాయలుగా మారింది.సముద్ర,నదీ తీరప్రాంతాల నుంచి తాభేళ్ళ అక్రమ రవాణా ఒరిస్సాకు చేరాలంటె చింతూరు మండలం తులసిపాక వద్ద అటవిశాఖ చెక్‌పోస్టును దాటాలి.అక్కడి నుంచి చింతూరు మండలం కల్లేరు వద్ద సీలేరు నదిపై ఉన్న వంతెనను అయినా దాటాలి.లేకుంటె కొత్తపల్లి వద్ద సీలేరు నదిపై పడవల ద్వారా అయినా ఒరిస్సా వైపు తరలించాలి.ఇదే మార్గం తప్ప మరో మార్గం లేదు.దాంతో ఈ ప్రాంతంలోని చెక్‌పోస్టులు దాటితె వారు గమ్యం చేరినట్టె.ఈ వ్యాపారం ఇప్పటిదా? అంటె కాదు? దశాబ్దాల చరిత్ర ఉంది.చింతూరు మండలం కల్లేరు వద్ద సీలేరు నదిపై వంతెన నిర్మాణం పూర్తి అయిన తరువాత ఈ వ్యాపారం మరింత జోరందుకుంది.అంతకు ముందు కొత్తపల్లి గ్రామం వద్ద నుండి పడవల ద్వారా సీలేరు నదిని దాటించి తాభేళ్ళ వ్యాపారం నిర్వహించేవారు.వంతెన ప్రారంభం కావటంతో వ్యాపారం ఊపందుకుంది.వారానికి మూడు నుంచి నాలుగు సార్లు వ్యానుల్లో తాభేళ్ళను తరలిస్తున్నా పట్టుబడింది మాత్రం రెండు మూడు సార్లు మాత్రమే.ఒరిస్సాలోని కొత్త,పాత 81 దీనికి అడ్డా కాగా అక్కడి బడా వ్యాపారులు పావులు కదుపుతూ వ్యాను బయలు దేరింది మొదలు గమ్యం చేరేవరకు ఎస్కార్టు వాహనాలను వాడటం,వాహనాలను తనిఖి చేసినా,ఎవరైనా ఆపినా భారీ ఎత్తున్న డబ్బును ముట్టజెప్పి గుట్టు చప్పుడుకాకుండా వ్యాపారాన్ని నిర్వహిస్తున్నారు.కాకినాడ,రాజమండ్రి,రామచంద్రాపురం వైపు నుంచి వ్యానుల్లో పైన ఉల్లిపాయ బస్తాలు,కొబ్బరికాయాలు,అరటిగెలలతో నింపి క్రింది భాగంలో అర ఏర్పాటు చేసి దాంట్లో దాదాపు 1200 నుంచి 1500కేజిలు ఉండేలా తాభేళ్ళను తరలిస్తున్నారు.పక్కా సమాచారం వచ్చినా కొన్ని సార్లు వ్యాన్లు మార్చటం, లేదా దారి మధ్యలో అంత అడవికావటంతో సరుకును వేరే వాహనాల్లోకి మార్చటంలో వీరు దిట్ట.గోకవరం,ఫోక్సు పేట, రంపచోడవరం, మారేడుమిల్లి,తులసిపాకల్లో అటవిశాఖ చెక్‌పోస్టులు ఉన్నా తాభేళ్ళ అక్రమ రవాణా ఎలా సాధ్యం అనేది ఉన్నతాధికారులు దృష్టి పెట్టాల్సిన అంశం.అంతేగాక తాభేళ్ళ అక్రమ వ్యాపారులు కొందరికి నెలవారి మాముళ్ళు ముట్టజెపుతున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి.గతంలో సైతం తులసిపాక చెక్‌పోస్టుపై అనేక ఆరోపణలు వచ్చాయి.అయితె అటవి ప్రాంతాల నుంచి వెళ్ళే వాహనాలను తనిఖి చేస్తున్న స్థాయిలో మైదాన ప్రాంతాల వైపు నుంచి అటవి ప్రాంతం వైపు వచ్చే వాహనాలను పెద్దగా తనిఖి చేయరు.స్మగర్లు అటవి ప్రాంతం నుంచి మైదాన ప్రాంతానికి కలప,గంజాయి వంటి తరలిస్తారు తప్ప, మైదాన ప్రాంతాల నుంచి తాభేళ్ళు,క్యాట్ ఫిష్ వంటివి మాత్రమే తరలిస్తారు.ఇది జగమెరిగిన సత్యం. అయితె తాజాగా బుధవారం రాత్రి ఒక ఇన్‌ఫార్మర్ ఇచ్చిన పక్కా సమాచారంతో ఫోక్సుపేట వద్ద అటవిశాఖ అధికారులు ఒరిస్సాకు తాభేళ్ళను అక్రమంగా తరలిస్తున్న వాహనాన్ని సీజ్ చేశారు.వాహనాన్ని తనిఖి చేయగా వ్యానులో రెండు అరలు ఉండటం.క్రిందిభాగంలో తాభేళ్ళతో నింపిన బస్తాలు ఉంచి,దానిపై మెస్ వంటి గట్టి అర ఏర్పాటు చేసి దానిపై ఉల్లిపాయ బస్తాలతో నింపివేశారు.దాంతో బస్తాలను క్రిందకు దింపి తనిఖి చేసిన అధికారులు మొత్తం 30 బస్తాల్లో 1589 తాభేళ్ళు ఉన్నట్టు గుర్తించారు.వాటిలో దాదాపు 163 తాభేళ్ళు మృతిచెందాయి.వ్యానులో ఉన్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేశారు.దాంతో తీగ లాగితె డొంక కదిలినట్టు తాభేళ్ళ అక్రమ రవాణా ఎలా జరుగుతుంది.దానికి ఎవరైనా తమ సిబ్బంది సహకరిస్తున్నారా ?అనే కోణంలో విచారణకు చర్యలు చేపడుతున్నట్టు సమాచారం.ఇలా తాభేళ్ళ అక్రమ రవాణాతో వ్యాను పట్టుబడటంతో అక్రమార్కుల గుట్టు రట్టు అయ్యింది.అయితె ఉన్నతాధికారులు స్పందించి అక్రమ వ్యాపారానికి అడ్డుకట్ట వేయటంతో పాటు చెక్‌పోస్టుల వద్ద సిబ్బంది కొరత లేకుండా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖి చేయటంతో పాటు సిసి కెమెరాలు ఏర్పాటు చేసి స్మగర్ల ఆటకట్టించాల్సిన అవసరం ఉంది. ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కోరుతూ ఈ కథనం.

## టీడీపీకి ఓటు వేసారంటూ వైసీపీ దాడులు

### టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ప్రణవ్‌గోపాల్

విశాఖపట్నం,మే 16 ప్రభాతవార్త



గడిచిన ఎన్నికల్లో టీడీపీకి ఓటు వేసినందుకు వైసీపీ దాడులు చేసిందని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రణవ్ గోపాల్ తెలిపారు. గురువారం బాధితులను పరిశీలించేందుకు టీడీపీ విశాఖ పట్నం పార్లమెంటు అధ్యక్షులు గండి బాబ్జి, మరికొంత మంది టీడీపీ నాయకులతో కలసి వెళ్ళారు. బాధి తులు కేజిహెచ్‌లో చికిత్స పొందుతున్న వారికి పరామర్శించారు. అనంతరం ప్రణవ్‌గోపాల్ మాట్లాడుతూ విశాఖపట్నంలో నూకాలమ్మ ఆలయం వద్ద నివాసం ఉంటున్నా వారి పై వైసీపీ మద్దతుదారులు ఓ ఇంట్లో ఇద్దరు మహిళలు, యువకుడిపై విచక్షణా రహజతంగా దాడి చేయడం దుర్మార్గపు చర్య అని ఆయన దుయ్యబట్టారు. ఓటమి తప్పదని ఆందోళనతోనే వైసీపీ నాయకులు డిప్రెషన్‌లోకి కార్యకర్తలు వెళ్ళిపోతున్నారని మాచర్ల, తాడిపత్రిలోలా విశాఖలోను మరణహోమానికి వైసీపీ తెరలేపిందని ఆయన తెలిపారు. వైసీపీకి ఓటు వేయలేదని విశాఖ నూకాలమ్మ ఆలయం వద్ద ఇద్దరు మహిళలు, యువకుడిపై పాల్పడిన వైసీపీ నాయకులు కార్యకర్తలు ఎన్నికల్లో ఓడిపోతున్నారన్న బాధ కన్నా ఓడిపోతే ప్రజలు తిరగబడతారన్న భయం వైసీపీలో స్పష్టంగా కనపడుతుంది అని తెలియజేశారు. అందుకే గంజాయి, డ్రగ్స్ తీసుకొని మరి సామన్యలపై దాడులకు పాల్పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

## ఘనంగా వరసిద్ధి వినాయకుని ఆలయ వార్షికోత్సవం

నక్కపల్లి, మే 16, ప్రభాతవార్త



మండలం కేంద్రమైన నక్కపల్లి రాజీవ్ నగర్ కాలనీలో భక్తిశ్రద్ధలతో శ్రీ వరసిద్ధి వినాయకుని 12వ ఆలయ వార్షికోత్సవం సందర్భంగా వేలాది మంది భక్తుల నడుమ ఘనంగా నిర్వహించారు. బుధవారం ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారి ఊరేగింపు ఘనంగా ఏర్పాటు చేశారు. నక్కపల్లి పుర వీధుల్లో స్వామివారి ఊరేగింపు కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. ఈ వార్షికోత్సవ సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల నుంచి పలువురు భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వార్షికోత్సవ సందర్భంగా ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్న సుమారాధన కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొని ప్రసాదాలు స్వీకరించారు.



## వ్యాను-లారీ ఢీ.. ఒకనికి తీవ్రగాయాలు

నక్కపల్లి, మే 16, ప్రభాతవార్త

మండలంలోని గుడి చెర్ల జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని వ్యాను అదుపుతప్పి ఢీకొట్టడంతో ఒకరికి తీవ్ర గాయాలయ్యాయి. తుని నుంచి నక్కపల్లి వైపు వస్తున్న లారీ గురువారం ఉదయం గుడి చెర్ల వద్దకు వచ్చేసరికి సడన్ బ్రేక్ వేయడంతో వెనుకనిస్తున్న వ్యాను ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో వ్యాన్ డ్రైవర్ కి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## 24 నుండి 27వరకు ఎర్రగొండమ్మతల్లి జాతర

### పోస్టరు విడుదలచేసిన అరకుఎంపి గొడ్డేటిమాధవి, కమిటిసభ్యులు

కొయ్యూరు, మే16, ప్రభాతవార్త



ఈనెల24నుండి 27వరకు మండలంలోని నడింపాలెం, శరభన్నపాలెం గ్రామాల మద్య వెలసిన శ్రీశ్రీశ్రీ ఎర్రగొండమ్మతల్లి జాతరమహోత్సవాలు నిర్వహించనున్నట్టు అరకుఎంపి గొడ్డేటిమాధవి, ఉత్సవకమిటి సభ్యులు తెలిపారు. ఈమేరకు గురువారం ఉత్సవాలకు సంభంధించిన ప్రచారపోస్టర్లను ఉత్సవకమిటి సభ్యులతో కలిసి అరకుఎంపి గొడ్డేటిమాధవి విడుదల చేసారు. ఈ తీర్థమహోత్సవాలకు చుట్టుప్రక్కల గ్రామాలనుండేకాక మండలేతర గ్రామాలనుండి భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవకమిటి సభ్యులు నేనుసైతం ఛారిటబుల్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.శివప్రసాద్, శరభన్నపాలెం సర్పంచ్ కిముడుసత్యనారాయణ, ఎంపిటిసి లోకులసోమగాంధీ, నడింపాలెం మాజీసర్పంచ్ సాంబమూర్తి, కుమార్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మారుమూల మండపల్లిలో వైద్యశిబిరం

### జోరువానలో కాలినడకన వెళ్లిన వైద్యాధికారి, సిబ్బంది

కొయ్యూరు, మే16, ప్రభాతవార్త



మండలంలోని అతిమారుమూల యు.చీడిపాలెం పంచాయితీ, మండపల్లిలో గురువారం యు.చీడిపాలెం ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి, సిబ్బంది ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరానికి గురువారం ఉదయం జోరుగా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయక వైద్యాధికారి జయప్రకాష్, సిబ్బంది కాలినడకన చేరుకున్నారు. ఈ వైద్యశిబిరంలో 86మందికి వైద్యపరీక్షలు నిర్వహించి మందులు అందించారు. అలాగే బిసిజి వ్యాక్సినేషన్ చేసారు. కాగా గ్రామంలో ఎటువంటి జ్వరాలు నమోదుకాలేదు. వైద్యసిబ్బంది ఎంపిహెచ్ఇఒ గంగరాజు, హెచ్‌వి, ఎఎన్ఎం, హెల్త్‌అసి స్టెంటు, ఆశావర్కరు అలాగే ఎల్‌టి ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. కాగా మారుమూల మండపల్లి గ్రామానికి జోరువానలో వచ్చి వైద్యసిబ్బంది వైద్యశిబిరం నిర్వహించడంపట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

## బ్యాంకుఖాతాలో సొమ్ము మాయం?

### పోలీసులను ఆశ్రయించిన బాధితురాలు గాంమల్లయమ్మ

కొయ్యూరు, మే16, ప్రభాతవార్త



జాతీయగ్రామీణ ఉపాధిహామీ పనికి సంభంధించిన వేతనసొమ్ముతోపాటు, మేనెలకు సంభంధించి ప్రభుత్వం బ్యాంకుఖాతాలో జమచేసిన సామాజికపెన్షన్ సొమ్ము తన వ్యక్తిగత బ్యాంకుఖాతానుండి మాయమైందంటూ ఓ బాధితురాలు గురువారం కొయ్యూరు పోలీసులను ఆశ్రయించిన సంఘటనిది. మండలంలోని మర్రివాడ పంచాయితీ, దొడ్డవరం గ్రామానికి చెందిన గాంమల్లయమ్మ అనే మహిళకు చెందిన ఉపాధిహామీపనికి సంభంధించిన రూ.వేల సొమ్ముతోపాటు, మే నెలకు సంభంధించి పెన్షన్ సొమ్ము రూ.3000లు కలిపి మొత్తం సొమ్ము తమఖాతా నుండి అదృశ్యమయ్యాయని వాపోయారు. గ్రామానికి చెందిన ఇద్దరువ్యక్తుల పై అనుమానం వ్యక్తంచేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు బాధితురాలు తెలిపారు.

## దూసరపాములో 104 వైద్యశిబిరం

రాజవొమ్మంగి, మే 16, ప్రభాతవార్త




దూసరపాములో 104 వైద్యశిబిరం గురు వారం జరిగింది. రాజవొమ్మంగి పిహెచ్‌సి డా.స రోజ్ 63 మంది రోగులకు వైద్యపరీక్షలను నిర్వహించి మందులను ఇచ్చారు. ఈకార్యక్ర మంలో డా.సరోజ్, సిహెచ్ఓ పద్మావతి, హెచ్‌వి రమాబాయి,యం.యల్.హెచ్.పి.లక్ష్మణ్, ఎఎన్ ఎమ్ సుజాత, సిహెచ్ఓ సత్యవతి, 104 డిఇఓ శ్రీనివాస్, పైలెట్ శివకనకరాజు, ఎఎన్ఎమ్‌లు ఆశవర్కర్లు పాల్గొన్నారు. శుక్రవారం సూరంపాలెం గ్రామంలో 104 వైద్యశిబిరం జరుగుతుందని డిఇఓ శ్రీనివాస్ వెల్లడించారు.

## ఐదు గ్రామాల్లో దోమలు మందు పిచికారీ పూర్తి

### మలేరియా సబ్ యూనిట్ ఆపీసరు సి.హెచ్.ప్రసాద్

రాజవొమ్మంగి, మే 16, ప్రభాతవార్త




ఐదు గ్రామాల్లో దోమలు మందు పిచికారీ పూర్తి అయ్యిందని రాజవొమ్మంగి మలేరియా సబ్ యూనిట్ ఆపీసరు చీడిపల్లి ప్రసాద్ తెలిపారు. గురువారం రాజవొమ్మంగిలో పిచికారీ ప్రారంబమయ్యిందని అన్నారు. దాకరాయి, కొండపల్లి, డి. మల్లవరం, గింజర్తి, తంటికొండ గ్రామాల్లో పిచికా రీ పూర్తి అవ్వడంతో బాటు ఆగ్రామాల్లో దోమలు నివారణ వలన వచ్చే వ్యాధులుపై అవగాహన కల్పించారు. దోమతెరలను ప్రతీ ఒక్కరూ వినియో గించాలన్నారు. ఈకార్యక్రమంలోడా.సుష్మ, చీడిపల్లి ప్రసాద్, పల్లాల సోమరాజురెడ్డి, హెల్త్‌సూపర్‌వైజర్ సుధాకర్, హెల్త్‌అసిస్టెంట్ నానిబాబు, పిచికారీ సిబ్బంది పాల్గొన్నారు.

## యువ క్రీడాకారులకు సత్తువ, ప్రాముఖ్యతపై అవగాహన

ఆరిలోవ, మే 16, ప్రభాతవార్త




హౌస్ ఆఫ్ డాబర్ నుండి ఇన్‌స్టంట్ ఎనర్జీ డ్రింక్ అయిన డాబర్ గ్లూకోజ్ యువ క్రీడా ప్రతిభను ప్రోత్సహించ డానికి యువ క్రీడాకా రులలో శక్తి సత్తువ యొక్క ప్రాము ఖ్యత గురించి అవగాహన కల్పించడానికి ఎనర్జైజ్ ఇండియా అనే యెగా క్యాంపెయిన్ ను ప్రారంభించినట్లు ప్రకటించింది. భారతదేశం అంతటా ప్రధాన క్రీడాఅకాడ మీలు ప్రచారంలో భాగంగా డాబర్ గ్లూకోస్ ప్రముఖ వైద్యుడు, నిపుణులతో కూడిన ఎస్టీ సీ ఎస్ఎఐ బాక్సింగ్ అకాడమీ విశాఖపట్నం ఎనర్జీ స్టామినా మేనేజ్ మెంట్‌పై ప్రత్యక అవగాహన సెషన్‌ను నిర్వహించింది. యువ అద్లెట్లలో శక్తి సత్తువ యొక్క ప్రముఖ్యతను ప్రోత్సహి ంచడానికి వారి సంబంధిత క్రీడలలో రాణించడానికి అవసరమైన శక్తిని అందించ డానికి ఎనర్జైజ్ ఇండియా ప్రచారాన్ని ప్రారంభించడం ఆనందంగా ఉందని డాబర్ ఇండియా మార్కెటింగ్ హెడ్ - హెల్త్ సప్లిమెంట్స్ ప్రశాంత్ అగర్వాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డబార్ ఇండియాకు చెందిన దినేష్‌కు మార్, బాక్సింగ్ ద్రోణాచారి అవార్డు గ్రహీత వెంకటేశ్వర రావు, ఉషా నాగిశెట్టి ధ్యాన్‌చంద్ అవార్డు గ్రహీత దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## 24 నుండి పదోతరగతి సప్లమెంటరీ పరీక్షలు

### రంపచోడవరంలో పరీక్షా కేంద్రం : యంఇఓ.2 టి.సూరయ్యరెడ్డి

రాజవొమ్మంగి, మే 16, ప్రభాతవార్త

ఈనెల 24 తేదీ నుండి 31 తేదీ వరకూ పదోతరగతి సప్లమెంటరీ పరీక్షలు జరుగుతాయని యంఇఓ.2 టి.సూరయ్యరెడ్డి తెలిపారు.రంపచోడవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పరీక్షలను వ్రాయాల్సి ఉంటుందన్నారు. పరీక్షాకేంద్రానికి ముందుగా విద్యార్థులు చేరుకోవా లన్నారు. పరీక్షలు ఉదయం 9.30ని. నుండి మద్యాహ్నం 12.45 ని.వరకూ జరుగుతాయని వెల్లడించారు. విద్యార్థులు తమ పాఠశాలల ప్రదానోపాద్యాయుల నుసంప్రదించి హాల్‌టికెట్ల పొందాలన్నారు.

**బహిరంగ ప్రకటన**

మెస్సర్స్ బసీర ఫర్లిషర్స్ వారు సర్వే నెంబరు 125/Part లో వాల్తేరు వార్డు, జోన్-III, GVMC లిమిట్స్, విశాఖపట్నం జిల్లా, ఆంధ్రప్రదేశ్, పర్యావరణ అనుమతులు యొక్క ఆర్డర్ నెం.SEIAA/AP/VSP/IND/10/2023/5251/236.45 & 235.33, తేది. 30-01-2024 భవన నిర్మాణ ప్రాజెక్టు కోసం అనుమతులు పొందియున్నారు. ఆ ప్రతులు పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పు మంత్రిత్వశాఖ (MoEF & CC) వెబ్‌సైట్ నందు లభించును.



## ఆదమరిస్తే అంతే..

డుంబ్రిగుడ రూరల్, మే 16, ప్రభాతవార్త

ఇటీవల కురిసిన భారీ వర్షానికి మండలంలోని అరకు పాడేరు ప్రధాన రోడ్డు అరకు సమీపంలో గల బురద గడ్డ వద్ద రోడ్డు పక్కన పెద్ద గొయ్యి ఏర్పడి ఎంతో ప్రమాదకరంగా ఉంది. వాహన చోదకులు అదుపుతప్పి ఈ గోతిలో పడితే ప్రమాదానికే ముప్పు అవుతుంది. గొయ్యి ఏర్పడి నెలరోజులు కావస్తున్న ఆర్ అండ్ బి అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారు. రాత్రి సమయంలో ప్రయాణించాలంటే భయంకరంగా ఉంటుందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై అధికారులు స్పందించి గోతిని పూడ్చి ప్రమాదం లేకుండా చర్యలు తీసుకోవాలని పలువురు వాహన చోదకులు అంటున్నారు.

## డెంగ్యూ వ్యాధుల నివారణకు ర్యాలీ

డుంబ్రిగుడ రూరల్, మే 16, ప్రభాతవార్త



డెంగ్యూ వ్యాధి నివారణకై అప్రమత్తం గా ఉండి అందరూ అవగాహన కల్పించుకున్నపుడే డెంగ్యూ వ్యాధి నివారణ సాధ్యపడుతుందని కిలో గూడ పీహెచ్‌సీ వైద్య అధికారి నజీర్ బుల్ల అన్నారు. గురువారం జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైద్యాధికారి మాట్లాడుతూ డెంగ్యూ నివారణకు ప్రజలందరూ అవగాహన చేసుకోవాలని ఆయన అన్నారు. గ్రామంలో వీధిలో, డ్రైనేజీ కాలువల్లో ఎటువంటి రంధ్రాలు లేకుండా నీరు నిల్వ లేకుండా టైర్లు, కొబ్బరి బొండాలను దగ్గర్లో ఉంచకుండా జాగ్రత్తలు పాటించాలని ఆయన అన్నారు. సహకారంతోనే వ్యాధులనుంచి విముక్తి కలుగుతుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారి కుమార్ రత్న, ఎంపీహెచ్ఓ జానకి, కొడాలి, సిబ్బంది పాల్గొన్నారు.



## గుర్తుతెలియని వ్యక్తి మృతి

డుంబ్రిగుడ మే 16 ప్రభాతవార్త

మండలంలోని కురిడి రైల్వే గేట్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి రైలు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. సంఘటనపై సమాచారం చేయవలసిందని పోలీసులు వెల్లడించారు. ఈ సంఘటనపై ట్రైన్ ఢీకుండా లేదా ఆత్మహత్య చేసుకున్నాడా అన్న సంఘటనపై రైల్వే పోలీసులు ఘటనా స్థలాన్ని, మృతదేహాన్ని పరిశీలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

## ల్యాండ్ టైటిలింగ్ యాక్టులో మార్పులు చేయాలి

### జై భారత్ పార్టీ అధ్యక్షులు జె.డీ. లక్ష్మీనారాయణ

అనకాపల్లి, మే 16, ప్రభాతవార్త



ల్యాండ్ టైటిలింగ్ యాక్టులో మార్పులు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని జై భారత్ నేషనల్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు జె.డీ.లక్ష్మీనారాయణ అన్నారు. అలాగే చట్టాలు ప్రజలకు మేలు చేసేలా దుర్మార్గులపై ఉక్కు పాదం మోపేలా ఉండాలని సూచించారు. అనకాపల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొని ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌పై అవగాహన కల్పించారు. ప్రస్తుతం ఏపీలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ అమలైతే సామాన్యులపై దుష్ప్రభావం చూపుతాదన్నారు. జ్యుడీషియరీ లేకుండా అధికారం అంతా ఎగ్జిక్యూటివ్ చేతుల్లో పెడితే రాజకీయ నాయకులు ఆడింది ఆట పాడిందే పాటగా ఉంటుందన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ చట్టంలో మార్పులు చేయాల్సి ఉందన్నారు. దీనికి మేధావులైన న్యాయవాదులు పూనుకోవాలని సూచించారు. చట్టాన్ని వ్యతిరేకిస్తూ అనకాపల్లి బార్ ఆధ్వర్యంలో 100 రోజులు నిరసన చేపట్టడాన్ని అభినందించారు. అనంతరం ఇటీవల ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని అభినందించారు. అధ్యక్షులు ఎంజెవి ఎన్.కుమార్, సెక్రెటరీ దుర్గారావు, ఉపాధ్యక్షులు రోజా, కోశాధికారి సందీప్, స్పోర్ట్స్ సెక్రటరీ మోహన్, లైబ్రేరియన్ జగపతి, ఎగ్జిక్యూటివ్ సభ్యులు మల్లేష్, రామచంద్రరావు, నరసింహం, తేజ, లీలాలను కండువాతో అభినందించారు. సీనియర్ న్యాయవాదులు రామచంద్రరావు, రమణయ్య, శ్రీనివాస్, రాజశేఖర్ తదితరులు జెడిను సత్కరించారు.

## మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ మాధవికి ఏయూ డాక్టరేట్



మాధవధార, మే 16, ప్రభాతవార్త

ఆంధ్ర విశ్వవిద్యాలయం మెకానికల్ ఇంజనీరింగ్ విభాగ పరిశోధక విద్యార్థిని, విశాఖలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఐ. మాధవికి డాక్టరేట్ లభించింది. విభాగ ఆచార్యులు ఎల్.ఎస్.వి ప్రసాద్ పర్యవేక్షణలో డీజిల్ ఇంజన్లలో ఉద్గారాలను తగ్గిస్తూ వాటి సామర్థ్యాన్ని పెంపొందించే దిశగా జరిపిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. బయో డీజిల్‌లో టైటానియం నానో పార్టికల్స్‌ను జోడించి ఇంధనంగా ఉపయోగించి ఈ పరిశోధనను నిర్వహించారు. ఏ.యూ ఉపకులపతి ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి నుంచి డాక్టరేట్ ఉత్తర్వులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిటిసి డా.జి.సి రాజారత్నం, ఏ.ఓ బి.రఘుబాబు పాల్గొని మాధవిని అభినందించారు. విభాగ ఆచార్యులు, పరిశోధకులు విద్యార్థులు, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ మాధవికి అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## రానున్నది రామరాజ్యం

### పెరిగిన ఓటింగ్ శాతమే నిదర్శనం సైకో పాలనకు స్వస్తికి -తన విజయమే లక్ష్యంగా పనిచేసిన కూటమి నేతలకు కృతజ్ఞతలు -ఫలితాలు ఆశించినదానికంటే ఎక్కువే వస్తాయి : గాజువాక కూటమి అభ్యర్థి పల్లా


గాజువాక,మే16,ప్రభాతవార్త



ఈనెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో గాజువాక నియోజకవర్గం వ్యాప్తంగా ఉన్న ఓటర్లలో చైతన్యం వెల్లువెత్తిందని కూటమి జనసేన, బీజేపీ, తెదేపా గాజువాక కూటమి అభ్యర్థి పల్లా శ్రీనివాస రావు అన్నారు. గురువారం గాజువాక క్లబ్‌లో జనసేన పిఏసీ సభ్యుడు కోన తాతారావు, భాజపా కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావుతో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. 57 రోజులుగా అలుపెరగకుండా పనిచేసి కూటమి విజయం కోసం పడిన శ్రమకు ఫలితం త్వరలోనే రానుందని చెప్పారు. గత ఐదేళ్లుగా రాక్షస పాలనతో జనం నలిగిపోయారని ఆరోపించారు. సంక్షేమం పేరుతో బటన్ నొక్కుతూ పన్నుల పేరుతో సామాన్యుల నుంచి ఓట నొక్కిన జగన్మోహన్ రెడ్డికి ఈ ఎన్నికల్లో ప్రజలు వ్యతిరేక ఓటు వేశారని, పన్నుల ఫలితాలతో వైసీపీ చాప చుట్టేస్తుందని అన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం యువత పడిన తాపత్రయం ఎన్నికల్లో కనిపించిందని తెలిపారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా క్యూలో నిల్చొని పొద్దుపోయినా సరే ఓటు వేయాలన్న దృఢ సంకల్పం అందరిలో కనిపించిందని అన్నారు. ఎన్నడూ లేని విధంగా ఈసారి ప్రతి ఒక్కరిలో కసి కొట్టొచ్చినట్లు కనిపించిందన్నారు. ప్రజలు తిరగబడితే ఎలా ఉంటుందో తెనాలిలో జరిగిన ఘటనే రుజువు చేస్తుందన్నారు. ఎన్నికల్లో అక్కడక్కడ చిన్న చిన్న పొరపాట్లు తలెత్తినా వాటిని సరిచేసుకొని అందరిని కలుపుకొని ముందుకు వెళ్లామని చెప్పారు. జూన్ 4న ఏపీలో పండగ వాతావరణం నెలకొంటుందని ఈ విషయంలో ఎలాంటి సందేహం లేదు అని అన్నారు. తనను గెలిపించడం కోసం అహర్నిశలు శ్రమించిన తెదేపా, భాజపా, జనసేన నేతలు, వీర మహిళకు, తెలుగు మహిళలు, మహిళా మోర్చా కార్యకర్తలు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన, బీజేపీ, తెదేపా నాయకులు, కార్యకర్తలు, మహిళ నేతలు పాల్గొన్నారు.

## అడల్ట్ బీసీజీ వ్యాక్సిన్ కార్యక్రమం ప్రారంభం

పీఎం పాలెం, మే 16, ప్రభాతవార్త



అడల్ట్ బీసీజీ వ్యాక్సిన్ ప్రారంభ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లాస్ట్ 5 ఇయర్స్‌లో టిబి వచ్చి తగ్గి పోయిన వాళ్ళు, 18 ఏండ్లు నిండిన వాళ్ళు, స్మోకింగ్ పాగ తాగేవారు, షుగర్ వ్యాధి ఉన్న వాళ్ళు బిఎంఐ 18 కన్నా తక్కువ ఉండేవారు, టీబీ పేషంట్స్ క్లోజ్ కాంటాక్ట్స్ ఈ 6 క్రైటేరియా అనేది చాలా అవసరం మని అలాగే టీబీ వ్యాక్సిన్ వేయకూడని వాళ్ళు ఇప్పుడు టిబి వ్యాధి ఉండి టిబి మందులు వాడుతున్న వాళ్ళు, ప్రెగ్నెంట్ లేదా పాలు ఇచ్చే తల్లులు హెచ్ఐవి లేదా ఎయిడ్స్, టిబి ప్రివెంటివ్ ట్రీట్మెంట్ తీసుకున్న వాళ్ళు, వ్యాక్సిన్ రోజు జ్వరం, దగ్గు, జలుబు ఉన్న వాళ్ళు, వ్యాక్సిన్ వేసినపుడు రియాక్షన్స్ వచ్చిన వాళ్ళు, కిడ్నీ ఆర్ లివర్ ట్రాన్స్ ప్లాంట్ చేసుకొని మందులు వాడుతున్న వాళ్ళు, బ్లడ్ డొనేషన్ చేసిన 3 నెలలు వరకు వేయకూడదు, 18 ఏండ్లు దాటని వాళ్ళు తీసుకోకూడదని తెలిపారు. యూపిహెచ్‌సి ఆరోగ్య సిబ్బంది, సీనియర్ టిబి.లాబ్ సూపర్‌వైజర్ వి.వీరబ్రహ్మం హాజరయ్యారు.

## వర్షానికి కూలిన మెట్లు... అవస్థలు పడుతున్న వాంబే కాలనీ వాసులు

పీఎం పాలెం, మే 16, ప్రభాతవార్త



భీమిలి నియోజకవర్గం, మధురవాడ, 7వ వార్డు వాంబేకాలనీ, 40వ బ్లాక్‌లో రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి బ్లాక్‌లో ఉన్న మెట్లు అమాంతంగా కూలిపోయి అవస్థలు పడుతున్నారు. ఈ విషయాన్ని తెలిసిన వెంటనే టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతి శివాజీ వాంబేకాలనీ వాసులను, 40–బ్లాక్‌లో ఉన్న వలను ఈరోజు ఉదయం పరామర్శించడానికి వెళ్లారు. ఈ విషయాన్ని 7వ వార్డు కార్పొరేటర్ పిల్లా మంగమ్మ, వెంకట్రావు పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లాతనని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీను, వరలక్ష్మి, హసీనా, లీలా, ఎన్.లక్ష్మి, సంతోషి, మహాలక్ష్మి, భారతి, సీతారాం, ఈశ్వరరావు, పులపర్తి నూకాలమ్మ, హేమంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ డెంగ్యూ దినోత్సవం

పీఎం పాలెం, మే 16, ప్రభాతవార్త



జాతీయ డెంగ్యు దినోత్సవం సందర్భంగా విశాఖపట్నం జీవీఎంసీ గాంధీ విగ్రహం నుండి తులసి రాజ్, జిల్లా మలేరియా అధికారి వారు, డా.జగదీష్ చంద్ర ప్రసాద్, జిల్లా సర్వేలెన్స్ అధికారి వారి సమక్షంలో ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీ గాంధీ విగ్రహం నుండి లలితా జువెల్లరీ మీదుగా ఏపిఎస్సార్‌టిసి కాంప్లెక్స్ కూడలి, మెయిన్ రోడ్ ద్వారా మరల జీవీఎంసీ చేరుకొని అక్కడ మానవహారంగా ఏర్పడ్డారు. జాతీయ డెంగ్యు దినోత్సవంను ఉద్దేశించి జిల్లా మలేరియా అధికారి వారు మాట్లాడుతూ మన రాష్ట్రంలో మొట్ట మొదటి డెంగ్యు కేసు 1964 లో విశాఖపట్నం జిల్లాలో నమోదయ్యిందని ఈ వ్యాధికారక క్రిమి ఆర్బో వైరస్ జాతికి చెందింది అని ఈ వైరస్ కలిగిన ఈడిస్ ఈజిప్ట్ జాతి దోమ ద్వారా రోగ గ్రస్తుల నుండి ఆరోగ్యవంతులకు సంక్రమిస్తుందని కుట్టిన తర్వాత 5 నుండి 8 రోజులలోపు వ్యాధి లక్షణాలు బయట పడతాయని, జ్వరం ఉధృతంగా ఉంటుందని, తలనొప్పి ఉంటుందని, పంటి కదలికలు తగ్గడమే కాకుండా కదిలించినపుడు భరించలేని నొప్పిగా మారుతుంది, కండరాలు, కీళ్ళ నొప్పులు, వాంతి ఐనట్లు భ్రాంతి కలగడం, నోరు ఎండిపోవడం, రక్తపోటు నమోదు చేయలేనంతగా పడిపోవుట, ఈ పై లక్షణాలలో ఎటువంటి లక్షణాలు ఉన్న వెంటనే నిర్ధారణ కొరకు ఆసుపత్రికి వెళ్ళాలి అని తెలిపారు. డా.జగదీష్ చంద్రప్రసాద్, జిల్లా సర్వేలెన్స్ అధికారి వారు మాట్లాడుతూ ఈ దోమలు వృద్ధిచెందే ప్రదేశాలు లేకుండా చూచుట, దోమకాటుకు గురికాకుండా దోమతెరలు వాడుట, కిటికీలకు మెష్‌లు ఏర్పాటు చేసుకోవడం, కాళ్ళు, చేతులు పూర్తిగా కవర్ అయ్యేలా దుప్పటి కప్పుకోవడం మరియు ఇళ్ళల్లోని కూలర్లు, కుండీలలోని నీటిని ఖాళీ చేసి 3 రోజులకోసారి పూర్తిగా ఎండబెట్టవలెను. ఇంటిపైన ఓవర్ హెడ్ ట్యాంక్ పైన మూతలు సరిగా పెట్టవలెను, ఇంటి చుట్టు పక్కల నీరు నిలువ లేకుండా చూసుకొనవలెను. ఏడిస్ దోమ నీరు నిలువ ఉన్న చోట వృద్ధి చెందును కనుక పగిలిన సీసాలు, కొబ్బరి బొండాలు, ఖాళీ టైర్స్, వంటి వాటిలో నీరు నిలువ లేకుండా జాగ్రత్త వహించాలి. తదుపరి ఈ జాతీయ డెంగ్యు దినోత్సవం సందర్భంగా విశాఖ ప్రజలందరికి అన్ని ప్రాథమిక, పట్టణ ఆరోగ్య కేంద్రములలోను, మలేరియా కేంద్రాలలోను ముఖ్యంగా ఆర్‌జె ఫరఖ్, 93.8 ఎఫ్ఎం మేనేజర్ రేడియో మిర్చి వారి ద్వారా జిల్లా మలేరియా అధికారి తులసి రాజ్, డా.జగదీష్ చంద్ర ప్రసాద్, డిస్ట్రిక్ట్ సర్వేలేన్స్ అధికారి వారి ద్వారా అవగాహన కలుగచేశారు. ఈ ర్యాలీలో జీవీఎంసీ బయోలజిస్ట్, ఎన్ఎంఈపి సిబ్బంది, యుఎంఎస్ సిబ్బంది, జీవీఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

## అడల్ట్ బి.సి.జి. వాక్సిన్ కార్యక్రమం ప్రారంభం

పీఎం పాలెం,మే 16, ప్రభాతవార్త



విశాఖపట్నం జిల్లాలో స్వర్ణ భారతి పట్టణ ఆరోగ్య కేంద్ర పరిధిలో గల టిపిటి కోలనీలో, ఆనందపురం ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల గంభీరం, చందక ప్రాంతాలలో అడల్ట్ బి.సి.జి. వాక్సిన్ డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి అధ్యక్షతన రాష్ట్ర నోడల్ అధికారి డా.నిర్మలాగౌరీ వారి ఆధ్వర్యంలో ప్రారంభించారు. డా.పి. జగదీశ్వర రావు వారు మాట్లాడుతూ ఈ అడల్ట్ బి.సి.జి. వాక్సిన్ మూడు నెలల వరకు కొనసాగుతుందని అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో ఉచితంగా అందచేస్తారని తెలిపారు. మరియు ఆనందపురంలో స్వయంగా వాక్సినేషన్ కు హాజరై అక్కడ ప్రజలకు ఈ వాక్సిన్ గురించి వివరిస్తూ 18సం.ల వయస్సు నిండి 60 సంవత్సరముల వయస్సు దాటిన వారు కూడా ఈ వాక్సిన్ తీసుకోవచ్చునని అందరకి ఉచితంగా వేయడం జరుగుతుందని, కనుక ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలిపారు. వాక్సిన్ వేయించుకోడానికి ఎవరూ భయపడనవసరం లేదని ఈ వాక్సిన్ అడిషనల్ డోసు మాత్రమే నని దీనివలన టి.బి. రాకుండా పని చేస్తుందని, తెలిపారు. రాష్ట్ర నోడల్ అధికారి అయిన డా.నిర్మల గౌరీ గారు ఈ అడల్ట్ బి.సి.జి. వాక్సిన్‌లో పాల్గొని వారు మాట్లాడుతూ ఈ వాక్సిన్ 6 రాష్ట్రాలలో పైలట్ ప్రాజెక్ట్ కింద ప్రారంభించారని అందులో మన ఆంధ్ర ప్రదేశ్ ఒకటని, ఆంధ్ర ప్రదేశ్‌లో కూడా 12 జిల్లాలలో మాత్రమే ఈ అడల్ట్ బి.సి.జి. వాక్సిన్ అమలు పరుస్తున్నామని అందులో విశాఖపట్నం ఒకటని తెలిపారు. కనుక ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా తెలిపారు. తదుపరి డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి విశాఖపట్నం వారు మరియు రాష్ట్ర నోడల్ అధికారి డా.నిర్మల గౌరీ ఆనందపురం ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పరిదిలో గల గంభీరం, చందక ప్రాంతాలలో జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డా.పూర్ణేంద్ర బాబు, డా.ఎస్.జీవనరాణి, డా.బి.ఉమావతి, జిల్లా నోడల్ అధికారి, పట్టణ, ప్రాధమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు పాతపరదేశీపాలెం తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

భీమునిపట్నం, మే 16, ప్రభాతవార్త

ప్రోలాకి శ్రీనివాసురావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు, ఆపరేషన్, జోన్–3, విశాఖపట్నం, వారి సూచనల మేరకు తేదీ 17న శుక్రవారం ఉదయం 9నుండి మధ్యాహ్నం 4గంటల వరకు 33కెవి పాతపరదేశీ పాలెం, బోయపాలెం, కాపులుప్పడ లైన్‌లను తాకుతున్న చెట్ల కొమ్మలను తొలగించుట, ఇతర మరమ్మత్తుల నిమిత్తం పాత పరదేశీపాలెం కాపులుప్పడ, కల్లివానిపాలెం, మంగమరిపేట, తిమ్మాపురం, నగరపాలెం, కాపులదిబ్బడిపాలెం, మొదలైన ప్రాంతాలకు విద్యుత్ నిలుపుదల చేయబడునని తెలిపారు.

## ఉచిత మెగా కంటి వైద్య శిబిరం రేపు

భీమునిపట్నం, మే 16,ప్రభాతవార్త

ఈ నెల 18న విశాఖ శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వారిచే భీమిలి నీడి వెల్ఫేర్ అసోసియేషన్, వెంపాడ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో తగరపువలస సాయి రవీంద్ర స్కూల్‌లో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నారు. శనివారం ఉదయం 8గంటలు నుండి మధ్యాహ్నం 2గం.ల వరకు ఈ కార్యక్రమం ఉంటుందని, ఈ శిబిరంలో అన్ని కంటి సమస్యలకి ఉచితంగా కంటి పరీక్షలు చేయనున్నారని, అవసరమైన వారికి కంటి అద్దాలు ఉచితంగా ఇవ్వనున్నారని నిర్వాకులు తెలిపారు. కంటి శిబిరంలో ఆపరేషన్‌కు ఎంపికైన వారు ఆరోగ్యశ్రీ, ఆధార్ కార్డ్, బ్యాంక్ అకౌంట్ బుక్, ఫోన్ నెంబర్, రెండు జతలు బట్టలు, కంచం, గ్లాస్ తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. ఈ అవకాశాన్ని పరిసర గ్రామ ప్రజలు వినియోగించుకోవాలన్నారు. వివరాలకు వెంపాడ శ్రీనివాస రెడ్డి వాండ్రసి సతీష్, వై.పైడిరాజు, సంప్రదించాలని కోరారు.

## రామాలయం నిర్మాణం కొరకు విరాళం అందజేత

భీమునిపట్నం, మే 16, ప్రభాతవార్త



పద్మనాభం మండలంలోని రెడ్డిపల్లి పంచాయతీ పరిధి రెల్లిపేట గ్రామంలో అసంపూర్తిగా ఉన్న రామాలయం నిర్మాణం పూర్తి చేయడానికి అనంత పద్మనాభ సేవాసంస్థ అధ్యక్షుడు డి.గోపాల కృష్ణమూర్తి రాజు, (గోపీ బాబు) సంస్థ తరపున గురువారం రూ.50 వేలు విరాళంగా ఇచ్చారు. ఈమేరకు గ్రామ పెద్దలకు విరాళం మొత్తాన్ని అందజేశారు. ఈసందర్భంగా గోపీబాబు మాట్లాడుతూ ఇతర దాతల సహకారంతో మూడు నెలల్లో ఆలయ నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. గర్భాలయంలో గ్రానైట్ కూడా వేయిస్తామన్నారు. అనంతవరం మాజీ ఉపసర్పంచ్ గేదేల చంద్రరావు రూ.20వేలు విరాళం ఇస్తామని ప్రకటించారన్నారు. ఈకార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు కె.దామోదరరావు, టీడీపీ మాజీ అధ్యక్షుడు పీవీ రమణ, కర్నెడ్డి శ్రీరాములు, పాల్గొన్నారు.

## గంటాను కలిసిన పాండ్రంగి తెలుగుదేశం నాయకులు

భీమునిపట్నం, మే 16, ప్రభాతవార్త



భీమిలి నియోజకవర్గం కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావును పద్మనాభం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోరాడ రమణ నేతృత్వంలో పాండ్రంగి గ్రామ తెలుగుదేశం నాయకులు గంటాని కలిసి పుష్పగుచ్ఛాలిచ్చారు. ఈ సందర్భంగా పద్మనాభం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కోరాడ రమణ, జరిగిన ఎన్నికలలో మండలంలో 22 పంచాయితీల నుండి 6000 పైన ఓట్లు మెజార్టీ తెలుగుదేశం పార్టీకి వస్తుందని గంటాకు తెలిపారు అదేవిధంగా, పాండ్రంగి గ్రామ టీడీపీ నాయకులు, పాండ్రంగి గ్రామపంచాయితీ నుండి 1000ఓట్లు పైన తెలుగుదేశం పార్టీకి మెజార్టీ వస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా గంటా వారిని అభినందించారు. గంటను కలిసిన వారిలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోరాడ రమణ పాండ్రంగి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు మహంతి అప్పల రమణ పాండ్రంగి మాజీ ఎంపీటీసీ పిన్నింటి వెంకటరావు ఉన్నారు.

## స్ట్రాంగ్ రూం తనిఖీ చేసిన జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయసునీత

### పాడేరు, అరకు రిటర్నింగ్ అధికారులు

పాడేరు, మే16, ప్రభాతవార్త



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంలను జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎం.విజయ సునీత గురువారం తనిఖీ చేశారు. అరకు అసెంబ్లీ నియోజకవర్గం, పాడేరు అసెంబ్లీ నియోజక వర్గం ఇవి ఎంలను భద్రపరిచిన గదులను పరిశీలిం చారు. అక్కడ ఏర్పాటు చేసిన సిసి కెమరాలు సక్రమంగా నిరంతరం పని చేసేలా చూడాలని ఆదేశిం చారు. భద్రతా సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండి పర్యవేక్షించాలని ఆదేశించారు. ఇతరులు డిగ్రీ కళాశాల ప్రాంగణంలోకి ప్రవేశించకుండా తగిన విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పాడేరు అరకువ్యాలీ అసెంబ్లీ నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులు జాయింట్ కలెక్టర్ భావనా పశిష్ట, ఐటిడిఏ పిఓ వి.అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

## జాతర సమయంలో బస్సుల డైవర్షన్ : జిల్లా కలెక్టర్ విజయ సునీత

పాడేరు, మే16, ప్రభాతవార్త



ఈనెల 19, 20, 21 తేదీలలో జరగనున్న పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మ వారి ఉత్సవ జాతరలో భాగంగా పాడేరు పట్టణంలో ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా విశాఖపట్నం నుండి పాడేరు చేరుకునే బస్సులు చెక్ పోస్ట్ నుండి తుంపాడ, సన్యాసమ్మపాలెం, ఆడారి మెట్ట మీదగా పాడేరు ఆర్టీసీ కాంప్లెక్స్‌కు చేరుకుంటాయని జిల్లా కలెక్టర్ ఎం.విజయ సునీత తెలిపారు. గురువారం బస్సుల డైవర్షన్ కోసం సంబంధిత అధికారులతో రోడ్ సర్వే జరిపిన జిల్లా కలెక్టర్ విజయసునీత మాట్లాడుతూ పట్టణంలో ఎట్టి పరిస్థితులలో ట్రాఫిక్ అంతరాయం కలగరాదని అదేవిధంగా ప్రయాణికులు, భక్తులు దర్శనం సజావుగా చేసుకోవడానికి వీలుగా పాడేరుకు బస్సులు నడపాల్సిందేనని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా బస్సు రూటులో గల అడ్డమండ వద్ద ఆర్ అండ్ బి అధికారులు మరమ్మతులు చేసిన కాజ్ వేను పరిశీలించారు. బస్సులు తిరగటానికి వీలుగా కాజ్‌వేకు మిగిలిన చిన్న చిన్న మరమ్మతులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ రూట్ సర్వేలో కలెక్టర్ తో పాటు ఆర్టీసీ డిపో మేనేజర్ వి.శ్రీనివాసరావు, ఆర్ అండ్ బి పర్యవేక్షక ఇంజనీర్ బాల సుందరబాబు, పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ నవీన్ కుమార్, ఆర్ అండ్ బిఏ ఈలు తదితరులు పాల్గొన్నారు.

## సిఐటియును విడి ఏఐటీయూసీలో చేరిన మున్సిపల్ కార్మికులు




యలమంచిలి, మే 16, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నర్సీపట్నం మున్సి పాలిటీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులు సిఐటియు వీడి ఏఐటీయూసీలో చేరారు. మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్ అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గణిశెట్టి ఏసుదాసు ఆధ్వ ర్యంలో సమావేశం నిర్వహించి ఏఐటీ యూసీ కార్మికుల సమస్యల పట్ల నిరం తరం పోరాటం చేయడం వల్లనే ఈ సంఘంలో చేరామని వారు తెలిపారు. సిపిఐ సీనియర్ నాయకులు పాలపర్తి తాతబ్బాయి సంఘంలో చేరిన వారిని అభినందించారు. ఏఐటీయూసీ కండువాలు కప్పి సంఘంలోకి ఆహ్వానించిన ఏసుదాసు మాట్లాడుతూ నిరంతరం కార్మికుల ప్రయోజనం కోసం పోరాడుతున్నందువలన జిల్లాలోని ఎలమంచిలి నర్సీపట్నంలో ఏఐటీయూసీలో కార్మికులు తమ హక్కులు సాధించుకోగలరు. ఏఐటీసీలో చేరిన వారిలో వేమగిరి రాజు, ఆరుగళ్ల లోవరాజు, రవి, అక్కు నాయుడు, దేవుడు పాల్గొన్నారు. అనంతరం గనిశెట్టి ఏసుదాసు గౌరవాధ్యక్షునిగా నూతన కమిటీని ఎన్నుకొన్నారు.

## ప్రజా అవగాహనతోనే డెంగ్యూ నిర్మూలన : డా.శ్యామ్ కుమార్

గొలుగొండ, మే 16, ప్రభాతవార్త



డెంగ్యూ వ్యాధి నిర్మూలనకు ప్రజలు పూర్తి అవగాహన కలిగించుకోవాలని డా.శ్యాం కుమార్ అన్నారు. డెంగ్యూ వ్యాధి నిర్మూలన దినోత్సవం సందర్భంగా గొలుగొండ, కృష్ణాదేవి పేట, చీడిగుమ్మల పీహెచ్‌సీల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు శ్యామ్ కుమార్, ధనుంజయ్, మధుసూదన్, గాయత్రి, హరి ప్రవీణ్ మాట్లాడుతూ వ్యాధి నిర్మూలన ప్రజా ఆరోగ్యం ప్రజల చేతుల్లోనే ఉందని అన్నారు. డెంగ్యూ దోమ వ్యాప్తి చెందకుండా ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలని తద్వారా లార్వా వ్యాప్తి చెందకుండా నిర్మూలించే అవకాశం ఉందన్నారు. అలాగే ప్రతి ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవలసిన బాధ్యత ప్రజలదేనని సూచించారు. ఆరోగ్యపరమైన సూచనలు సలహాలు వైద్యశాఖ అందిస్తున్నప్పటికీ వర్షాలు ప్రారంభంతో ఈ వ్యాధి ప్రబలిస్తుందని అన్నారు. నీటి తొట్టెల్లో నీటిని పూర్తిగా పారబోసి ఆ రోజంతా నీటి నీటిని నిల్వ చేయకుండా చూసుకోవాలని, ఇంటి పరిసరాల్లో చిన్నచిన్న గుంతలను గుర్తించి వాటిలో నీరు నిలవ లేకుండా చేయాలని అన్నారు. వారం రోజుల వ్యవధిలో డెంగ్యూ దోమ వ్యాప్తి చెందే అవకాశం ఉందని చూచిన ద్వారా తెలిపారు, డ్రైడేతో లార్వా అంతరించిపోవడమే కాకుండా పునరుత్పత్తి కూడా జరగదని డాక్టర్లు ర్యాలీలో తెలిపారు. ఇలా ఈ వర్షాకాలం మొత్తం పాటిస్తే వ్యాధి నిర్మూలనతో పాటు, దోమల వ్యాప్తిని కూడా అరికట్టవచ్చని అన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీల హెల్త్ సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశాలతోపాటు, సహాయక సిబ్బంది పాల్గొన్నారు.

## 19న కుంతీ మాధవస్వామి చందనోత్సవం



భీమునిపట్నం, మే 16, ప్రభాతవార్త

విశాఖపట్నం జిల్లా పద్మనాభం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ అనంత పద్మనాభ స్వామి వారు, శ్రీశ్రీశ్రీ కుంతీ మాధవ స్వామి వారి దేవాలయంలో స్వస్తిశ్రీ చాంద్రమాన క్రోధినామ సంవత్సరం వైశాఖ శుద్ధ ఏకాదశి 19న తేదీ ఆదివారం వైశాఖమాసం సందర్భంలో శ్రీ కుంతీ మాధవ స్వామి వారికి చందన అలంకరణ సేవ ఉత్సవం జరుగుతున్నదని కావున ఈ ఉత్సవంలో పాల్గొని స్వామివారి కృపాకటాక్షములు ఆయురారోగ్య సంపదలు కలిగి ఉంటారని కోరుతూ స్వామివారిని దర్శించుకోవాల్సిందిగా అనంత పద్మనాభ స్వామి దేవస్థానం ఈవో కోరారు.

## బర్మాక్యాంపులోని దాడి కేసులో నిందితుని అరెస్టు

### ఇందులో రాజకీయ ప్రమేయం లేదు -లా అండ్ ఆర్డర్ డీసీపీ-2 మేక సత్తిబాబు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

కంచరపాలెం పరిధిలోని బుధవారం రాత్రి మహిళలపై జరిగిన దాడి వ్యక్తిగత గొడవలే తప్ప, రాజకీయ ప్రమేయం లేదని లా అండ్ ఆర్డర్ డిసిపి–2 మేక సత్తిబాబు వివరణ ఇచ్చారు. ఈ మేరకు గురువారం సాయంత్రం కంచరపాలెం పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసింది మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ దాడి కేసును ఓట్లు కోసం జరిగిన దాడిగా తప్పుడు ప్రచారం జరుగుతుందని ప్రచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన కేసు వివరాలను వెల్లడించారు. స్థానిక బర్మా క్యాంప్, నూకాలమ్మ ఆలయం సమీపంలో సుంకర నూకరత్నం కుటుంబంతో నివాసం ఉంటున్నారు. ఆమె ఇంటికి సమీపంలో లోకేష్ తన కుటుంబంతో ఉంటున్నారు. ఈ రెండు కుటుంబాల మధ్య పాత గొడవలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో చిన్నపాటి వివాదానికి ముందుగా నూకరత్నం, ఆమె కుటుంబ సభ్యులు లోకేష్ ఇంటిపై గొడవకు దిగి, వారి ఇంటిపై బీరు సీసాలు విసిరారు. ఇంటికి సమీపంలో ఉన్న లోకేష్ కు విషయం తెలిసి అక్కడికి చేరుకొని తన ఇంటిపై గొడవకు వచ్చిన నూకరత్నం ఆమె కుటుంబ సభ్యులను తిట్టడం ప్రారంభించాడు. దీంతో నూకరత్నం, ఆమె కుటుంబ సభ్యులు అక్కడికి రాగా వారిపై లోకేష్ కర్రతో దాడి చేయగా నూక రత్నం, ఆమె కుమార్తె, మరో యువకునికి గాయాలయ్యాయి. దీంతో గాయాలపాలైన వారంతా కేజీహెచ్ వెళ్లి అత్యవసర విభాగంలో చేరారు. అక్కడ బాధితులిచ్చిన ఎమ్మెల్సీ రిపోర్టు ప్రకారం పోలీసులు దాడికి పాల్పడిన లోకేష్, మరో నలుగురిపై కేసు నమోదు చేశారు. లోకేష్‌ను రిమాండ్‌కి తరలించారు. సమావేశంలో ఏసిపి అన్నెపు నరసింహామూర్తితో పాటు సిఐ ఎస్.భాస్కరరావు కంచరపాలెం ఎస్సై దివ్యభారతి పాల్గొన్నారు.

## 200 ఎకరాల్లో హార్టికల్చర్ అభివృద్ధికి హామీ : ఉపాధి హామీ పిడి

రామభద్రపురం, మే 16, ప్రభాతవార్త



మండలంలోని 200 ఎకరాల్లో ఈ ఏడాది హార్టికల్చర్ అభివృద్ధి చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామని ఉపాధి హామీ పిడి టి.జనార్ధనరావు తెలిపారు. మండల ఉపాధి హామీ కార్యాలయంలో గురువారం విలేకర్లతో మాట్లాడుతూ వీటిలో ఎస్.సి, ఎస్.టి లబ్దిదారులకు వంద ఎకరాల్లో తోటలో పెంపకం చేపడుతున్నట్లు తెలిపారు. రెండు సంవత్సరాల కాలంలో ఒక లక్ష 13 వేలు ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జి.త్రినాధరావు, ఈసీ సత్యనారాయణ, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీను సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ డెంగీ దినోత్సవ అవగాహన ర్యాలీ

కొత్తవలస, మే 16, ప్రభాతవార్త



భాగస్వామ్యంతోనే డెంగీని నివారిద్దాం వైద్యాధికారి డాక్టర్ సింహాద్రినాయుడు పిహెచ్‌సి వియ్యంపేట, సీతంపేటలోను జాతీయ డెంగీ దినోత్సవ అవగాహన ర్యాలీ వైద్యాధికారి డాక్టర్ సింహాద్రి నాయుడు ఆధ్వర్యంలో జరిగినట్లు ఈఓ నరసింహారావు తెలిపారు. డెంగీ వ్యాధి ఏడిన్ ఈజి స్టి అనే దోమ ద్వారా వ్యాప్తి చెందుతుందని తెలిపారు. దోమ తెరలు వాడాలని, తలుపులు కిటికీలకి మెస్‌లు ఏర్పాటు చేయాలన్నారు.. నీటి నిల్వలు లేకుండా చూడాలన్నారు. వారానికి ఒకసారి కుండీలు కడిగి అరబెట్టాలన్నారు. ప్రతీ శుక్రవారం డ్రైడే పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ ఎన్.జగదాంబ, హెచ్.వి పద్మావతి, హెచ్.ఎస్ ఈశ్వరరావు, పార్మసిస్ట్ ఆశాజ్యోతి, తదితరు పాల్గొన్నారు.

## ప్రాంగణ ఎంపికల్లో 59 మంది అవంతీస్ విద్యార్థులకు ఉద్యోగాలు

గరివిడి, మే 16, ప్రభాతవార్త



స్థానిక అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల డిప్లొమో విభాగానికి చెందిన 59 మంది విద్యార్థులు ప్రాంగణ ఎంపికల్లో ఉద్యోగాలు పొందారు. కళాశాలలో గురువారం నిర్వహించిన ఎంపికలకు 107 మంది విద్యార్థులు హాజరవ్వగా వారిలో 59 మంది ఉద్యోగాలు పొందారు. నెల్లూరు శ్రీసిటీ ఏపీ మాన్యుపాక్చరింగ్‌కి చెందిన ఎం.ఎస్.సి కంపెనీలు అయిన ఈ ప్యాక్, డైకెన్ ప్రతినిధులు హెచ్‌ఆర్‌జి చిట్టిరాజు, డీఆర్‌ఎం పట్నాయక్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డాక్టర్ జాషువా జయప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకటరమణ పరిపాలన అధికారి ఇజ.అనిల్‌కుమార్, ప్లేస్ మెంటు అధికారి ఎస్.చంద్రశేఖర్ పర్యవేక్షణలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఉద్యోగాలకు ఎంపికైన వారికి నియామక పత్రాలను ప్రిన్సిపాల్ జాషువా అందించారు. ఉద్యోగాలు పొందిన వారికి మెరుగైన వేతనం ఇతర సౌకర్యాలు ఆయా సంస్థలు కల్పిస్తామని ప్రిన్సిపాల్ వెల్లడించారు.

## ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయన్న నిర్లక్ష్యం వద్దు

### విశాఖపట్నం రేంజ్ డిఐజి విశాల్ గున్ని

విజయనగరం, మే 16, ప్రభాతవార్త ప్రతినిధి



ఈ నెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికలు తరువాత జరిగిన సంఘటనలు తీసుకోవాల్సిన భద్రత చర్యలపై విశాఖపట్నం రేంజ్ పరిధిలోని విజయనగరం, శ్రీకాకుళం, పార్వతీపురంమన్యం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల ఎస్పీలు, ఇతర పోలీస్ అధికారులతో విశాఖ రేంజ్ డిఐజి శ్రీ విశాల్ గున్ని గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత రెండు మాసాలుగా రేంజ్ పరిధిలో పోలీసు అధికారులు, సిబ్బంది చాలా కష్టపడి, ప్రణాళిక బద్దంగా క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా పని చేయడం వల్ల ఈ నెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో చిన్న చిన్న సంఘటనలు మినహా ఎన్నికలను ప్రశాంతయుతంగా నిర్వహించుకోగలిగామని, అందుకు కృషి చేసిన అధికారులు, సిబ్బందిని ఆయన అభినందించారు. ఎన్నికల తరువాత మన ప్రాంతం ప్రశాంతంగా ఉందన్న నిర్లక్ష్యం వద్దని, మరో 15 రోజులు ప్రతి ఒక్కరూ ఇదే స్పూర్తి నిబద్దతతో పనిచేయాలని ఆదేశించారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉద్రిక్తత పరిస్థితులు ఉన్నాయని మన ప్రాంతంలో ఎటువంటి శాంతి భద్రతల సమస్యలు ఉత్పన్నం కాకుండా క్షేత్రస్థాయిలో మరింత సమర్థవంతంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. పోలింగ్‌కు కొద్ది రోజులు ముందు, పోలింగ్ రోజు, పోలింగ్ తరువాత గ్రామాల్లో చోటు చేసుకున్న చిన్న చిన్న సంఘటనలు పట్ల నిర్లక్ష్యం వద్దని, ఆయా గ్రామాలను అధికారులు పలుమార్లు సందర్శించాలని గ్రామ పెద్దలు, గ్రామస్తులతో మమేకమై వారిని వివాదాలకు దూరంగా ఉండాలని, ఒకరితో ఒకరు శాంతియుతంగా మెలగాలని విజ్ఞపిత చేయాలన్నారు. గ్రామాల్లో చురుకుగా ఉన్న వ్యక్తులను, రాజకీయంగా విదాలు సృష్టించే వ్యక్తులను గుర్తించి వారిని పోలీస్టేషన్‌కు పలిచికి కౌన్సెలింగ్ చేయాలని, క్షేత్రస్థాయిలో రాజకీయ పార్టీలకు అతీతంగా పారదర్శకంగా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని అధికారులను ఆయన ఆదేశించారు. జూన్ 4న జరిగే కౌంటింగ్ నిర్వహించే కేంద్రాల వద్ద కూడా భద్రత ఏర్పాట్లు చేయాలని, వాటిని జిల్లా ఎస్పీలు ముందుగానే సమీక్షించాలని జిల్లా ఎస్పీలను ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ ఎం.దీపిక, పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్, శ్రీకాకుళం జిల్లా ఎస్పీ ఆర్.రాధిక, అనకాపల్లి జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ, ఎఎస్ఆర్ జిల్లా ఎస్పీ తుసీం సిన్హా, విజయనగరం అదనపు ఎస్పీలు ఆస్మా ఫర్వీన్, శ్రీకాకుళ: అదనపు ఎస్పీ ప్రేమ్ కాజల్, పారవ్రతఈపురం అదనపు ఎస్పీ ఓ దిలిప్ కిరణ్, పార్వతీపురం ఎఎస్పీ శ్రీజ సునీల్ పరోన్, తదతరులు పాల్గొన్నారు.

## దహన సంస్కరణ కోసం రూ.25 వేలు అందజేసిన డిపిఎం

పాచిపెంట, మే 16, ప్రభాతవార్త



వెలుగు సీసీగా పని చేస్తున్న ఐ.అప్పల రాజు మంగళవారం మృతి చెందడంతో దహన సంస్కారాలు కోసం జిల్లా వెలుగు ప్రాజెక్టు నుంచి 25 వేలు రూపాయలు కుటుంబ సభ్యలకు డిపిఎం అప్పారావు అందజేశారు. మృతుడు అప్పలరాజు పాచిపెంట మండలం గరువునాయుడు పేట గ్రామ నివాసి అని డిపిఎం తెలిపారు. పార్వతీపురం డిఆర్‌డిఎ పిడి వై.సత్యంనాయుడు ఆదేశాల మేరకు గురువారం వెలుగు సిబ్బంది మృతుడు కుటుంబీకులను పరామర్శించారు. అలాగే పార్వతీపురం మన్యం జిల్లా వెలుగు సిబ్బంది వారి కుటుంబీకులకు 74,100 నగదు రూపంలో మృతిని భార్య రాజేశ్వరికి అందించినట్లు తెలిపారు. డిపిఎంలు ప్రవీణ్, ఎపీఎంలు సన్నిబాబు, నీలంనాయుడు, జైకుమారు, వెంకట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య ఆవరణలో ర్యాలీ చేసిన వైద్య సిబ్బంది

పాచిపెంట, మే 16, ప్రభాతవార్త



మండల కేంద్రమైన పాచిపెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో గురువారం ప్రపంచ డెంగీ వ్యాధి రోజు సందర్భంగా ఈ ర్యాలీ వైద్య సిబ్బంది నిర్వహించారు. ర్యాలీ వైద్యాధికారి రవిచంద్ర ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ డెంగీ వ్యాధి గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు. తమ నివసిస్తున్న ప్రాంతాల్లో ఇంటి చుట్టూ ఇళ్లలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి ముందు ఉన్న కాలువల్లో నీరు నిల్వ లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అన్నారు. అదేవిధంగా దోమలు బారిన పడకుండా దోమతెరలు వినియోగించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పిహెచ్ఓ శోభారాణి, పిహెచ్ఎస్ ఆశలు సిబ్బంది పాల్గొన్నారు.

## వేసవి విజ్ఞాన శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

గుర్ల మే 16, ప్రభాతవార్త



స్థానిక గ్రంథాలయంలో జరగనున్న వేసవి విజ్ఞాన శిబిరాలను సద్వినియోగం చేసుకోవా లని గ్రంథాలయ అధికారి పి.రామారావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఈ వేసవిలో పిల్లల విద్యాభివృద్ధి కోసం నీతి కథలు, చిత్ర లేఖనం పుస్తక పఠనం తదితర అంశాలపై అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో బోధన తరగతులు జరుగుతాయని తెలియజేశారు. వచ్చే నెల ఏడో తేదీ వరకు శిబిరం ఏర్పాటు చేయబడు తుందన్నారు. విజ్ఞానం కోసం ఏర్పాటు చేయబడిన ఈ శిబిరాన్ని పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## గొల్లలములగాం గ్రామంలో కొట్లాట!

### బైండోవర్ కేసులు నమోదు

చీపురుపల్లి, మే 16, ప్రభాతవార్త



మండలంలోని గొల్లల ములగాం గ్రామంలో ఈ నెల 13న ఎన్నికల సందర్భంగా జరిగిన ఓ చిన్న వివాదం చిలికి చిలికి గాలి వానలా మారింది. స్థానికుల కథనం మేరకు ఎన్నికల రోజున గ్రామానికి చెందిన వి.వరహాలమ్మ అనే వృద్దురాలి ఓటును అదే గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త గొర్ల బోగియ్య అనే వ్యక్తి వృద్దురాలికి సహాయకుడిగా వచ్చి తెలుగుదేశం పార్టీ వైపు ఓటు వేయించారన్న ఆరోపణతో అక్కడే పోలింగ్ ఏజెంట్‌గా ఉన్న వైసీపీ కార్యకర్త అడ్డు చెప్పడంతో వివాదం ప్రారంభమైంది. స్థానికులు కలుగుజేసుకుని తాత్కాలికంగా వివాదాన్ని సర్దుమణిగించినప్పటికీ మరుసటి రోజు రచ్చబండ వద్ద అదే వివాదం పైన చర్చ జరపడంతో టీడీపీ వైసీపీ వర్గీయులు మాట మాట పెరిగి కొట్లాడుకున్నారు. ఈ కొట్లాటలో ఇరు వర్గాలకు స్వల్పంగా గాయాలయ్యాయి. అయినప్పటికీ ఏ ఒక్కరూ పోలీసులకు ఫిర్యాదు చేయకపోవడం గమనార్హం. సమాచారం తెలుసుకున్న చీపురుపల్లి పోలీసులు ఎస్.ఐ కిరణ్‌కుమార్ నాయుడు సారథ్యంలో గ్రామానికి చేరుకుని ఇరు వర్గాలకు హెచ్చరించారు. అంతేకాకుండా గ్రామంలో ఎటువంటి గొడవలు ముందుస్తుగా 144 సెక్షన్‌తో పాటు ఇరువర్గాల పైన బైండోవర్ కేసులు నమోదు చేశారు. అదేవిధంగా గ్రామంలో పోలీసు పికెట్ కూడా ఏర్పాటు చేశారు.

## పెరిగిన పోలింగ్ శాతమే విజయానికి సూచిక

### ఉమ్మడి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్

గజపతినగరం, మే 16, ప్రభాతవార్త



గజపతినగరం నియోజక వర్గంలో పోలింగ్ శాతం అత్యధికంగా నమోదు కావడంతో పాటు యువత ఉత్సాహంగా ఓటింగ్‌లో పాల్గొనడం తమ విజయానికి దోహద పడుతుందని ఉమ్మడి అభ్యర్థి కొండపల్లి శ్రీనివాస్ ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. పోలింగ్ ప్రశాంతంగా జరగడానికి సహకరించిన కార్యకర్తలు, ప్రజలకు, పోలీసులకు, అధికారులకు, జన సేనాని, బిజెపి కార్యకర్తలకు ఈ సందర్భంగా దన్యవాదాలు తెలిపారు. దేశ, విదేశాల నుంచి వ్యయ ప్రయాసల కోర్చి స్వయంగా వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారంటే తమ పార్టీ గెలుపునకు దోహదపడినట్లు స్పష్టమయిందని వివరించారు. ఎన్నికలు ప్రశాంతంగా జరగడం అనేది అందరికి శుభపరిణామమని సమగ్రంగా వివరించారు. ఈ సమావేశంలో మాజీ జెడ్‌పిటిసి మక్కువ శ్రీదర్,దేశం నేతలు కొండపల్లి భాస్కరనాయుడు, పివివి గోపాలరాజు,రాంజీ రాజు తదితరులు పాల్గొన్నారు

## డెంగీపై సంతలో అవగాహన

కురుపాం, మే 16, ప్రభాతవార్త



జాతీయ డెంగీ దినోత్సవం సందర్భంగా గురువారం కురుపాం సంతలో రావాడ రామభద్ర పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ప్రజలను అవగాహన పరుస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చీకటి శంకరరావు మాట్లాడుతూ దోమలు ప్రబలకుండా పరిసరాలు పరిశు భ్రంగా ఉంచుకోవాలని అన్నారు. దోమలు లేకుండా ఉండేందుకు దోమలు నివారణ మందులు పిచికారి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్.కోటలో డెంగీ డే ర్యాలీ

లక్కవరపుకోట, మే 16, ప్రభాతవార్త



మండల కేంద్రంలో గురువారం ప్రపంచ డెంగీ డే సందర్భంగా ఎల .కోట పిహెచ్‌సి వైద్యాధికారి అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో ఎల్.కోట హాస్టల్ జంక్షన్ నుంచి జడ్పీ హైస్కూల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డెంగీ ఫీవర్ అనేది దోమలు ద్వారా వ్యాపిస్తుందన్నారు. ఇది ప్రాణంత కమే అయినప్పటికీ తగు జాగ్రత్తలు తీసుకుంటే ప్రమాదం ఉండదన్నారు. దోమలు పెరగకుండా పరిస రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. సిబ్బంది సూర్యారావు, యు.ఎస్.ఎంలు పాల్గొన్నారు.

## కౌంటింగ్ ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలి

### జిల్లా ఎన్నికల అధికారి మనజీర్ జిలానీ సమూన్




శ్రీకాకుళం, మే 16, ప్రభాతవార్త

విధి నిర్వహణలో అంకితభావం, అధికారుల మధ్య పూర్తి సమన్వయం కారణంగా జిల్లాలో పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మనజీర్ జిలాని సమూన్ అన్నారు.



వచ్చే నెల 4వ తేదీన కౌంటింగ్ ఉన్న నేపథ్యంలో ముందస్తు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్‌తో కలిసి ఆయన ఆర్వోలు, పలువురు నోడల్ అధికారులతో కలెక్టర్ కార్యాలయంలో గురువారం మధ్యాహ్నం సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద మూడంచెల భద్రతను ఏర్పాటు చేశామని అలాగే, స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద సీసీ టీవీ కెమెరాలతో నిరంతరం పర్యవేక్షిస్తున్నామని పేర్కొ న్నారు. కౌంటింగ్ సంబంధించి సిబ్బంది ఎంపిక, వారికి వివిధ దశల్లో శిక్షణ పూర్తి చేయాల్సి ఉందన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లో టేబుళ్ల ప్లాన్ పక్కాగా నిర్వహించాలని, ఎన్నికల కమిషన్ సూచన ప్రకారం ప్రతి టేబుల్‌లో మైక్రో అబ్జర్వర్, కౌంటింగ్ సూపర్‌వైజర్, ఇద్దరు అసిస్టెంట్లు ఉండేలా చూడాలన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద సిబ్బందికి, ఏజెంట్లకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా మౌలిక వసతులు కల్పించాలని, శివాని కాలేజీలోని కౌంటింగ్ కేంద్రాల వద్ద ముందస్తు ఏర్పాట్లన్నీ సిద్ధం చేసుకోవాలన్నారు. సమావేశంలో డిఆర్ఓ ఎం.గణపతిరావు, ఆర్వోలు నూరుల్‌కమార్, భరత్‌నాయక్, సిహెచ్.రంగయ్య, లక్ష్మణమూర్తి, రామ్మోహన్, సుదర్శన్‌దొర, అప్పారావు, జెడ్పీ సీఈఓ వెంకటేశ్వరరావు, సీపీఓ ప్రసన్నలక్ష్మి, లీడ్ బ్యాంక్ మేనేజర్ సూర్యకిరణ్, జిల్లా ఆడిట్ అధికారి సుల్తానా, డీటిసి చంద్రశేఖర్‌రెడ్డి, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె.చెన్నకేశవరావు, డీపీఓ వెంకటేశ్వర్లు, డిఆర్‌డిఎ పీడీ కిరణ్‌కుమార్, డిఎంహెచ్ఓ బి.మీనాక్షి, సర్వశిక్ష పీఓ ఆర్.జయప్రకాష్, ఏపీఎంఐపి పీడీ శ్రీనివాసరావు తదితర అధికారులు హాజరయ్యారు.

## ప్రమాద బాధిత కుటుంబానికి వితరణ



ఇచ్ఛాపురం, మే 16, ప్రభాతవార్త

ఈదుపురం గ్రామానికి చెందిన దల్లి ఉమాశంకర్ బైక్ ప్రమాదంలో గాయపడ్డారు. ఆ కుటుంబానికి తేలుకుంచి యువ భారత్ సేవా ఫౌండేషన్ 6వేలు రూపాయలు నగదు మరియు రేషన్ సరుకులు అందజేశారు. అలాగే ఆర్థిక ఇబ్బందులు పడుతున్న దల్లి ధర్మరాజు కుటుంబానికి 8వేలు రూపాయలు అందజేశారు.

శ్రీకాకుళం వార్త



## ఈ రోడ్డు... నరకానికి రహదారి

సంతబొమ్మాళి, మే 16, ప్రభాతవార్త



సంతబొమ్మాళి పాలేశ్వరస్వామి ఆలయం నుంచి కోటబొమ్మాళికి వెళ్లే వరకు ఉన్న రోడ్డు నరకానికి రహదారిగా మారింది. నిత్యం వందలాది వాహనాలు తిరిగే ఈ రహదారిలో పెద్దపెద్ద గోతులు, గుంతలు దర్శనం ఇస్తున్నాయి. ఈ రహదారి వెంబడి మూలపేటలో నిర్మిస్తున్న పోర్టుకు సంతబొమ్మాళి పెద్దకొండ నుంచి గ్రావెల్ భారీ టిప్పర్లుతో తరలిస్తున్నారు. రోజూ పదుల సంఖ్యలో ఈ భారీ వాహనాలు తిరగడం వల్ల ఈ రోడ్డులో అడుగుకో గొయ్యి పడింది. దీంతో పాదచారులకు సైతం ఇబ్బందికరంగా మారింది. ఇటీవల పలు ద్విచక్ర వాహనదారులు రాత్రి వేళ ఎదురుగా వస్తున్న వాహనాల ఫ్లడ్ లైట్లు వెలుగులో గోతులను తప్పించబోయి ప్రమాద బారిన పడ్డారు. ఈ రోడ్డు దుస్థితిపై పలుమార్లు పత్రికలు వెలుగులోకి తెచ్చినా ఆర్‌అండ్‌బి శాఖ అధికారులలో చలనం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఈ రోడ్డుకు మరమ్మతులు చేయాలని సంతబొమ్మాళి ప్రజలు కోరుతున్నారు.

## కూటమిదే విజయం



కోటబొమ్మాళి, మే 16, ప్రభాతవార్త

మండలం హరిశ్చంద్రపురం గ్రామంలో టెక్కలి నియోజకవర్గ టీడీపీ తెలుగు మహిళ అధ్యక్షురాలు పూజారి శైలజ గురువారం స్థానిక విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి, ఉమ్మడి ప్రభుత్వం రాబోతుందని ఆమె తెలిపారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు పడిందని, మహిళలు, యువత పెద్ద ఎత్తున ఓటు వేశారని, ఇది ఉమ్మడి కూటమికి గెలుపు అని ఆమె ధీమా వ్యక్తం చేశారు. టెక్కలి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా కింజరాపు అచ్చెన్నాయుడు, శ్రీకాకుళం ఎంపీగా కింజరాపు రామ్మోహన్‌నాయుడులు అత్యధిక మెజార్టీతో విజయాన్ని సాధించబోతున్నారని ఆమె తెలిపారు. రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర దిశగా మార్చే శక్తి ఒక్క చంద్రబాబునాయుడుకే ఉందని ఆమె పేర్కొన్నారు.

## హరిజనవీధిలో సరి చేసిన మంచినీటి పైపులైన్

వార్త ప్రభావం



రాజాం, మే 16, ప్రభాతవార్త

రాజాం పురపాలక సంఘ పరిధిలో ఉన్న హరిజనవీధిలో నీటి కష్టాలు అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి హుటాహుటిన స్పందించిన మున్సిపాలిటీ అధికారులు వెంటనే మరమ్మతులకు గురైన పైపులైన్ సరి చేసి మంచినీటిని పునరుద్దరించారు. ఈ మేరకు మరమ్మతులకు గురై పైపులైన్ సరి చేసి మంచినీటిని సరఫరా చేసినందుకు గాను మున్సిపాలిటీ సిబ్బందిపై స్థానికులు హర్షం వ్యక్తంచ చేశారు.

## కరవంజిలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



జలుమూరు, మే 16, ప్రభాతవార్త

మండలంలోని కరవంజి జెడ్పీహెచ్ఎస్ స్కూల్ ఆవరణలో 2002-03 పదవ తరగతి బ్యాచ్ విద్యార్థులు గురువారం ఆత్మీయ సమ్మేళనం జరిపారు. గత 25 సంవత్సరాల క్రితం విద్యార్థి దశలో అనుభవాలు, ఉపాధ్యాయుల అనుభవాలను ఈ సమావేశంలో ఆనందంగా చర్చించుకున్నారు. తమ గురువులను దుశ్శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నేతాజీ, పాఠశాల ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, జగన్నాధం, శంకరరావు, సింహాచలం, సుదర్శన్‌రావు పూర్వ విద్యార్థులు ప్రమీల, సత్య, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## నౌపడలో వికసించిన మే పుష్పం

సంతబొమ్మాళి, మే 16, ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం నౌపడలో మే పుష్పం విరబూసి చూపరులను కనువిందు చేస్తోంది. పంచాయతీ సర్పంచ్ పిలక బృందాదేవి, రవికుమార్‌రెడ్డి ఇంటి ఆవరణలో అరుదైన మే పుష్పం ఏటా వికసిస్తోంది. కేవలం మే నెలలో మాత్రమే వికసించే మే పుష్పాన్ని స్థానికులు ఆసక్తిగా తిలకిస్తున్నారు. ఫుట్‌బాల్ లిల్లీ లేదా బ్లడ్ లిల్లీలా చూడడానికి ఎర్రటి బంతిలా ఆకట్టుకునేలా ఉంటుంది. దీనినే స్థానికంగా భారతదేశంలో మే పుష్పంగా పిలుస్తుంటారు. ఎండలు విపరీతంగా ఉన్నప్పుడు అంటే ఏప్రిల్, మే నెలలో పూస్తోంది. కనుకనే దీనిని మే పుష్పంగా పిలుస్తారు. ఇది లిల్లీ జాతికి చెందిన దుంపరకం మొక్క. ఒక్కసారి నేలలో పాతితే చనిపోవడమంటూ ఉండదు. నెమ్మదిగా పిలకలు వేస్తూ విస్తరిస్తూనే ఉంటుంది. వీటి పూవ్వులను ఫ్లవర్‌వాజ్‌గా పెట్టుకోవడానికి అందంగా ఉంటుంది. దీనికి ఉండే మరో ప్రత్యేకత ఈ దుంపలు ఎంత పాత అయితే పువ్వు అంత పరిమాణం పెరుగుతుంది. మొదటి ఏడాది కంటే రెండవ ఏడాది పువ్వు పరిమాణం గణనీయంగా పెరుగుతుంది. ఇది ఇసుక నేలలో బాగా పెరిగి రోజులో నాలుగు గంటల పాటు ఉంటుంది ఈ పుష్పం.

## రవికుమార్‌ను కలిసిన బీజేపీ నేతలు


ఆముదాలవలస, మే 16, ప్రభాతవార్త

ప్రభుత్వ మాజీ విప్, టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కూన రవికుమార్‌ను బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు పాతన గడ్డయ్య జిల్లా కార్యవర్గ సభ్యుడు గురుగుబెల్లి వెంకటరావు, బొడ్డేపల్లి చిన్నబాబు గురువారం శ్రీకాకుళంలో రవికుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు రవికుమార్‌ను పూలదండతో సత్కరించారు. ఎన్నికల అనంతరం రవికుమార్‌ని కలిసి అభినందించారు. సర్వేలన్నీ రవికుమార్‌కి అనుకూలంగా ఉన్నాయని నియోజకవర్గ ఓటర్లు రవికుమార్ నాయకత్వానికి మద్ధతు పలికారని బిజెపి నేతలు తెలిపారు.



17-5pg10.qxd OK:17-5pg10.qxd 1/1/02 6:30 AM Page 1







# నందినికి స్వర్ణం

## సత్తా చాటిన తెలంగాణ అథ్లెట్

**ఢిల్లీ:** ఫెడరేషన్ కప్ సీనియర్ అథ్లెటిక్స్ టోర్నీలో తెలంగాణ స్టార్ అథ్లెట్ అగసర నందిని పడిసి కాంతులు విరజిమ్మింది. అంచనాలను తలక్రిందులు చేస్తూ అద్భుత ప్రదర్శన కనపరిచిన నందిన స్వర్ణ పతకాన్ని సగర్వంగా ముద్దాడింది. రెండు రోజుల పాటు భువనేశ్వర్‌లో జరిగిన హెప్టాథ్లాన్ ఈవెంట్‌లో నందిని మొత్తం 5460 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచింది. అలాగే కేరళకు చెందిన అనామిక 4997 పాయింట్లు, తమిళనాడుకు చెందిన దీపిక 4817 పాయింట్లతో వరుసగా రజత, కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు. తొలుత జరిగిన నాలుగు ఈవెంట్లలో నందిని తనదైన ఆధిపత్యం ప్రదర్శించింది. 100 మీటర్ల హార్డిల్స్ రేసును ఈమె 14.21 సెకన్లలో ముగించి పతక పోటీని ఘనంగా ప్రారంభించింది. ఆ తర్వాత జరిగిన హైజంప్‌లో 1.64 మీటర్ల ఎత్తు దూకింది. షాట్‌పుట్‌లో 12.23 మీటర్లు, 200 మీటర్ల రేసును 25.23 సెకన్లలో ముగించింది. ఇక మిగిలిన మూడు ఈవెంట్లలోనూ నందిని తన జోరును కనపరిచింది. లాంగ్‌జంప్‌లో 5.64 మీటర్లు, జావెలిన్ త్రోలో 41.13 మీటర్లు, 800 మీటర్ల రేసును 2.25.06 సెకన్లలో ముగించిన నందిని నంబర్ వన్‌లో నిలిచింది. మొత్తం ఏడు ఈవెంట్లు కలిపి 5 వేలకు పైగా పాయింట్లను తన ఖాతాలో వేసుకోవడం విశేషం.

# జావెలిన్ త్రో.. భారత్‌కు గోల్డ్ మెడల్



ఆట

## 82.27 మీటర్ల దూరంతో నీరజ్ అరుదైన ఘనత

**ఢిల్లీ:** భారత్ స్టార్ జావెలిన్ త్రో ప్లేయర్ నీరజ్ చోప్రా గోల్డ్ మెడల్‌ను దక్కించుకున్నాడు. భువనేశ్వర్‌లోని కళింగ స్టేడియం వేదికగా జరిగిన 17వ ఫెడరేషన్ కప్ సీనియర్ అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్‌లో అతడు అరుదైన ఘనత సాధించాడు. ఈ లీగ్‌లో నీరజ్ బల్లాని 82.27 మీటర్ల దూరానికి విసిరి పసిడి పతకాన్ని ముద్దాడాడు. ఫైనల్స్‌లో కర్నాటకకు చెందిన మనును వెనక్కి నెట్టి చోప్రా గెలుపొందాడు. దీంతో మను 82.06 మీటర్లతో రెండో స్థానానికి పరిమితం అయ్యాడు.
అలాగే మహారాష్ట్రకు చెందిన ఉత్తమ్ పాటిల్ 78.39 మీటర్లతో మూడో స్థానంలో నిలిచాడు. అంతకు ముందు భారత్ ప్రతిష్టాత్మక డైమండ్ లీగ్‌లో పాల్గొన్న నీరజ్ కేవలం 2 సెంటీ మీటర్ల తేడాతో అగ్రస్థానంలో నిలిచే అవకాశాన్ని కోల్పోయాడు. చివరిదైన ఆరో ప్రయత్నంలో 88.36 మీటర్ల దూరానికి జావెలిన్ విసిరిన అతడు రజతాన్ని సాధించాడు. ఇక చెక్ రిపబ్లిక్ ప్లేయర్ జాకబ్ వాడ్లెచ్ 88.38 మీటర్లతో మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. తొలి ప్రయత్నంలో ఫౌల్ చేసిన నీరజ్, ఆ తర్వాత నాలుగు ప్రయత్నాల్లో వరుసగా 84.93, 86.24, 86.18, 82.228 మీటర్ల దూరాన్ని నమోదు చేశాడు. దీంతో చివరి ప్రయత్నంగా తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు శక్తినంతా కూడదీసుకునే ప్రయత్నం చేశాడు. ఈ క్రమంలో బల్లాని విసిరిన నీరజ్ వాడ్లెచ్ నమ ఒదు చేసిన రికార్డుకు అత్యంత చేరువగా వెళ్లి, తృటిలో ఛాన్స్ మిస్ చేసుకున్నాడు. అలా అతడు స్వర్ణానికి దూరమయ్యాడు. ఇదే లీగ్‌లో మరో భారత్ అథ్లెట్ కిశోర్ జెనా కూడా అత్యుత్తమంగా 76.31 మీటర్ల మేర బల్లెం విసిరి తొమ్మిదో స్థానంతో సరిపెట్టుకున్నాడు. మరో ప్లేయర్ గ్రెనెడాకు చెందిన అండర్సన్ పీటర్స్ 86.62 మీటర్ల దూరంతో బల్లానిన విసిరి కాంస్య పతకాన్ని అందుకున్నాడు. కాగా నీరజ్ చోప్రా ఇప్పటికే పారిస్ ఒలింపిక్స్-2024కు అర్హత సాధించదు.

# ప్రిక్వార్టర్స్‌కు స్టార్ డబుల్స్ సాత్విక్, చిరాగ్ జోడీ

**ఢిల్లీ:** థాయ్‌లాండ్ ఓపెన్ టోర్నీలో భారత్‌కు చెందిన సాత్విక్, చిరాగ్ జోడీ ప్రిక్వార్టర్స్‌కు దూసుకెళ్లింది. థాయ్‌లాండ్ ఓపెన్‌లో తొలి రోజు భారత్ షట్లర్లకు మిశ్ర ఫలితాలు దక్కాయి. స్టార్ డబుల్స్ పెయిర్ సాత్విక్, చిరాగ్ ప్రిక్వార్టర్స్‌కు చేరుకోగా, సింగిల్స్‌లో హెచ్‌ఎస్ ప్రణయ్, కిరణ్ జార్జి తొలి రౌండ్‌లోనే ఇంటి ముఖం పట్టారు. పురుషుల డబుల్స్‌లో టాప్ సీడ్స్ సాత్విక్, చిరాగ్‌లు 21-13, 21-14 తేడాతో మలేషియాకు చెందిన మహ్మద్ అజ్రిన్ అయూబ్, తాన్ వీ కియోంగ్ కథను 34 నిముషాల్లోనే ముగించారు. ఇక పురుషుల సింగిల్స్‌లో భారత్‌కే చెందిన యువ సంచలనం మీరట లువాంగ్ 21-19, 21-18తో ప్రణయ్‌కు షాకిచ్చాడు. కిరణ్ జార్జి 15-21, 21-13, 17-21తో డెన్మార్క్‌కు చెందిన క్రిస్టోఫెర్సెన్ చేతిలో పోరాడి ఓడాడు ప్రిక్వార్టర్స్‌లో లువాంగ్, క్రిస్టోఫెర్స్‌తో తలపడాల్సి ఉంది. మహిళల సింగిల్స్‌లో అష్మిత చాహిల 19-21, 21-15, 21-14తో ఇండోనేషియాకు చెందిన ఈస్టర్ నురుమిని ఓడించింది. మాళవిక బన్సోద్, ఉన్నతి హుడా తొలి రౌండ్‌లోనే వెనుదిరాగారు.






# ఐరిష్‌పై సిరీస్ గెలిచిన పాక్

## పరువు కాపాడుకున్న దాయాది దేశం

**ఢిల్లీ:** ఐర్లాండ్‌పై జరిగిన సిరీస్‌లో పాకిస్తాన్ ఎట్టకేలకు పరువు కాపాడుకుంది. టీ 20 వరల్డ్ కప్ ముంగిట ఐర్లాండ్ పర్యటనలో ఉన్న పాక్ జట్టు 3 టీ 20ల సిరీస్‌ను 2-1 తేడాతో గెలుపొందింది. ఐర్లాండ్ పర్యటనలో ఉన్న పాకిస్థాన్ జట్టు ఐరిష్ టీమ్‌తో జరిగిన మూడు టీ 20 మ్యాచ్‌లు పూర్తయ్యాయి. డబ్లిన్ వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో పాకిస్థాన్ ఓడినప్పటికీ మిగిలిన రెండు మ్యాచుల్లో గెలిసి సిరీస్‌ను గెలుచుకుంది. ఐర్లాండ్, పాకిస్థాన్ మధ్య జరిగిన మూడో టీ 20 మ్యాచ్ ఫలితం కోసం నెటిజన్లు ఆసక్తి చూపడంతో ఈ చివరి మ్యాచ్ అంతర్జాతీయంగా ట్రెండ్స్‌లో టాప్‌లో నిలిచింది. ఈ సిరీస్‌లో మూడు మ్యాచ్‌ల్లోనూ రెండోసారి బ్యాటింగ్ చేసిన జట్టే గెలుపొందడం గమనార్హం. చివరి టీ 20లో రిజ్వాన్, బాబర్ హాఫ్ సెంచరీలు బాదడంతో పాకిస్థాన్ జట్టు సునాయాసంగా విజయం సాధించింది. ఈ చివరి మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్ జట్టు 7 వికెట్ల నష్టానికి 178 పరుగులు చేసింది. ఐర్లాండ్ జట్టు ఓపెనర్ ఆండ్రూ బల్‌బిర్ని 26 బంతుల్లో 35 పరుగులు చేయగా, కెప్టెన్ లార్కన్ టకర్ 41 బంతుల్లో 73 పరుగులతో సత్తా చాటాడు. హ్యారీ టెక్టార్ 20 బంతుల్లో 30 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. పాకిస్థాన్ బౌలర్లలో షాహిన్ అఫ్రిది రెండు వికెట్లు పడగొట్టగా, అమీర్, ఇమాద్ వసీమ్‌లకు తలో వికెట్ దక్కింది. బాబర్ అజమ్ కెప్టెన్ ఇన్నింగ్స్ 179 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్థాన్ జట్టు స్కోరు 16 పరుగుల వద్దే సైమ్ ఆయూబ్ వికెట్ కోల్పోయాడు. అయితే మరో ఓపెనర్ మహ్మద్ రిజ్వాన్ 38 బంతుల్లో 56 పరుగులు, కెప్టెర్ బాబర్ అజామ్ (42 బంతుల్లో 75) రెండో వికెట్‌కు 139 పరుగులు భారీ భాగస్వామ్యం నెలకొల్పాడు. వీరిద్దరూ వరుస ఓవర్లలో ఔటనప్పటికీ అజామ్ రెండు సిక్స్‌లు, ఒక ఫోర్ బాదడంతో పాకిస్థాన్ 17 ఓవర్లలో లక్ష్యాన్ని ఛేధించి 6 వికెట్ల తేడాతో గెలుపొందింది.

# వాణిజ్యం

# మహీంద్రా నికర లాభం రూ.2,038 కోట్లు

**ముంబై, మే 16:** మహీంద్రా అండ్ మహీంద్రా తన స్వతంత్ర నికర లాభం యేడాది ప్రాతిపదికన 32శాతం పెరిగి రూ.2,038 కోట్లుగా నమోదైనట్లు నివేదించింది. కిందటి యేడాది జనవరి నుంచి మార్చి త్రైమాసికంలో కంపెనీ నికర లాభం రూ.1,549 కోట్లుగా ఉంది. ఇదే క్రమంలో కార్యకలాపాల ద్వారా కంపెనీ ఆదాయం మార్చి త్రైమాసిక కాలంలో 11 శాతం పెరిగి గతంలో ఉన్న రూ.22,571 కోట్ల నుంచి ప్రస్తుతం రూ.25,109 కోట్లకు పెరిగిందని వెల్లడించింది. మహీంద్రా త్రైమాసికంలో అంతకుముందు సంవత్సరం కంటే 27.2 శాతం ఎక్కువ ఎస్‌యువిలను విక్రయించింది. ప్రస్తుతం ఆటో దిగ్గజం తన అధిక వృద్ధి పథాన్ని కొనసాగించింది. కఠినమైన మార్కెట్‌లో మెరుగైన వాటాను పొందడంతో పాటు మహీంద్రా ఫైనాన్స్ ఆస్తి నాణ్యతను అందించిందని ఎంఅండ్ఎం మేనేజింగ్ డైరెక్టర్, సిఇఒ అనిష్ షా తెలిపారు. కంపెనీ అత్యుత్తమ పనితీరుతో ఆటో దిగ్గజం ఒక్కో షేరుపై అర్హత కలిగిన ఇన్వెస్టర్లకు రూ.21.10 డివిడెండ్ అందించాలని బోర్డు నిర్ణయించింది. రాబడుల ప్రకారం కంపెనీ ఎస్‌యువి కేటగిరీలో నం-1 ప్లేయర్‌గా కొనసాగుతున్నట్లు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అండ్ సిఇఒ రాజేష్ బెజురికర్ అన్నారు. క్రమశిక్షణతో కూడిన మూలధన కేటాయింపు, ఆపరేటింగ్ మెట్రిక్‌లపై తీవ్ర దృష్టిపెట్టడం 2024లో రికార్డుస్థాయిలో నగదు ప్రవాహాలను సృష్టించడంలో సహాయపడిందని ఎంఅండ్ఎం గ్రూప్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ మనోజ్ భట్ తెలిపారు. వాస్తవానికి ప్రస్తుతం కంపెనీ ఫలితాలు మార్కెట్లో బ్రోకరేజ్ అంచనాలకు అనుగుణంగా ఉన్నాయి. గత యేడాది ఇదే కాలంతో పోలిస్తే కార్యకలాపాల ద్వారా కంపెనీ ఆదాయం 7శాతం పెరిగి రూ.24,182 కోట్లకు చేరుకోవచ్చని అంచనా వేసింది.





# అధిక పన్నులపై నిర్మలమ్మ కామెంట్స్..

**ముంబై, మే 16:** దేశంలో ఎన్నికల ప్రక్రియ దాదాపు సగం పూర్తైంది. మరో మూడు విడతల్లో ఎన్నికలు కొనసాగనున్నాయి. ఈ క్రమంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇటీవల వరుస ప్రెస్ మీట్లు పెడుతున్నారు. తాజాగా అధిక పన్నులపై అడిగిన ప్రశ్నలకు సైతం ఆమె బదులిచ్చారు. రియల్ ఎస్టేట్, స్టాక్ మార్కెట్లలో వివిధ రకాల అధిక పన్నులపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రతిస్పందన ప్రస్తుతం విమర్శలకు గురవుతోంది. బాంబే స్టాక్ ఎక్ఛేంజ్ కార్యక్రమంలో స్టాక్ మార్కెట్ లావాదేవీలు, ఇల్లు కొనుగోలుపై ప్రభుత్వం విధించే వివిధ రకాల పన్నుల గురించి స్టాక్ బ్రోకర్ ఆర్థిక మంత్రిని ప్రశ్నలు అడిగారు. వీటిపై ఆమె సీరియస్‌గా సమాధానం ఇస్తారని భావించినా, హాస్యాస్పదంగా వాయిదా వేశారు. డబ్బు పెట్టుబడి పెట్టి రిస్క్ తీసుకుంటారని, అయితే లాభాల్లో వాటా తీసుకుంటూ, ఇల్లు కొనుగోలుపై చెల్లించిన పన్ను మొత్తంపై కూడా బ్రోకర్ ప్రశ్నలు లేవనెత్తాడు. హౌస్ కొనుగోలుపై స్టాంప్ డ్యూటీ, జీఎస్‌టి ఛార్జీలంటూ ప్రభుత్వం స్లీపింగ్ పార్టనర్‌గా మారుతుందని ఒబ్రోకర్ అన్నారు. జీఎస్‌టి, ఐజీఎస్‌టి, స్టాంప్‌డ్యూటీ, సెక్యూరిటీల లావాదేవీల పన్ను, దీర్ఘకాలిక మూలధన లాభాల పన్నుల నుంచి ప్రభుత్వం ఎక్కువ సంపాదిస్తోందని కూడా అన్నారు. ప్రభుత్వాన్ని స్లీపింగ్ పార్టనర్‌గా ప్రభుత్వం కొనుగోలుదారుల నుంచి డబ్బు సంపాదిస్తోందన్నారు. ఇలాంటి వాతావరణంలో పరిమిత వనరులు ఉన్న వ్యక్తులకు ఇళ్లు కొనసడానికి ప్రభుత్వం ఎలా సహాయం చేస్తుందన్నారు. దీనిపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ హాస్యాస్పదంగా స్పందించారు. స్లీపింగ్ పార్ట్‌నర్ ఇక్కడ కూర్చుని సమాధానం చెప్పలేరని నిర్మలమ్మ సదరు బ్రోకర్ అడిగిన ప్రశ్నలకు బదులిచ్చారు. ఆర్థిక మంత్రి సమాధానంపై సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. స్టాక్ మార్కెట్ లావాదేవీలు, రియల్ ఎస్టేట్ మార్కెట్లలో అధిక పన్నులు పెట్టుబడిదారులను లేదా గృహ కొనుగోలుదారులను ప్రభావితం చేసినందున సోషల్ నెట్‌వర్కింగ్ ప్లాట్‌ఫారమ్ వినియోగదారులు ఆర్థిక మంత్రి నుంచి కొన్ని తీవ్రమైన సమాధానాలను ఆశించారు. నిబంధనలను కఠినతరం చేయడానికి సెక్యూరిటీస్ అండ్ ఎక్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియాతో కలిసి పనిచేయాలని ఆర్థిక మంత్రి స్టాక్ ఎక్ఛేంజీలకు బిఎస్‌ఇ కార్యక్రమంలో విజ్ఞప్తి చేశారు.



# అదానీ పోర్ట్స్ బ్లాక్ లిస్ట్..

**ముంబై, మే 16:** 2023లో అదానీ గ్రూప్ అనేక ఆరోపణలు, ఇబ్బందులను ఎదుర్కొన్న విషయం విదితమే. వీటినుంచి కంపెనీ ఈయేడాది విముక్తిని పొంది ఇన్వెస్టర్లలో నమ్మకాన్ని నింపగలిగింది. తాజాగా అదానీ గ్రూప్‌లోని కీలకమైన కంపెనీకి పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. గౌతమ్ అదానీ నేతృత్వంలో కొనసాగుతున్న కంపెనీ అదానీ పోర్ట్స్ అండ్ స్పెషల్ ఎకనామిక్ జోన్ లిమిటెడ్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. వాస్తవానికి నార్వే 1.7 లక్షల కోట్ల డాలర్ల సావరిన్ వెల్త్ అండ్ అదానీ పోర్ట్స్‌ను దాని పోర్ట్‌ఫోలియో నుంచి రిస్క్ కారణంగా బ్లాక్ లిస్ట్ చేసింది. ఈ ఫండ్‌ను నిర్వహిస్తున్న నార్జెస్ బ్యాంకు ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ ఈ విషయాన్ని వెల్లడించింది. అదానీ పోర్ట్స్‌తో పాటు నార్వేకు చెందిన నార్జెస్ బ్యాంకు తన పోర్ట్‌ఫోలియో నుంచి అమెరికాకు చెందిన ఎల్3హారీస్ టెక్నాలజీస్, చైనాకు చెందిన విచాయ్ పవర్‌లను కూడా తొలగించాయి. గత యేడాది చివర్లో నార్వే కౌన్సిల్ ఆన్ ఎథిక్స్ చేసిన సిఫార్సులను అనుసరించి ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. అదానీ పోర్ట్స్‌ను 2022 నుంచి నార్జెస్ బ్యాంకు ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ పర్యవేక్షిస్తోంది. తాజాగా ఫండ్ నుంచి కంపెనీని తొలగించడంతో పర్యవేక్షణ ముగిసింది. ఈ అదానీ కంపెనీకి యుద్ధం, సంఘర్షణ ప్రాంతాల్లో మానవ హక్కుల ఉల్లంఘనతో సంబంధం ఉందని ఆరోపించింది. అదానీ పోర్ట్స్ భారతదేశపు అతిపెద్ద ప్రైవేట్ పోర్ట్ ఆపరేటర్. పూగా కంపెనీ ఎండ్-టు-ఎండ్ లాజిస్టిక్స్ ప్రొవైడర్. దీనికి తోడు ఇటీవల కంపెనీ రేటింగ్ ఏజెన్సీ నుంచి ఎఎఎ రేటింగ్ పొందిన తొలి భారత ప్రైవేట్ పోర్ట్ ఆపరేటిర్ గుర్తింపును తెచ్చుకుని కొత్త చరిత్ర సృష్టించింది. అదానీ పోర్ట్స్ మొత్తంగా 13 పోర్ట్స్ అండ్ పోర్ట్స్ అండ్ టెర్మినల్స్ కలిగి ఉంది. ఇది దేశంలోని మొత్తం పోర్ట్స్ సామర్థ్యంలో 24 శాతం కావడం విశేషం.




# భారత్ మసాలాలపై బ్రిటన్ ఎఫ్ఎస్ఎ ఆంక్షలు!

**లండన్, మే 16:** బ్రిటన్ ఆహార ప్రమాణాల నిర్ధారణ సంస్థ భారత్ మసాలా ఉత్పత్తులకు వార్నింగ్ ఇచ్చింది. 2023 జనవరికి ముందునుంచి భారత్ మసాలా ఉత్పత్తుల్లో ఎథిలైన్ ఆక్సైడ్ ఎక్కువ ఉందని గుర్తించింది. ఇప్పటికే ఇండోనేసియా ఇతర దేశాల్లో భారత్ మసాలాలను నిషేధించిన సంగతితెలిసిందే. అలాగే యూరోప్ కూటమి దేశాల్లో కూడా కొన్ని భారత్ మసాలా ఉత్పత్తులపై ఆంక్షలు ప్రకటించాయి. తాజాగా బ్రిటన్ భారత మసాలా ఉత్పత్తుల్లో ఎథిలైన్ ఆక్సైడ్ ఎక్కువ ఉన్నందునవెంటనే తగు చర్యలుతీసుకోవాలని వార్నింగ్ ఇచ్చింది. భారత్‌నుంచి వచ్చే అన్ని మసాలాఉత్పత్తులను మరింత క్షుణ్ణంగా పరిశీలించాలని బ్రిటన్‌సంస్థలకు యుకె ఎఫ్ఎస్ఎ ఆదేశాలిచ్చింది. భారత నుంచి దిగుమతిఅయ్యే అన్నిఉత్పత్తులపైనా మరింతగా తనిఖీలు చేయాలని కోరింది. ఎక్కువ ఉత్పత్తుల్లో రసాయనాలు మరింతగా ఉన్నందున ఆరోగ్యానికి ప్రమాదకారులుగా గుర్తించింది. ఎండిహెచ్, ఎవరెస్ట్ బ్రాండ్‌లపై ఆరోపణలు వెల్లువెత్తుతున్న సందర్భంగా బ్రిటన్‌సైతం ఇపుడు ఈ జాగ్రత్తలుప్రకటించింది. ఎఫ్ఎస్ఎ ఫుడ్ పాలసీ డిప్యూటిడైరెక్టర్ నటాషాస్మిత్ ఇదేవిషయమై మాట్లాడుతూ భారత్ నుంచి వచ్చే మసాలా ఉత్పత్తుల్లో సస్యరక్షణ కారక రసాయనాలు వినియోగంఉందని అందువల్ల వాటి వినియోగంలో అప్రమత్తత అవసరమని వాదించింది. ఈ ఉత్పత్తుల్లో ఎథిలైన్ ఆక్సైడ్ ఎక్కువఉన్నదని బ్రిటన్ ఎఫ్ఎస్ఎ వెల్లడించింది. బ్రిటన్‌లో ఈ రసాయన వినియోగంపై నిషేధం ఉందని, దీనివల్ల రసాయన కారకాలు గరిష్టస్థాయిలో ఉన్నాయని, వినియోగిచడం ఆరోగ్యానికి హానికారకమన్నారు.

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 16:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం భారీ లాభాల్లో ముగిసాయి. రోజంతా ఒడుదుడుకులు ఎదుర్కొన్న సూచీలు, చివర్లో కొనుగోళ్ల మద్దతుతో రాణించాయి. చివరికి సెన్సెక్స్ 676.69 పాయింట్లు పెరిగి 73,663.72 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 203.30 పాయింట్లు పెరిగి 22,403.85 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.50గా ఉంది. మహీంద్రా అండ్ మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, టైటాన్ వంటి షేర్లు లాభపడ్డాయి. మారుతి సుజుకి, టాటా మోటార్స్, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, ఇండస్ ఇండ్ బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ చమురు ధర 82.51 డాలర్లుగా ఉంది.



# ఎనర్జీ మిషన్ మెషినరీ లిస్టింగ్ అదుర్స్

**ముంబై, మే 16:** ఎనర్జీ మిషన్ మెషినరీ ఐపిఒ మార్కెట్లో ఎంట్రీ ఇచ్చింది. కంపెనీషేర్లు ఇష్యూధర కంటే 165.22శాతం ప్రీమియం రేటుతో బ్లాక్ బస్టర్ లిస్టింగ్ నమోదు చేశాయి. వాస్తవానికి కంపెనీ ఒక్కో షేరును ఇన్వెస్టర్లకు గరిష్టంగా రూ.138రేటు వద్ద విక్రయించిన విదితమే. దీంతో తొలిరోజే ఇన్వెస్టర్ల డబ్బు డబుల్ కంటే ఎక్కువ రాబడిని అందుకున్నారు. దేశంలోని రిటైల్ ఇన్వెస్టర్ల కోసం ఐపిఒ మే 9 నుంచి మే 13 వరకు సబ్‌స్క్రిప్షన్ కోసం తెరవబడింది. ఈ క్రమంలో కంపెనీ షేర్లకు ప్రైస్ బ్యాండ్ ధరను రూ.131-138గా నిర్ణయించిన విషయం విదితమే. అలాగే ఐపిఒ ఇష్యూ సమయంలో కంపెనీ లాట్ పరిమాణాన్ని వెయ్యి షేర్లుగా నిర్ణయించింది. ఎనర్జీ మిషన్ మెషినరీ ఐపిఒ మూడు రోజుల్లో 320.67సార్లు సబ్‌స్క్రైబ్‌చేయబడింది. తాజా ఐపిఒ నుంచి కంపెనీ దేశీయమార్కెట్ల నుంచి రూ.41.51 కోట్లను విజయవంతంగా సమీకరించింది. కంపెనీ సిఎన్‌సి, ఎన్‌సి, సాంప్రదాయ మెటల్ మేకింగ్ మెషీన్‌లను రూపొందించడం, ఉత్పత్తి చేయడం ద్వారా పారిశ్రామిక రంగంలో మెటల్ తయారీ పరిష్కారాలను అందిస్తోంది. కంపెనీ మెటల్ ఫార్మింగ్ పరికరాల్లో ప్రెస్‌బ్రేక్‌లు, కట్టర్స్, ప్లేట్ రోలింగ్ మెషీన్లు, ఐరన్‌వర్కర్లు, హైడ్రాలిక్ ప్రెస్‌లు, బస్‌బార్ బెండింగ్, కటింగ్అండ్ పంచింగ్ మెషీన్‌లున్నాయి. తాజా ఐపిఒ కోసం కంపెనీ తాజాగా 29,82,000 ఈక్విటీ షేర్లను విక్రయించింది. ఈ ఐపిఒలో ఎలాంటి ఆఫర్ ఫర్ సేల్ విక్రయం లేదు. కంపెనీ లిస్టెడ్ పీర్‌లలో మాక్‌పవర్ సిఎన్‌సి మెషీన్స్ లిమిటెడ్, జ్యోతి సిఎన్‌సి ఆటో మేషన్ లిమిటెడ్ లున్నాయి.

# నరేశ్ గోయల్ సతీమణి కన్నుమూత

**ముంబై, మే 16:** జెట్ ఎయిర్‌వేస్ వ్యవస్థాపకుడు నరేశ్ గోయల్‌కు సతీవియోగం కలిగింది. ఆయన భార్య అనితా గోయల్ గురువారం ఉదయం కన్నుమూశారని కుటుంబ సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. గత కొద్దికాలంగా ఆమె కేన్సర్‌తో బాధపడుతున్నారు. మరోపక్క నరేశ్ కూడా కేన్సర్‌తో బాధపడుతున్నారు. మనీలాండరింగ్ కేసులో అరెస్టయిన ఆయనకు ఇటీవలే బెయిల్ మంజూరైంది. తనతో పాటు తన భార్య అనిత కూడా కేన్సర్‌తో బాధపడుతున్నందున బెయిల్ మంజూరు చేయాలంటూ ఆయన చేసిన విజ్ఞప్తిని పరిశీలించిన బాంబే హైకోర్టు రెండు నెలల తాత్కాలిక ఊరట కల్పించింది. దేశీయ విమానయాన సంస్థ 'జెట్ ఎయిర్‌వేస్'కు కెనరా బ్యాంకు మొత్తం 848.86 కోట్లు రుణం ఇచ్చింది. అయితే అందులో 538.62 కోట్లు కంపెనీ తిరిగి చెల్లించలేదు. దీంతో కెనరా బ్యాంకు కేసు పెట్టింది. సిబిఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసి విచారణ చేపట్టింది. జెట్ ఎయిర్‌వేస్ మోసం చేసినట్లు తేల్చింది. ఈకేసులో మనీలాండరింగ్ అంశాలు తేలడంతో ఇడి కూడా దర్యాప్తు చేపట్టింది. గతేడాది సెప్టెంబర్ 1న నరేశ్ గోయల్‌ను అరెస్టు చేసింది. అదే యేడాది నవంబర్‌లో గోయల్ భార్యను అరెస్ట చేసినప్పటికీ, ఆమె అనారోగ్య పరిస్థితి కారణంగా ప్రత్యేక కోర్టు అదే రోజు ఆమెకు బెయిల్ మంజూరు చేసింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.